నల్లగొండ వార్త

నల్లగొండ, సూర్యాపేట, యాదాద్రి భువనగిరి

శనివారం 24, జనవరి 2026 16 పేజీలు







2 లో..

# రైతుకు వెన్నుదన్నుగా..

# వ్యవసాయ కళాశాల

వ్యవసాయంతో అవినాభావ సంబంధం కలిగిన పరిశోధనలు, విజ్ఞానం

వ్యవసాయాధారిత దేశంలో వ్యవసాయ కళాశాలలు అవశ్యం

వసంత పంచమి రోజున శంకుస్థాపన శుభ సూచకం

లక్ష్మీ నరసింహ స్వామిని దర్శించుకోవడం భగవత్ సంకల్పం

పవిత్ర కృష్ణానదిని చూడటం గొప్ప అనుభూతి

అభివృద్ధిలో ఫైటర్ మంత్రి ఉత్తమ్ కుమార్‌రెడ్డి

హుజూర్నగర్ నియోజకవర్గ పర్యటనలో రాష్ట్ర గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ

ప్రభాతవార్త, నడిగూడెం,(సూర్యాపేట)/మఠంపల్లి : వ్యవసాయం ఒక విజ్ఞానమని“ ఇప్పటివరకు ఉన్న జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ నినాదం ప్రస్తుతం జై జవాన్, జై కిసాన్, జై విజ్ఞాన్ ,జై అనుసంధాన్‌గా మారిందని రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ అన్నారు.శుక్రవారం ఆయన సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం, మట్టపల్లి లోని శ్రీ లక్ష్మీనరసింహస్వామిని సతీ సమేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఆలయ అర్చకులు, వేద పండితులు,అధికారులు గవర్నర్ కు పూర్ణకుంభంతో స్వాగతం పలికి వేదాశీర్వచనం ఇచ్చి ప్రసాదం అందజేశారు.దేవాలయ ఆవరణలో వివిధ శాఖలు ఏర్పాటు చేసిన స్టాల్స్ ని సందర్శించి లబ్ధిదారులు, విద్యార్థులతో ముఖాముఖి మాట్లాడారు. ఆ తర్వాత వేదిక వద్ద హుజూర్నగర్ సమీపంలోని ముగ్దుమ్ నగర్ వద్ద 100 ఎకరాలలో 150 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మించనున్న వ్యవసాయ కళాశాలకు శంకుస్థాపన చేశారు .

అంతేగాక కోదాడ సమీపంలో 50 కోట్ల రూపాయల వ్యయంతో నిర్మిస్తున్న జవహర్ నవోదయ విద్యాలయానికి శంకుస్థాపన చేయడమే కాక, మట్టపల్లి లక్ష్మీ నరసింహ స్వామి దేవాలయంలో కోటి రూపాయల వ్యయంతో నిర్మించనున్న యాత్రికా సదన్, నూతన కిచెన్ షెడ్ కు, మరో కోటి రూపాయల వ్యయంతో నిర్మించే డార్మెటరీ బిల్డింగులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు

అడ్డొచ్చిన నిబంధనల కొర్రీలు

ఆగమాగం అవుతున్న హౌసింగ్ లబ్ధిదారులు

యాదాద్రి జిల్లాలో 340 మంది లబ్ధిదారులకు బిల్లుల నిలిపివేత

ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతున్న అఖిల పక్షాల నేతలు



2 లో..

# ఓ చేత్తో మంజూరు పత్రాలు

## మరో చేత్తో బిల్లులకు బ్రేకులు..!

యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):

ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు ఒక వైపు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తూ, ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసుకోండి” అంటూ సూచనలు ఇస్తున్నా.. మరోవైపు నిబంధనల కొర్రీలతో బిల్లులను నిలిపివేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో హౌసింగ్ లబ్ధిదారులు తీవ్ర గందరగోళంలో చిక్కుకున్నారు.మొదటి, రెండో దశ బిల్లులు పొందిన లబ్ధిదారులు కూడా ఇప్పుడు మూడో దశ బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లాలో వందల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు ఆగిపోవడంతో అర్ధాంతరంగా ఇళ్లు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది.



2 లో..

# పెండింగ్ పనులు వెంటనే పూర్తి చేయాలి

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్

నల్గొండ ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 23

అభివృద్ధి కార్యక్రమాలను వేగవంతం చేయడానికి పెండింగ్ లో ఉన్న పనులు వెంటనే పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు. శుక్రవారం తన చాంబర్ నుండి జిల్లా అధికారులతో జిల్లాలో అమలవుతున్న గ్రామీణాభివృద్ధి, ఉపాధి హామీ, పారిశుధ్యం, తాగునీరు తదితర అంశాలపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. 15వ ఆర్థిక సంఘం నిధుల ద్వారా 2023-24లో చేపట్టిన అభివృద్ధి పనుల పురోగతిని సమగ్రంగా సమీక్షించనున్నట్లు చెప్పారు. అలాగే 2025-26 సంవత్సరానికి సంబంధించిన కార్యాచరణ

# పల్లె సారథులకు ముగిసిన జనరల్ ఓరియంటేషన్ శిక్షణ

**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**
పంచాయతీల్లో కొత్త పాలకవర్గాలు కొలువుదీరిన నేపథ్యంలో సర్పంచ్‌లకు గ్రామాభివృద్ధి కోసం 24 అంశాలపై నిర్వహించిన జనరల్ ఓరియంటేషన్ శిక్షణ కార్యక్రమం శుక్రవారం విజయవంతంగా ముగిసింది. నల్లగొండలో తెలంగాణ గ్రామీణాభివృద్ధి (టీజీఐఆర్డీ) ఆధ్వర్యంలో ఈ నెల 19వ తేదీ నుంచి ఐదు రోజుల పాటు నిర్వహించిన ఈ శిక్షణను చిట్యాల మండలానికి చెందిన 18 గ్రామ పంచాయతీల సర్పంచులు విజయవంతంగా పూర్తి చేశారు. ఈ శిక్షణ కార్యక్రమాల్లో సర్పంచులకు వారి అధికారాలు, విధులు, పాలనా విధానం, ఆర్థిక నిర్వహణ, నిధుల వినియోగం, గ్రామాభివృద్ధి చర్యలు, ప్రాథమిక లక్ష్యాలు, నాయకత్వ లక్షణాలు, పారిశుధ్యం, సమావేశాలు, స్టాండింగ్ కమిటీల ఏర్పాటు, వన మహోత్సవం, నిధులపై ఆడిట్, ప్రజా ఆరోగ్యం, జనన, మరణాల నమోదు, ఈఅప్లికేషన్, ఆర్థిక ప్రణాళిక, సంక్షేమ పథకాల సమర్థ అమలుతో పాటు తెలంగాణ పంచాయతీరాజ్ చట్టంపై సమగ్ర మాస్టర్ ట్రైనర్లు అవగాహన కల్పించారు. అలాగే గ్రామస్థాయిలో పారదర్శక పాలన, ప్రజల భాగస్వామ్యంతో అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టాల్సిన అవసరాన్ని శిక్షణ తరగతుల ద్వారా తెలిపారు. గ్రామాల అభివృద్ధికి నాయకత్వ లక్షణాలు, క్రమశిక్షణ, సేవాభావం ఎంతో అవసరమని పేర్కొన్నారు. 24 అంశాలపై పట్టు సాధించి పంచాయతీలకు వచ్చిన నిధులు దుర్వినియోగం చేయకుండా గ్రామ అభివృద్ధికి వినియోగించాల్సిన బాధ్యత సర్పంచులపై ఉంటుందని వివరించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో సర్పంచుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షుడు,



పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం, ప్రధానకార్యదర్శి, సుంకెనపల్లి సర్పంచ్ ఆవుల సునీత యాదయ్య, గుండ్రాంపల్లి సర్పంచ్ బత్తుల లక్ష్మీప్రసన్న నర్సింహా గౌడ్, చిన్నకాపర్తి సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, ఏపూర్ సర్పంచ్ పాలెం మహేష్ గౌడ్, పేరెపల్లి సర్పంచ్ రూపని సోనియా లింగస్వామి, ఉరుమడ్ల సర్పంచ్ సాగర్ల భానుశ్రీ భిక్షం, వెంబావి సర్పంచ్ గుణగంటి అలివేలు వెంకన్న గౌడ్, వట్టిమర్తి సర్పంచ్ మేడి శ్రీలత శ్రీను, వనిపాకల సర్పంచ్ కోన్ రెడ్డి మహిపాల్ రెడ్డి, ఆరెగూడెం సర్పంచ్ నాగంపల్లి శ్యామ్ సుందర్, నేరడ సర్పంచ్ మిర్యాల వెంకటేశం, తాళ్లవెల్లంల సర్పంచ్ జోగు సురేష్, వెలిమినేడు సర్పంచ్ బొంతల చంద్రారెడ్డి, బొంగోనిచెర్వు సర్పంచ్ కట్ట ఆశయ్య, బోయగుబ్బ సర్పంచ్ రేగులగడ్డ స్వామి గౌడ్, ఎలికట్టె సర్పంచ్ సాగర్ల యాదమ్మ యాదయ్యలు ,పిట్టంపల్లి సర్పంచ్ అందె అండాలు రాములు పాల్గొని విజయవంతం చేసినందుకుగానూ డీపీవో శంకర్ నాయక్, పలువురు జిల్లా అధికారుల చేతుల మీదుగా ధ్రువీకరణ పత్రాలను అందుకున్నారు.

## నేరాలు-దారుణాలు

## ఘనంగా పరాక్రం దివస్

**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**



స్థానిక లోయలా టెక్నో స్కూల్ నందు వసంత పంచమి, పరాక్రమ దివస్ లను ఘనంగా నిర్వహించుకున్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులు నేతాజీ, ఆర్మీ దుస్తులను ధరించారు. సరస్వతి దేవి జన్మదిన సందర్భంగా వసంత పంచమి వేడుకలను నిర్వహించారు విద్యార్థులకు అక్షరాభ్యాస కార్యక్రమం ని చేపట్టారు ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ ఎన్ ఎఫ్ సుందర్రాజు, ప్రిన్సిపాల్ ఎండి జమీరోద్దీన్, డైరెక్టర్లు మోర్తాల వెంకన్న, బెల్లం శ్రవణ్ కుమార్, తీగల కిరణ్ తదితరులు ఉన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఆశయ సాధనకు కృషి చేయాలి

**సర్పంచుల ఫోరం మండల అధ్యక్షుడు కాటం వెంకటేశం**



**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** చిట్యాల మండలంలోని పెద్దకాపర్తి గ్రామంలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతిని స్థానిక గ్రంథాలయం వద్ద శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి సర్పంచుల ఫోరం చిట్యాల మండల అధ్యక్షుడు, పెద్దకాపర్తి సర్పంచ్ కాటం వెంకటేశం ముఖ్య అతిథిగా హాజరై నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన ధీరుడిగా నేతాజీ సుభాష్ చంద్రబోస్ చరిత్రలో నిలిచిపోయారని పేర్కొన్నారు. తనదైన శైలిలో ఆజాద్ హింద్ ఫౌజ్‌ను స్థాపించి దేశ స్వాతంత్రం కోసం పోరాడిన వీరుడు నేటి యువతరానికి ఆదర్శనీయుడని కొనియాడారు. నేటి యువత ఆయన అడుగుజాడల్లో నడుస్తూ, నేతాజీ ఆశయ సాధనకు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రిటైర్డ్ హెడ్‌మాస్టర్ తాటి చంద్రమోళి, వార్డు సభ్యులు మర్రి హరీష్ రెడ్డి, కురు యాదయ్య, నీలకంఠం లింగస్వామి, నూతి వెంకటేశం, ఆవుల జానయ్య, గుండెబోయిన నరసింహ, గంట్ల పుల్లారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ముస్సిపల్ పోరుకు సిద్ధం : సిపిఐ

**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త** రాబోయే మున్సిపల్ ఎన్నికలకు సిపిఐ అన్ని వార్డులలో పోటీ చేయడానికి సిద్ధంగా ఉన్నామని సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి కామ్రేడ్ లోడంగి శ్రవణ్ కుమార్ తెలియజేశారు. ఎస్కే షరీఫ్ అధ్యక్షతన నిర్వహించిన పార్టీ పట్టణ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ పేదల పక్షాన పేదల సమస్యల పరిష్కారం కోసం నిరంతరం పోరాటాలు చేసే సిపిఐ అభ్యర్థులను మున్సిపల్ పోరు లో అన్ని వర్గాల ప్రజలు తమ అమూల్యమైన ఓటు వేసి గెలిపించాలని ఆయన అన్నారు. ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి ఎండి అక్బర్, సహాయ కార్యదర్శి జిల్లా సత్యం, చిట్యాల పట్టణ కార్యదర్శి ఎస్కే షరీఫ్, బొలుగూరి లింగయ్య, దేశ గాని బాలరాజు, రామలింగయ్య, రావుల వెంకన్న తదితరులు ఉన్నారు.



## నో హెల్మెట్ నో పెట్రోల్ పై అవగాహన
## హెల్మెట్ తోనే ప్రాణరక్షణ ఎస్ ఐ

**నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 23**




రోడ్డుపై ప్రయాణించేటప్పుడు ఎప్పుడు ఎటువంటి సమయంలో ఎలాంటి ప్రమాదాలకు గురవుతాము ఊహించలేము కాబట్టి హెల్మెట్ తోనే సురక్షితమైన ప్రయాణం ఉంటుందని నార్కెట్పల్లి ఎస్సై పందిరి విష్ణుమూర్తి అన్నారు. గురువారం నల్గొండ జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశాల మేరకు"నో హెల్మెట్ - నో పెట్రోల్" అవగాహన కార్యక్రమంలో భాగంగా, నార్కెట్‌పల్లి పోలీస్ స్టేషన్ పరిధిలోని వివిధ పెట్రోల్ బంకుల వద్ద నార్కెట్పల్లి ఎస్సై పందిరి విష్ణుమూర్తి,పోలీసు సిబ్బంది ద్వారా ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా హెల్మెట్ లేకుండా వచ్చే ద్విచక్ర వాహనదారులకు పెట్రోల్ పోయవద్దని, హెల్మెట్ తీసుకువచ్చిన తర్వాత మాత్రమే పెట్రోల్ ఇవ్వాలని పెట్రోల్ బంకు యజమానులు మరియు సిబ్బందికి స్పష్టంగా సూచించారు. అదేవిధంగా ప్రజలకు హెల్మెట్ ధరించడం వల్ల కలిగే రోడ్డు భద్రతపై తగిన అవగాహన కల్పించారు.

## తండు శివరాం గౌడ్ పార్థివ దేహానికి నివాళులు

**నకిరేకల్ ప్రభాతవార్త జనవరి 23**



నకిరేకల్ మున్సిపాలిటీ పరిధిలో 20 వార్డుకు చెందిన తుండు శివరామ్ గౌడ్ (21) మృతి చెందడం తో వారి మృతదేహానికి పూలమాల వేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించిన మున్సిపల్ చైర్ పర్సన్ చౌగోని రజిత. శ్రీనివాస్ గౌడ్ ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు లింగాల వెంకన్న , భీమనబోయిన మేష్ మరియు కల్లు గీత పారిశ్రామిక సహకార సంఘం అధ్యక్షులు కొండ వెంకన్న గౌడ్, కార్యదర్శి చౌగోని వెంకన్న గౌడ్ , కోశాధికారి చౌగోని నాగయ్య గౌడ్ , తుండు వెంకన్న గౌడ్ , కొండ వెంకన్న గౌడ్ , కర్నాటి శంకర్ గౌడ్ , ఉయ్యాల సైదులు గౌడ్ తదితరులు పాల్గొనడం జరిగింది

## క్రీడలతో ఆత్మవిశ్వాసం, క్రమశిక్షణ అవలంబిస్తుంది

**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**



క్రీడలతో మానసిక ఉల్లాసంతో పాటు ఆత్మవిశ్వాసం క్రమశిక్షణ అవలంబిస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి అన్నారు. శుక్రవారం సంసత్ కేల్ మహోత్సవంలో భాగంగా భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గం నకిరేకల్ నియోజకవర్గ స్థాయి పోటీలను ఆయన ప్రారంభించి మాట్లాడారు. బీజేవైఎం రాష్ట్ర నాయకుడు క్రీడల ఇంచార్జ్ కంపాలపల్లి సతీష్ కుమార్ యాదవ్ ఆధ్వర్యంలో జరుగుతున్న ఈ కార్యక్రమంలో పార్టీ పట్టణ అధ్యక్షుడు గుండాల నరేష్ గౌడ్, జిల్లా కౌన్సిల్ మెంబర్ కూరేళ్ల శ్రీనివాస్, కన్నెబోయిన మహలింగం, జోగు శేఖర్, కన్నబోయిన మురళి, సిలువేరు నాగరాజు తదితరులు ఉన్నారు.

## వసంత పంచమి వేడుకలు.. సామూహిక అక్షరాభ్యాసం

**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**



చిట్యాల మండలం గుండ్రాంపల్లి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాలకు చెందిన చిన్నారులతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలోని చదువుల తల్లి సరస్వతీ దేవి విగ్రహానికి పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం చిన్నారులకు పాఠశాల ప్రధానోపాధ్యా యురాలు గోగికార్ రమాదేవి సామూహిక అక్షరాభ్యాసం చేయించి తొలి అక్షరాలను దిద్దించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మసరం శ్రీనివాస్, అండాలు వెంకట్ రావు, అఫ్జల్ షరీఫ్, ఉప్పల పద్మ, రాంరెడ్డి, వెంకటేశ్వర్లు, వెంకటరమణ, జూనియర్ అసిస్టెంట్లు నర్సింహ్మా, ప్రణయ, రేణుక, అంగన్వాడీ టీచర్లు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు ఓటు హక్కు విలువ ను తెలుపుతూ ప్రతిజ్ఞ



**మునగాల, జనవరి 23, ప్రభాతవార్త :**

16వ జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భం గా మునగాల మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు ఓటు విలువల ను తెలుపుతూ విద్యార్థులకు ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీని దయ్యాలు మాట్లాడుతూ ఓటు హక్కు సామాన్యుని వజ్రాయుధమన్నారు. విద్యార్థులు ఓటు హక్కు పై తల్లిదండ్రులకు అవగాహన కల్పించాలన్నారు. 18సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకునే విధంగా అవగాహనకల్పించాలన్నారు. ఎన్నికల్లో ఓటు హక్కును సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ పిడతల వెంకటేశ్వర్లు, ఆర్ ఐ రామారావు, ఏపీఓ శైలజ, బీఎల్వోలు సంధ్యారాణి, మాణిక్యం, కమల, రూప,శ్రీను, అనిత ,ఎల్లమ్మ, పాల్గొన్నారు.

## ఉచిత నేత్ర వైద్య చికిత్స శిబిరం పోస్టర్ ఆవిష్కరణ



**మునగాల ,జనవరి 23, ప్రభాతవార్త :**

ఈ నెల 25 న ఆదివారం నర్సింహా పురం గ్రామం లో ప్రాథమిక పాఠశాల లో స్వర్ణభారతి చారిటబుల్ ట్రస్ట్ కోదాడ ఆధ్వర్యంలో శ్రీ కోదండరామ స్వామి సేవా సమితి సౌజన్యంతో నిర్వహించే ఉచిత నేత్ర శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో కార్యాలయంలో పోస్టుల ఆవిష్కరణ చేశారు.ఈ సందర్భంగా ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్ మాట్లాడుతూ నేత్ర సమస్యలు ఉన్నవారు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కంటి విషయంలో నిర్లక్ష్యం చేయకుండా వెంటనే అంధత్వాన్ని రాకుండా చూసుకోవాలన్నారు. ఆపరేషన్లు సూర్యాపేట లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ వేమూరి సత్యనారాయణ, ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రాజెక్టు డైరెక్టర్ యామిని, ఉపాధి హామీ అసిస్టెంట్ ప్రోగ్రాం ఆఫీసర్ శైలజ, కార్యదర్శులు. ఉపేందర్ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను ఢీకొని యువకుడి దుర్మరణం.

**...... కోదాడ, జనవరి 23, ప్రభాతవార్త:**

పట్టణంలో బుధవారం అర్ధరాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఓ యువకుడు మృతి చెందిన సంఘటన చోటుచేసుకుంది. పట్టణ పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం గాంధీనగర్‌కు చెందిన ఏసు పంగు గౌతం (17) తన స్నేహితుడు కర్ల సంతోష్ తో ద్విచక్ర వాహనంపై బైపాస్ రోడ్డులోని ఫిల్టర్ కాఫీ వద్ద కాఫీ తాగేందుకు బయలుదేరిన క్రమంలో



రంగా థియేటర్ చౌరస్తా వద్దకు రాగానే తన ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డుపై జారిపడి సమీపంలోని డివైడర్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో గౌతంకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం ఇవ్వడంతో గౌతంను కోదాడ ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.అయితే పరిస్థితి విషమంగా ఉండటంతో వైద్యులు అతడిని సూర్యాపేట ప్రభుత్వ వైద్యశాలకు తరలించగా అక్కడ చికిత్స పొందుతూ గురువారం గౌతం మృతి చెందాడు. మృతుడి తండ్రి కాంతారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పట్టణ సీఐ శివశంకర్ తెలిపారు.

## కళ్యాణ మండప నిర్మాణానికి విరాళం

**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీ కోదండ రామస్వామి దేవస్థానానికి అనుసంధానంగా నిర్మిస్తున్న కళ్యాణ మండపానికి దాతలు ముందుకు వచ్చి విరాళం అందజేశారు. వేణు గోపాలపురం గ్రామానికి చెందిన రేఖ గోపాలకృష్ణ, భవాని దంపతులు రూ.10,116 విరాళంగా శుక్రవారం అందజేశారు. ఈ సందర్భంగా దాతలను ఆలయ కమిటీ సభ్యులు అభినందించారు. కళ్యాణ మండప నిర్మాణానికి దాతలు ముందుకు వచ్చి ఆర్థిక సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో దేవలయ కమిటీ అధ్యక్షులు భవిరిశెట్టి వెంకటరత్నం, కార్యదర్శి కొండ వెంకట సత్యనారాయణ, కోశాధికారి వందనపు సూర్యప్రకాశరావు,ఉపాధ్యక్షులు చెన్నూరి వెంకటేశ్వర్లు (బాబు) ,బుస్సా మహేష్ , దివ్వెల శ్రీనివాసరావు , గజ్జిఆప్పారావు, వందనపు మోహన్ రావు, వందనపు దయాకర్, బోనగిరి ఉపేందర్,చెన్నూరి లోకేశ్వరావు, ఎస్. ఎన్. మూర్తి ,వందనపు చంద్రమోహన్ తదితరులు పాల్గొన్నారు.

## ఆశయాల సాధనకు కృషి చేయాలి

**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త**

:విప్లవ సింహం, తెలంగాణ సాయుధ పోరాటయోధుడు గట్టు గోపాలకృష్ణయ్య వర్ధంతిని మండలంలోని కరివిరాల గ్రామంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా సిపిఎం నాయకులు ఆయన స్మారక స్థూపానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా మండల సిపిఎం కార్యదర్శి బెల్లంకొండ సత్యనారాయణ మాట్లాడుతూ గోపాలకృష్ణయ్య ఆశయాల సాధనకు కృషి చేయాలన్నారు. నిజాం సైన్యానికి వ్యతిరేకంగా పోరాటం సాగించారన్నారు. భూమికోసం, భుక్తి కోసం పేద ప్రజల విముక్తి కోసం పోరాటం చేసిన యోధుడు గోపాలకృష్ణయ్య అన్నారు. నడిగూడెం జమీందారుకు వ్యతిరేకంగా పోరాటం చేసి భూములను పేద ప్రజలకు పంపిణీ చేయించారన్నారు. దళిత, బడుగు బలహీన వర్గాల సమస్యల సాధనకు రాజీలేని పోరాటాలు చేశారన్నారు. ఆయన ఆశయాలు అందరికీ ఆదర్శం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు బెల్లంకొండ వెంకటేశ్వర్లు, ఎస్కే మస్తాన్, కేశ గాని భద్రయ్య, సతీష్ రెడ్డి, సర్దార్, వెంకటరెడ్డి, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూడిక తొలగింపు పనులు ప్రారంభం

**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త :**



మండలంలోని చెన్నకేశవపురం గ్రామంలో శుక్రవారం పూడిక తొలగింపు పనులను సర్పంచ్ గోసుల రాజేష్ ప్రారంభించారు. కొంతకాలంగా కాలువలో పూడిక పేరకపోవడంతో నీటి సరఫరాకు అంతరాయం కలుగుతుందని సర్పంచి అన్నారు. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం కింద పూడిక తొలగింపులను చేపట్టారు. సక్రమంగా నీరు అందేలా చర్యలు తీసుకుంటున్నట్లు పేర్కొన్నారు. కార్యక్రమంలో ఉపసర్పంచ్ కటికల పుల్లయ్య, గుజ్జర్లపూడి అర్జున్ రావు, పప్పుల ఉపేందర్, ఉమ, కర్ణాచారి, మనోజ్, స్వరూప, వీరబాబు, దారా విజయ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా జాతీయ ఓటర్ల దినోత్సవం

**అనంతగిరి జనవరి 23 ప్రభాత వార్త:**

ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓటు హక్కు అత్యంత శక్తివంతమైన ఆయుధమని,ప్రతి ఒక్కరూ బాధ్యతగా ఓటు హక్కును వినియోగించుకోవాలని తహశీల్దార్ హిమబిందు పిలుపునిచ్చారు.శుక్రవారం జాతీయ ఓటర్ల దినోత్సవం 2026 పురస్కరించుకుని మండల కేంద్రంలోనీ తహశీల్దార్ కార్యాలయ ప్రాంగణంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. కార్యాలయ సిబ్బంది,యువత,వివిధ పార్టీల నాయకులతో నిర్భయంగా,కుల,మత,వర్గాలకు అతీతంగా,ఎటువంటి ప్రలోభాలకు లొంగకుండా ఎన్నికల్లో ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ సందర్భంగా తహశీల్దార్ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం ఆవిర్భవించిన రోజును పురస్కరించుకుని ప్రతి ఏటా ఓటర్ల దినోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.2026 సంవత్సరానికి గాను ఓటు కంటే మిన్న ఏదీ లేదు,నేను ఖచ్చితంగా ఓటు వేస్తాను అనే నినాదంతో ప్రజల్లో చైతన్యం కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు.18 ఏళ్లు నిండిన ప్రతి యువతీ యువకుడు ఓటరుగా నమోదు చేసుకోవాలని,ఓటు విలువను గుర్తించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో ఎంపీడీవో హరి సింగ్,డిప్యూటీ తహశీల్దార్ శ్రీధర్,రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ వెంకట నగేష్,సీనియర్ అసిస్టెంట్ ప్రసాద్,జూనియర్ అసిస్టెంట్లు,జిపిఓలు,స్థానిక పౌరులు తదితరులు పాల్గొన్నారు.




## పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

**అనంతగిరి జనవరి 22 ప్రభాత వార్త:**



పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యతని ఎంపీవో షేక్ సుష్మ అన్నారు.వసంత పంచమి సందర్భంగా మండల పరిధిలోని కృష్ణాపురం గ్రామంలో కోదాడ కె ఆర్ ఆర్ డిగ్రీ ప్రిన్సిపాల్,స్థానిక సర్పంచ్ కత్రం జ్ఞానేంద్రర్ రెడ్డి తోకలిసి వారు మొక్కలు నాటారు.అనంతరం మాట్లాడుతూ మానవాళి మనుగడ మొక్కలతోనే ముడిపడి ఉందన్నారు.రాష్ట్ర ప్రభుత్వం మొక్కల పెంపకానికి ప్రాధాన్యత ఇస్తుంది అన్నారు.నర్సరీల్లోని మొక్కలను సంరక్షించి నాటాలన్నారు.ప్రతి ఒక్కరు ఆరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని సూచించారు.కాలుష్య నివారణ,స్వచ్ఛమైన గాలి చెట్లతోనే సాధ్యమవుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వార్డు మెంబర్లు ఆంజనేయులు, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు

## ఓటర్ల దినోత్సవం ప్రతిజ్ఞ



**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త :**

స్థానిక శ్రీ కొల్లు లక్ష్మీనరసమ్మ ప్రభుత్వ జూనియర్ కళాశాలలో శుక్రవారం 16వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ప్రజాస్వామ్యంలో ఓటరు ప్రాధాన్యత, భారత ఎన్నికల సంఘం నిర్వహించే ఎన్నికల నిర్వహణ సరళి పాటించవలసిన నియమ నిబంధనల గురించి కళాశాల ప్రిన్సిపాల్ డి.విజయ నాయక్ వివరించారు. రాజనీతి శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ కొల్లు శ్రీనివాస్ విద్యార్థినీ,విద్యార్థులు అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది చేత ఓటర్ దినోత్సవ ప్రతిజ్ఞను చేయించారు.ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ షేక్ జాన్ పాషా,కర్నాటి శ్రీధర్ అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## క్రమం తప్పకుండా కళాశాలకు హాజరు కావాలి

**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త:**



ప్రభుత్వ కళాశాలలో సౌకర్యాలను నిష్ణాతులైన అధ్యాపకుల సేవలను సద్వినియోగం చేసుకునేందుకు ప్రతినిత్యం కళాశాలలకు విద్యార్థులు హాజరయ్యేలా తల్లిదండ్రులు శ్రద్ధ తీసుకోవాలని నడిగూడెం కే ఎల్ ఎన్ ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ డి.విజయ నాయక్ కోరారు.శుక్రవారం కళాశాలలో నిర్వహించిన పేరెంట్ టీచర్స్ సమావేశంలో పాల్గొని మాట్లాడారు. విద్యార్థులకు మోలిక సదుపాయాల కల్పన కార్పొరేట్ కళాశాలలకు ఏమాత్రం తీసుకొని విధంగా డిజిటల్ తరగతులు నిర్వహించేందుకు ఇంటర్ బోర్డు అన్ని ఏర్పాట్లు చేసిందని వాటిని సద్వినియోగం చేసుకొని విద్యార్థులు మంచి భవిష్యత్తుకు పునాదులు వేసుకోవాలన్నారు.వార్షిక పరీక్షలు సమీపిస్తున్నందున తల్లిదండ్రులు విద్యార్థుల కదలికలను గమనించాలని కోరారు. సమావేశంలో అధ్యాపకులు జాన్ పాషా, కే శ్రీధర్ ,సిహెచ్ కృష్ణ ,మహేష్, ఉపేందర్ ,ఈశ్వర్, కొల్లు శ్రీనివాస్, డి శ్రీనివాసరావు, ఆర్ సుజాత, సీనియర్ అసిస్టెంట్ సుజాత, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొని మాట్లాడారు. ఈ సందర్భంగా గత ఏడాది వార్షిక పరీక్షల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థుల తల్లిదండ్రులను సన్మానించారు. కళాశాలలో చదివి ఉన్నత ఉద్యోగాలు ప్రభుత్వ కొలువుల్లో ఉన్న విద్యార్థుల సక్సెస్ స్టోరీలను సమావేశంలో వివరించారు. కళాశాల అధ్యాపకులు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## కొత్తపల్లి పాఠశాలలో రోడ్డు భద్రత మాసోత్సవాలు



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:**

జాతీయ రోడ్డు భద్రత మాసోత్సవాల్లో భాగంగా శుక్రవారం అనుముల మండల కొత్తపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో అసిస్టెంట్ మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ యు. నరేందర్ రెడ్డి రోడ్డు భద్రత పైన అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రోడ్డు భద్రత ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించి, ప్రతి విద్యార్థికి ప్రథమ చికిత్స పై అవగాహన ఉండాలన్నారు. ప్రతి విద్యార్థి రహదారి భద్రత పై ప్రచారకర్తగా మారాలనీ, రోడ్డు ప్రమాదాల్లో గాయపడిన వారి ప్రాణాలను కాపడటంలో గోల్డెన్ అత్యంత కీలకమైనదని సూచించారు. అనంతరం విద్యార్థులతో రహదారి భద్రతపై ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల సిబ్బంది, హోమ్ గార్డ్ సైదులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:**

సంచార తెగల సంక్షేమ సమితి ఆధ్వర్యంలో హాలియా పట్టణంలో వెనుకబడిన గిరిజన విద్యార్థులకు శుక్రవారం వసంత పంచమి సందర్భంగా హాలియాలోని స్వయంభు శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పూజారి గోవర్ధన రాఘవచార్యులు పలువురు విద్యార్థులకు అక్షరాభ్యాసం చేయించి విద్యార్థులకు నూతన వస్త్రాలు, పుస్తకాలు అందించారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ సుజాత, ఎంఈఓ ముచ్చర్ల సీనయ్య, సువీర్,గుర్రం ప్రభాకర్ రెడ్డి, నోముల నరేష్, మారం రవీందర్, శివ నారాయణ, గార్లపాటి శోభ, స్వాతి, భాగ్య తదితరులు పాల్గొన్నారు.

## నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు స్ఫూర్తిదాయకం



**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:**

నేతాజీ సుభాష్ చంద్రబోస్ జీవితం యువతకు స్ఫూర్తిదాయదామని అనుముల ఎంపీడీవో సుజాత, మండల విద్యాధికారి ముచ్చెర్ల శ్రీనివాస్ అన్నారు. స్వాతంత్ర్య సమర యోధుడు, దేశ భక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమాన్ని హాలియాలో వివేకానంద సేవ సమితి ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం తన జీవితాంతం అలుపెరుగని పోరాటం చేసిన త్యాగధనుడు, ధైర్యశాలి, గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని, రవి అస్తమించని బ్రిటిష్ సామ్రాజ్యాన్ని గడగడలాడించిన గొప్ప స్వాతంత్ర్య సమరయోధుడు అని, స్వాతంత్ర్య సాధన కోసం అనేక సార్లు జైలు జీవితం గడిపిన గొప్ప దేశభక్తుడు అని ఆయన జీవితం నేటి యువతకు స్ఫూర్తిదాయకం అని అన్నారు. కార్యక్రమంలో గుర్రం ప్రభాకర్ రెడ్డి, గార్లపాటి శేఖర్, నోముల నరేష్, మారం రవీందర్, పాపారావు, కోటి, చింటూ, మధు, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## నందికొండ నూతన కమిషనర్‌గా వై. అశోక్ రెడ్డి



**నందికొండ :** మున్సిపాలిటీ నూతన కమిషనర్‌గా వై. అశోక్ రెడ్డి శుక్రవారం అధికారికంగా పదవీ బాధ్యతలు చేపట్టారు. ఇప్పటివరకు మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహించిన చింతా వేణు జీహెచ్ఎంసీకి బదిలీ కావడంతో,. నేరడచర్ల నుంచి ఆయన స్థానంలో ఏ అశోక్ రెడ్డి బాధ్యతలు స్వీకరించారు. పదవీ స్వీకరణ అనంతరం కమిషనర్ అశోక్ రెడ్డి మున్సిపాలిటీలో త్వరలో జరగనున్న మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో స్థానిక ప్రభుత్వ కళాశాలలో ఉన్న పోలింగ్ బూత్‌లను పరిశీలించారు. ఎన్నికలు స్వచ్ఛంగా, ప్రశాంతంగా నిర్వహించేందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని మున్సిపల్ సిబ్బందికి సూచనలు ఇచ్చారు. ప్రజలకు మెరుగైన సేవలు అందించడం, పారదర్శక పాలన లక్ష్యంగా పని చేస్తానని ఆయన ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## టైమ్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:**



టైమ్ స్కూల్‌లో వసంత పంచమి వేడుకలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జ్ఞానదేవత శ్రీ సరస్వతి దేవికి ప్రత్యేక పూజలు నిర్వహించి, విద్యార్థుల్లో విద్యాపట్ల ఆసక్తి, భారతీయ సంస్కృతి-సంప్రదాయాలపై అవగాహన పెంపొందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. వసంత పంచమి శుభదినాన్ని పురస్కరించుకొని అక్షరాభ్యాస విద్యా కార్యక్రమంను కూడా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మొత్తం 155 మంది చిన్నారులు అక్షరాభ్యాసం కోసం హాజరై అడ్మిషన్లు పొందారు. ఈ వేడుకలు పాఠశాల డైరెక్టర్లు మందా నరేందర్ రెడ్డి, కత్తి కోటి రెడ్డిల ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం డైరెక్టర్లు మాట్లాడుతూ, వసంత పంచమి విద్యారంభానికి అత్యంత శుభదినమని, అక్షరాభ్యాసం ప్రతి విద్యార్థి జీవితంలో తొలి ముఖ్యమైన అడుగని తెలిపారు. పాఠశాల ప్రాంగణం పసుపు రంగు అలంకరణలు, పూలతో ఆధ్యాత్మిక వాతావరణంతో కళకళలాడింది. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో విద్యా విలువలు, సంస్కృతి పట్ల గౌరవం మరింత పెరిగిందని ఉపాధ్యాయులు అభిప్రాయపడ్డారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొన్నారు.

## హాలియా కమిషనర్ గా శ్రీనివాసరెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:**



తెలంగాణ రాష్ట్ర రెండో విడత మున్సిపల్ ఎలక్షన్, మున్సిపల్ కమిషనర్ల బదిలీలో భాగంగా హాలియా మున్సిపాలిటీ కమిషనర్ గా ఏ. శ్రీనివాస్ రెడ్డి శుక్రవారం బాధ్యతలను స్వీకరించారు. శ్రీనివాసరెడ్డి ఖమ్మం జిల్లా ఎద్దులాపురం మున్సిపాలిటీ నుండి బదిలీపై హాలియా కు వచ్చారు. ఈ సందర్భంగా మున్సిపల్ కార్యాలయ ఉద్యోగులు, సిబ్బంది శ్రీనివాస్ రెడ్డికి పుష్ప గుచ్చాలను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణ అభివృద్ధికి, ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు.

## ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా వంగాల భాస్కర్ రెడ్డి

**హాలియా, ప్రభాతవార్త, జనవరి 23:**



తెలంగాణ రాష్ట్ర ఉపసర్పంచుల ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా అనుముల మండలం పంగవాని కుంట గ్రామ ఉపసర్పంచు వంగాల భాస్కర్ రెడ్డి నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం సంఘం రాష్ట్ర అధ్యక్షులు లావుడ్య రాములు నాయక్ హైదరాబాద్ కార్యాలయంలో నియామక పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా రాములు నాయక్ మాట్లాడుతూ ఉపసర్పంచుల సంఘం చైతన్యానికి, అభివృద్ధికి వ్యక్తిగత వివాదాలకు అతీతంగా అందరూ కలిసి పనిచేయాలన్నారు. కొత్తగా బాధ్యతలు చేపట్టిన వారు సంఘం బలోపేతానికి నిరంతరం శ్రమించాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర స్థాయి పదవి దక్కడం పట్ల అనుముల మండల, నల్లగొండ జిల్లా ఉపసర్పంచులు హర్షం వ్యక్తం చేశారు. తనపై నమ్మకంతో ఈ బాధ్యతను అప్పగించిన రాష్ట్ర అధ్యక్షులకు భాస్కర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్దవూర జడ్పీటీసీ కంటెస్టెడ్ అభ్యర్థి రమావత్ దినేష్ నాయక్, కంచర్ల రంజిత్ రెడ్డి, గగ్గినపల్లి విద్యాసాగర్ రెడ్డి, కట్టబోయిన కోటేష్ తదితరులు పాల్గొన్నారు.




## సాగర్ సందర్శించిన సెక్షన్ ఆఫీసర్ల బృందం



**నాగార్జునసాగర్, ప్రభాతవార్త జనవరి 23:**

అంతర్జాతీయ పర్యాటక కేంద్రం నాగార్జునసాగర్ ను శుక్రవారం కేంద్ర అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్ల బృందం సందర్శించారు. ఢిల్లీకి చెందిన ఇనిస్ట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ లో అసిస్టెంట్ సెక్షన్ ఆఫీసర్లుగా(గ్రూప్ 2) నియమితులై శిక్షణ పొందుతున్న వారు తెలంగాణ రాష్ట్రం హైదరాబాదులోని మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థలో వారం రోజులుగా శిక్షణ పొందుతున్నారు. వీరు భారత్ దర్శన్ లో భాగంగా ఇన్స్టిట్యూట్ ఆఫ్ సెక్రటేరియట్ ట్రైనింగ్ అండ్ మేనేజ్మెంట్ సంస్థ డిప్యూటీ డైరెక్టర్ భగవాన్ ఆధ్వర్యంలో 70 మంది సెక్షన్ ఆఫీసర్లు నాగార్జునసాగర్ ను సందర్శించారు. సాగర్ సందర్శనలో భాగంగా నాగార్జునసాగర్ ప్రధాన డ్యామ్ ను, బుద్ధవనాన్ని సందర్శించారు. వీరికి స్థానిక టూరిజం గైడ్ సత్యనారాయణ నాగార్జునసాగర్ ప్రాజెక్టు, నాగార్జున కొండ చారిత్రక విశేషాలు, బుద్ధవనం విశేషాలను వివరించారు.బుద్ధ వనములోని సమావేశ మందిరంలో బుద్ధవనం విశేషాలు తెలిపే లఘు చిత్రాన్ని వీక్షించిన అనంతరం బుద్ధవనం ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శాసన, ఎస్టేట్ మేనేజర్ రవిచంద్రలు బౌద్ధం గురించి ఆచార్య నాగార్జున గురించి తెలియచేశారు. వీరితోపాటు సాగర్ సిఐ శ్రీను నాయక్, ప్రోటోకాల్ ఆర్ఐ దండ శ్రీనివాస్ రెడ్డి, సెక్షన్ ఆఫీసర్ల కోఆర్డినేటర్ శ్రీకాంత్ ఉన్నారు.

## ఆపదలో ఉన్నవారికి ఆపన్న హస్తం

**నాగార్జునసాగర్ ప్రభాతవార్త జనవరి 23**



కిడ్నీ సంబంధిత వ్యాధి గ్రస్తుడు ఖాదీర్ కు ఆర్థిక సహాయం అందించిన నినన్ దాసరి నాగార్జునసాగర్ పైలాన్ కాలనీ మసీదు మోలా సాబ్ కుమారుడు ఖాదీర్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు కుటుంబ పోషణ భారమై ఇబ్బంది పడుతున్న విషయం పైలాన్ కాలనీకి చెందిన ఒబిసి నాయకులు జంగయ్య ద్వారా తెలుసుకుని ఖాదీర్.. తల్లికి నజీమా కు ఆర్థిక సహాయం అందించిన విబిఎన్ ఫౌండేషన్ వ్యవస్థాపక డైరెక్టర్ దాసరి నినన్. విబిఎన్ ఫౌండేషన్ డైరెక్టర్ నూకల చెన్నారెడ్డి మాట్లాడుతూ ఆపదలో ఉన్న కుటుంబాలకు సహాయం అందించడంలో తమ సంస్థ ఎల్లప్పుడూ ముందు ఉంటుం దనిన్నారు. ఈ కార్యక్రమంలో చుక్క నిర్మలా జానీ, జంగయ్య, నాగార్జున, జనార్ధన్, మద్దాల భాను,రాకం సైదేందర్ (చిట్టి) లు పాల్గొన్నారు.

## ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి



**గుర్రంపోడు,జనవరి 23, ప్రభాతవార్త :**

ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం రాజీలేని పోరాటాలు చేస్తుందని ఆ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఇరుగు శ్రీరామ్ అన్నారు. శుక్రవారం గుర్రంపోడు లో సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్ ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో మండల విద్యాధికారి నోముల యాదగిరి, కాంప్లెక్స్ హెచ్ఎం సంధ్యారాణి, మండల అధ్యక్ష, కార్యదర్శులు పల్లపు సైదయ్య, పొదిలి యాదగిరి, రామలింగమ్మ, జైహింద్, శంకర్, వెంకటేశ్వర్లు, నరేష్, రాధ పాల్గొన్నారు.

# శివన్నగూడ గ్రామంలో రైతులకు తప్పని యూరియా తిప్పలు

**దళారులకు కొమ్ము కాస్తూ.. రైతులను ఇబ్బందులకు గురిచేస్తున్న అధికారులు**

మర్రిగూడ జనవరి 23 ప్రభాతవార్త:

శివన్నగూడ గ్రామంలో యూరియా సరఫరాలో తీవ్ర అవకతవకలు చోటుచేసుకుంటున్నాయని స్థానిక రైతులు ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన మొబైల్ యాప్ ద్వారా యూరియా విక్రయాలు జరుగుతున్నప్పటికీ, గ్రామానికి చెందిన నిజమైన రైతులకు కాకుండా అధిక ధరలకు ఇతర ప్రాంతాల వారికి యూరియాను విక్రయిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం ఉదయం యూరియా విక్రయాల సమయంలో దుకాణదారుడు చేసిన అక్రమ విక్రయాలను గమనించిన స్థానిక రైతులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుకాణదారుని నిలదీశారు. ఈ సందర్భంగా రైతులు మాట్లాడుతూ.. అధికార



యంత్రాంగం పట్టించుకోకపోవడం వల్లే దళారీ వ్యవస్థ బలపడుతోందని విమర్శించారు. యూరియా బ్లాక్‌లో విక్రయాలు జరుగుతున్నప్పటికీ సంబంధిత అధికారులు కళ్లప్పగించి చూస్తున్నారని, ముఖ్యంగా స్థానిక ఏవో దళారులతో కుమ్మక్కై ఈ వ్యవస్థను ప్రోత్సహిస్తున్నారని రైతులు ఆరోపించారు. దీని వల్ల నిజమైన రైతులు పంటలకు అవసరమైన ఎరువులు సకాలంలో పొందలేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమస్యపై కొంతమంది రైతులు జిల్లా కలెక్టర్ దృష్టికి విషయాన్ని తీసుకెళ్లగా, ఆయన స్పందించి సంబంధిత అధికారులతో విచారణ జరిపించాలని ఆదేశాలు జారీ చేసినట్లు రైతులు తెలిపారు. కలెక్టర్కు ఇచ్చిన ఫిర్యాదులో రైతుల డిమాండ్లు అక్రమంగా యూరియా విక్రయిస్తున్న స్థానిక దుకాణదారుని లైసెన్స్ రద్దు చేయాలని, దళారీ వ్యవస్థను పూర్తిగా రూపుమాపాలని, యూరియా కొరత లేకుండా నిజమైన రైతులకు మాత్రమే సరఫరా చేయాలని, యూరియా విక్రయాలకు ఉపయోగిస్తున్న మొబైల్ యాప్‌ను రద్దు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంబాలపల్లి రాజేశ్వర్ రెడ్డి, జంగయ్య, యాదయ్య, బుచ్చలు తదితర రైతులు పాల్గొన్నారు.

## పోషణ అభియాన్ పేదలకు వరం

చండూరు, జనవరి 23, ప్రభాతవార్త:



చండూరు మండలంలో గల ఇడికూడ గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం పోషణ అభియాన్ కార్యక్రమాన్ని అంగన్వాడీ సూపర్వైజర్ యాదమ్మ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఇడికూడ గ్రామ సర్పంచ్ పాల్వాయి రమాదేవి శ్రవణ్ కుమార్‌రెడ్డి పాల్గొని మాట్లాడుతూ అంగన్వాడి కేంద్రాలలో నిర్వహించే పోషణ్ అభియాన్ పేదలకు వరమని, చిన్నారులకు అంగన్‌వాడీ కేంద్రాలలో బలమైన పౌష్టికాహారం అందుతుందని అన్నారు. పోషణ్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా చిన్నారులకు సామూహిక అన్నప్రాసన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో గ్రామ ఆరోగ్యలక్ష్మి కమిటీకి గ్రామ సర్పంచ్ అధ్యక్షురాలుగా, పది మంది సభ్యులతో కలిపి కమిటీని ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి టీచర్లు శోభ, జ్యోతి, ఉపసర్పంచ్ నర్సింహా, గ్రామపంచాయితీ వార్డు సభ్యులు విజయ, శేఖర్ యాలాద్రి, నాగరాజు, పాఠశాల టీచర్ సరిత, ఏఎన్ఎం మహేశ్వరి, సుజాత, ఝాన్సీ, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## బ్యాక్‌బోన్ శస్త్రచికిత్సతో మంచానికే పరిమితమైన యాదమ్మ

**ఆదుకునే దాతలు ముందుకు రావాలని వేడుకోలు**

చండూర్ రూరల్, జనవరి 23, ప్రభాతవార్త:



నల్లగొండ జిల్లా చండూర్ మండలం కస్తాల గ్రామానికి చెందిన ఆకారపు యాదమ్మ బ్యాక్‌బోన్ శస్త్రచికిత్స చేయించుకోవడంతో గత కొన్ని నెలలుగా పూర్తిగా మంచానికే పరిమితమైంది. నడవలేని స్థితిలో రోజువారీ అవసరాలకూ ఇతరులపై ఆధారపడే పరిస్థితి ఆమెను తీవ్ర వేదనకు గురిచేస్తోంది. యాదమ్మ భర్త మల్లయ్య కూడా కాలుకు గాయం కావడం, షుగర్ వ్యాధితో బాధపడుతూ చికిత్స పొందుతున్నారు. దంపతులిద్దరూ అనారోగ్యంతో ఇబ్బంది పడుతుండటంతో, కుటుంబాన్ని ఆదుకునే పరిస్థితి లేకుండా పోయింది. ఈ దుస్థితిని చూసిన యాదమ్మ అక్క, అల్లుడు సందీప్ తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఇద్దరూ అనారోగ్యంతో బాధపడుతున్నా, వారికి సరైన ఆదాయం లేకపోవడం వల్ల చికిత్స ఖర్చులు ఐదు, ఆరు లక్షలు అయిపోయాయి కానీ ఇంకా యాదమ్మ ఆరోగ్యం కుదుటపడాలంటే ఇంకా ఆరు లక్షలు అవసరమని వైద్యులు యాదమ్మ కుటుంబ సభ్యులకు తెలపడంతో అంత భరించలేని పరిస్థితి నెలకొంది. ఈ కుటుంబాన్ని ఆదుకునే నాథుడు లేడు" అని వాపోయారు. ఇక యాదమ్మకు ఒక కుమార్తె ఉంది. ఆమె ప్రస్తుతం 7వ తరగతి చదువుతోంది. తల్లి ఈ స్థితిలో ఉండటాన్ని చూసి చిన్నారి తరచూ కన్నీళ్లు పెట్టుకుంటూ మానసికంగా కుంగిపోతోంది. చదువుపై కూడా ప్రభావం పడే ప్రమాదం ఉంది. ఈ కష్టకాలంలో దాతలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజాప్రతినిధులు ముందుకొచ్చి యాదమ్మ-మల్లయ్య కుటుంబానికి ఆర్థిక సాయం అందించాలని కుటుంబ సభ్యులు చేతులెత్తి వేడుకుంటున్నారు. మీ చిన్న సహాయం కూడా ఈ కుటుంబానికి కొత్త జీవితం ఇవ్వగలదని వారుఆశిస్తున్నారు. దాతలు ముందుకు వచ్చి ఆదుకోవాలని, 9010846765 ఫోన్ పే చేయగలరని కుటుంబ సభ్యులు వేడుకుంటున్నారు,

## నర్సరీని ప్రారంభించిన సర్పంచ్

కొండమల్లేపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని రమావత్‌తండాలో శుక్రవారం హరితహారంలో భాగంగా నర్సరీని శుక్రవారం సర్పంచ్ రమావత్ మోతిలాల్, కార్యదర్శి అనిత, అసిస్టెంట్ చనమల శీనుతో కలిసి ప్రారంభించారు. అనంతరం గ్రామపంచాయతీ భవనానికి తన సొంత భూమిలో నుండి ఐదు గంటలు సుమారు పది లక్షల రూపాయల విలువ చేసే భూమిని స్వచ్ఛందంగా అందించి తన ఉదారతను చాటుకున్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, ప్రజలు సర్పంచ్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపిడివోకు వినతి

కొండమల్లేపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:



కొండమల్లేపల్లి మండల కేంద్రంలోని గుర్మత్ తండా గ్రామపంచాయతీలో మహిళాసంఘం భవనం ఏర్పాటు చేయాలని శుక్రవారం సర్పంచ్ రమావత్ సేవా నాయక్ కొండమల్లేపల్లి ఎంపిడివోకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సంఘానికి భవనం లేకపోవడంతో సంఘానికి సంబంధించిన సమావేశాలు, పలు కార్యక్రమాలు నిర్వహించుకోవడానికి సంఘ సభ్యులు ఇబ్బందులు పడుతున్నారని, వెంటనే మహిళాసంఘం భవనం ఏర్పాటు చేయాలని వినతి పత్రంలో పేర్కొన్నట్లు తెలిపారు.

## కబేళాలకు తరలిస్తున్న ఆవు దూడల వాహనం పట్టివేత

కొండమల్లేపల్లి, జనవరి 23, ప్రభాతవార్త:



వాహన తనిఖీలో భాగంగా కొండమల్లేపల్లి పోలీసులు శుక్రవారం వాహనతనిఖీలు నిర్వహిస్తుండగా, ఒక డిసిఎం వాహనంలో 32 ఆవు దూడలను తాళ్లతో కట్టివేసి, వాటికి ఎలాంటి ఆహారం, నీరు అందించకుండా హింసిస్తూ, తరలిస్తుండగా పోలీసులు పట్టుకున్నారు. హయత్‌నగర్‌కు చెందిన పశువుల యజమాని అయిన సత్తూరి శేఖర్ గౌడ్, వాహన డ్రైవర్ మేకల శ్రీధర్‌ను అదుపులోకి తీసుకున్నట్లు ఎస్ఐ తెలిపారు. ఒడిస్సాలోని జైపూర్ సంతలో వాటిని కొని హైద్రాబాద్‌కు కబేళాలకు అమ్మడానికి వెళుతున్నట్లు నిందితులు తెలిపారని ,వారిపై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రమేష్ తెలిపారు.




## వసంత పంచమి వేడుకలు

మర్రిగూడ : జనవరి 23 ప్రభాతవా



మండల పరిధిలోని దామెర భీమనపల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి విద్యా దేవత సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ సందర్భంగా నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులకు సామూహికంగా ఓంకారంతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉదావత్ లచ్చిరామ్ మాట్లాడుతూ, మానవ జీవితానికి అత్యుత్తమ బహుమతి అయిన జ్ఞానాన్ని అందించే విద్యా దేవత సరస్వతి దేవి గౌరవార్థంగా వసంత పంచమి పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ రోజు ఎంతో పవిత్రమైనదని, ఏ కొత్త కార్యాన్ని ప్రారంభించినా శుభ ఫలితాలు కలుగుతాయని అన్నారు. ముఖ్యంగా విద్యాలయాలలో సరస్వతి దేవి పూజ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ రోజున అమ్మవారిని భక్తితో పూజిస్తే జ్ఞానం, ప్రతిభ, నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. వసంత పంచమి రోజున పాఠశాలలో మూడు నూతన అడ్మిషన్లు రావడం శుభ సూచికగా భావిస్తున్నామని పేర్కొన్నారు.

## పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

మర్రిగూడ : జనవరి 23 ప్రభాతవా



మండల పరిధిలోని రాంరెడ్డి పల్లి ప్రాథమిక పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు కలిసి విద్యా దేవత సరస్వతి దేవిని భక్తిశ్రద్ధలతో పూజించారు. ఈ సందర్భంగా నూతనంగా పాఠశాలలో చేరిన విద్యార్థులతో పాటు ఇతర విద్యార్థులకు సామూహికంగా ఓంకారంతో అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో ఉత్సాహంగా సాగింది. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు అంజయ్య మాట్లాడుతూ, మానవ జీవితానికి అత్యుత్తమ బహుమతి అయిన జ్ఞానాన్ని అందించే విద్యా దేవత సరస్వతి దేవి గౌరవార్థంగా వసంత పంచమి పండుగను జరుపుకుంటామని తెలిపారు. ఈ రోజు ఎంతో పవిత్రమైనదని, ఏ కొత్త కార్యాన్ని ప్రారంభించినా శుభ ఫలితాలు కలుగుతాయని అన్నారు. ముఖ్యంగా విద్యాలయాలలో సరస్వతి దేవి పూజ నిర్వహించడం ఆనవాయితీగా కొనసాగుతుందని పేర్కొన్నారు. ఈ రోజున అమ్మవారిని భక్తితో పూజిస్తే జ్ఞానం, ప్రతిభ, నైపుణ్యాలు వృద్ధి చెందుతాయని తెలిపారు. ఈ వేడుకలో ఉపాధ్యాయులు వెంకటేశ్వర్ తదితరులు పాల్గొన్నారు

## శివన్నగూడ గ్రామంలో షార్ట్ సర్క్యూట్‌తో ఇల్లు దగ్ధం

మర్రిగూడ జనవరి 23 ప్రభాతవా

శివన్నగూడ గ్రామానికి చెందిన ఐతరాజు మారయ్య నివాసంలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా అగ్నిప్రమాదం జరిగింది. ఫ్రిడ్జ్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడటంతో మంటలు ఒక్కసారిగా వ్యాపించి ఇల్లు పూర్తిగా దగ్ధమైంది. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో ఇంట్లో ఎవరూ లేనందున ప్రాణనష్టం తప్పింది. ఘటనపై గ్రామస్తులు తీవ్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ప్రమాదంలో ఇంట్లో ఉన్న బట్టలు, గృహోపకరణాలు సామాగ్రి కాలిపోయి ఆస్తి నష్టం జరిగినట్లు గ్రామస్తులు తెలిపారు. అనాధ అయిన కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు ప్రభుత్వాన్ని కోరారు

# సౌమ్య విద్యామందిర్‌లో భక్తి శ్రద్ధలతో వసంత పంచమి వేడుకలు

**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :**
చదువుల తల్లి సరస్వతీ దేవి జన్మదినాన్ని పురస్కరించుకుని చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో వసంత పంచమి వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో స్థానిక ఆలయ అర్చకుడు బోగ మహేష్ సరస్వతీ దేవి పూజా కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ పాలకవర్గ సభ్యులతో కలిసి హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. అర్చకుడు వారికి అమ్మవారి ఆశీర్వచనం అందజేసి తీర్థ ప్రసాదాలను వితరణ చేశారు. అనంతరం సర్పంచ్, ఉపసర్పంచ్ లు చిన్నారులకు అక్షరాభ్యాసం చేయించి తొలి అక్షరాలను దిద్దించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ వసంత పంచమి మాఘ శుద్ధ పంచమి రోజున జరుపుకునే పవిత్ర పర్వదినమని, ఇది వసంత ఋతువు ఆరంభానికి సంకేతమని తెలిపారు. జ్ఞానం, విద్య, కళలకు ప్రతీక అయిన సరస్వతీ దేవిని ఈ రోజున పూజించడం ద్వారా విద్యార్థులకు ఉత్తమ భవిష్యత్తు లభిస్తుందని పేర్కొన్నారు. విద్యార్థుల్లో సంస్కృతి, ఆధ్యాత్మికత, జ్ఞానార్జన పట్ల ఆసక్తిని పెంపొందించడంతో పాటు సాంప్రదాయ విలువలను కాపాడేందుకు ఇలాంటి కార్యక్రమాలు ఎంతగానో ఉపయోగపడతాయని అభిప్రాయపడ్డారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు మరిన్ని నిర్వహించి, పిల్లల్లో విద్యా సంస్కారాలు మరింత పెంచాలని కోరారు. అనంతరం ఇటీవల



జరిగిన పంచాయతీ ఎన్నికల్లో గెలుపొంది తొలిసారిగా పాఠశాలకు వచ్చిన నూతన సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్, ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పాకాల నరసింహ, రుద్రారపు లక్ష్మణ్, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, ఈరమల్ల దయాకర్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నరసింహ, దేశపాక మధు, నందిపాటి పార్వతమ్మ బాలయ్య, పెరిక నాగరాజు లను పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ శాలువాలతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఈకార్యక్రమంలో నాయకులు నందిపాటి మహేష్, సామాజిక కార్యకర్త పొలిమేర దశరథ, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిని, విద్యార్థులు పాల్గొన్నారు.

## నేతాజీ ఆశయాలు యువతకు స్ఫూర్తిదాయకం

**సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్**



**చిట్యాల రూరల్, జనవరి 23, ప్రభాతవార్త :** ఆంగ్లేయుల పాలన నుంచి దేశ విముక్తి కోసం అహర్నిశలు పోరాడిన మహోన్నత నాయకుల్లో నేతాజీ సుభాష్ చంద్రబోస్ ఒకరని, ఆయన జీవితం నేటితరం యువతకు ఎంతో స్ఫూర్తిదాయకమని చిన్నకాపర్తి గ్రామ సర్పంచ్ ఆవుల సుందరయ్య యాదవ్ అన్నారు. చిట్యాల మండలం చిన్నకాపర్తి గ్రామంలోని సౌమ్య విద్యామందిర్ పాఠశాలలో స్వాతంత్ర్య సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను పాఠశాల ప్రిన్సిపల్ బొడిగె విజయ్ కుమార్ ఆధ్వర్యంలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఆయన ప్రిన్సిపల్‌తో కలిసి నేతాజీ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, స్వాతంత్ర్య సంగ్రామంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ పాత్ర అనిర్వచనీయమైందన్నారు. ఆజాద్ హిందూ ఫౌజ్‌ను స్థాపించి బ్రిటిష్ సామ్రాజ్యానికి గట్టి సవాల్ విసిరిన ధీరుడిగా నేతాజీ చరిత్రలో నిలిచిపోయారని కొనియాడారు. యువత దేశభక్తి, క్రమశిక్షణతో ముందుకు సాగాలని, నేతాజీ ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ బెల్లంకొండ లావణ్య రఘు, వార్డు సభ్యులు పాకాల నరసింహ, రుద్రారపు లక్ష్మణ్, పల్లపు పరమేశ్వరి ప్రశాంత్, ఈరమల్ల దయాకర్, వలిగొండ కవిత సత్యనారాయణ, రొండి నరసింహ, దేశపాక మధు, నందిపాటి పార్వతమ్మ బాలయ్య, పెరిక నాగరాజు, నాయకులు నందిపాటి మహేష్, పొలిమేర దశరథ, ఉపాధ్యాయులు బొడిగె రాణి, రుద్రారపు లావణ్య, మునుకుంట్ల వేణు, ఈరమల్ల లూసిక, మునుకుంట్ల స్వాతి, బెల్లంకొండ రాజేశ్వరి, సూరోజు హర్షిని, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# అసమాన ధైర్యశాలి నేతాజీ

## డా.బెల్లి యాదయ్య ప్రధానాచార్యులు

**నకిరేకల్. ప్రభాతవార్త .జనవరి 23** శుక్రవారం రోజు నకిరేకల్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో కళాశాల మానవీయ శాస్త్రాల విభాగం నిర్వహించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి కార్యక్రమానికి అధ్యక్షత వహించి మాట్లాడు తున్న ప్రధాన చార్యులు అబ్బురపరచే మేధాశక్తితోపాటు అసమాన ధైర్య సాహసాలు గల గొప్ప దేశభక్తుడు నేతాజీ సుభాష్ చంద్రబోస్ .దాస్య విముక్తి కోసం జాతీయ కాంగ్రెస్ అహింసాయుత పోరాటంజరుపుతున్న సమయంలో సాయుధపోరాటాన్ని ప్రత్యామ్నాయ స్వాతంత్ర్య మార్గంగా ఎంచుకొని, యువతను ఖీ ఆజాద్ హింద్ ఫౌజ్ ఖీ గా తీర్చిదిద్దిన రాజకీయ చతురుడుగా సుభాష్ చంద్రబోస్ దేశానికి చేసిన సేవలు అనితర సాధ్యమైనవని, స్వాతంత్ర్య పోరాటంలో నేతాజీది త్యాగపూరిత చరిత్ర అని, వర్తమాన యువత నేతాజీ జీవితాన్ని పోరాట పటిమను అధ్యయనం చేయాలని ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రధానాచార్యులు డా. బెల్లి. యాదయ్య అన్నారు.



సీనియర్ అధ్యాపకులు ప్రవీణ్ రెడ్డి,హరిత నేతాజీ జీవన రేఖలను విద్యార్థులకు స్ఫూర్తివంతగా వివరించారు. కార్యక్రమానికి రాజనీతిశాస్త్ర విభాగం అధ్యాపకులు మధుసూదన్ రెడ్డి అనుసంధాన కర్తగా వ్యవ హరించగా వైస్ ప్రిన్సిపాల్ నాగు,అధ్యాపకులు శ్రీనివాస్,శంకర్, రవీందర్, నర్సింహాచారి, శివశంకర్, ఉపేందర్,సుభాషిణి, కార్యాలయ సిబ్బంది వెంకన్న, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు. కార్యక్రమ ప్రారంభంలో ప్రధానాచార్యులు అధ్యాపకులతో కలసి నేతాజీ చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు.

# ఉచిత వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలి

**లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి సభ్యులు ఎర్ర శంభులింగారెడ్డి**

**కట్టంగూర్, జనవరి 23, ప్రభాతవార్త,** లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో గ్రామాల్లో నిర్వహించే ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని లయన్స్ క్లబ్ జిల్లా జిఈటి సభ్యులు ఎర్ర శంభు లింగారెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని ఈదులూరు గ్రామంలో లయన్స్ క్లబ్ ఆఫ్ కట్టంగూర్ కింగ్స్ ఆధ్వర్యంలో చేపట్టిన ఉచిత వైద్య శిబిరంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ డయాబెటిస్ అంటే ఏంటిది అంటే బిపి.షుగర్ ఎక్కువైతే ఏమీ ఇబ్బంది తక్కువయితే ఏమి ఇబ్బంది అనేది దాని గురించి వాళ్లకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా గ్రామానికి చెందిన ముగ్గురు వైద్యులు 100 మంది రోగులకు బీపీ, షుగర్ పరీక్షలు చేశారు. క్లబ్ సభ్యులు ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చిక్కు శేఖర్, ఉపాధ్యక్షులు కల్లూరి వెంకటేశ్వర్లు, ఈదులూరు ఉప సర్పంచ్ చింత నాగార్జున, క్లబ్ సభ్యులు తవిడబోయిన నరసింహ, బొడ్డుపల్లి వెంకన్న , జిల్లా ఉపేందర్, నకిరేకంటి శంకర్, స్థానికులు నకిరేకంటి నరసింహ, చింత రాందాసు, వార్డు సభ్యులు, ఆర్ఎంపి వైద్యులు సాంబయ్య, భవాని ప్రసాద్. వెంకన్న తదితరులు పాల్గొన్నారు.






# ఓటు హక్కు ప్రజాస్వామ్యానికి పునాది

## మండల విద్యాధికారి .నాగయ్య

నకిరేకల్ .ప్రభాతవార్త .జనవరి 23



శుక్రవారం తాటికల్ ఉన్నత పాఠశాలలో జరిగిన ఓటరు ప్రతిజ్ఞ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ సార్వజనీన ఓటు హక్కు ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది ఓటు హక్కును సద్వినియోగపర్చుకోవడానికి సమాజాన్ని చైతన్య పరచవలసిన అవసరం ఎంతైనా ఉంది కులమత వర్గ విభేదాలకు అతీతంగా ఓటు హక్కు నిష్పక్షపాతంగా ఉపయోగించుకునేందుకు అందరు కృషి చేయాలని మండల విద్యాధికారి మేక నాగయ్య అన్నారు ఈ కార్య క్రమంలో తాటికల్ జిపిఓ కాశయ్య పాఠశాల ఉపాధ్యాయ బృందం ప్రజ్ఞ పురం వెంకన్న, పండుగ తిరుమలయ్య, మోసంగి హరీష్ చంద్ర, మార్త రాములు డా. సాగర్ల సత్తయ్య, నర్రా వెంకటరెడ్డి, లొట్లపల్లి కోటయ్య, నూకల జానయ్య, అంగన్వాడి కార్యకర్తలు నాగమణి, రేణుక పాల్గొన్నారు.

# గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి

**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**



మున్సిపాలిటీలోని గ్రీన్ గ్రోవ్ పాఠశాలలో ఘనంగా వసంత పంచమి , సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు నిర్వహించారు. సుభాష్ చంద్రబోస్ చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులర్పించారు. చిన్నారులు సరస్వతి వేషధారణలో అలంకరించుకొని అలరించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ జూలకంటి వేణుగోపాల్ రెడ్డి విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ చదువుల తల్లి సరస్వతి దేవి స్మరించుకుంటూ వసంత పంచమి వీడియో చేసుకుంటామని, ప్రతి విద్యార్థి ఉన్నత చదువులు చదివి ఉన్నత శిఖరాలకు అధిరోహించాలని తెలియజేశారు. సుభాష్ చంద్రబోస్ గురించి వివరిస్తూ భారత స్వాతంత్ర ఉద్యమంలో భారత సైన్యం తో బ్రిటిష్ బానిస సంకెళ్ల నుండి విముక్తి చేయటంలో వీరోచిత పోరాటం చేశారని అన్నారు. విద్యార్థిని విద్యార్థులకు నోట్ పుస్తకాలను పెన్నుల ను పంపిణీ చేశారు పాఠశాల ఏవో పోలా గోవర్ధన్ తదితరులు ఉన్నారు.

# నేతాజీని నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలి

**చిట్యాల, జనవరి 23, ప్రభాతవార్త**



నేటి యువత నేతాజీ ని ఆదర్శంగా తీసుకోవాలని ఏబీవీపీ నగర సంయుక్త కార్యదర్శి బూడిద సిద్దు అన్నారు. నేతాజీ 129వ జయంతి వేడుకలను సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో యశ్వంత్, శ్యామ్, ఫణీంద్ర, చరణ్, మణితేజ్, హేమంత్ తదితరున్నారు.

# జిల్లా వ్యాప్తంగా రంజాన్ మాసాన్ని శాంతియుతంగా,మతసామరస్యతో జరుపుకోవాలి

### జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్



**నల్గొండ, ప్రభాతవార్త ప్రతినిధి జనవరి 23** శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన శాంతి కమిటీ సమావేశం లో ఆయన మాట్లాడుతూ పవిత్ర రంజాన్ మాసాన్ని సోదర భావంతో నిర్వహించుకునేలా ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. ప్రతి డివిజన్ లో పీస్ కమిటీ మీటింగ్ నిర్వహించాలని అధికారులకు సూచించారు. రంజాన్ మాసంలో మసీదుల్లో జరిగే ప్రార్థనలు, ఇఫ్తార్ కార్యక్రమాలు, ఇతర ధార్మిక కార్యక్రమాలు ప్రశాంతంగా జరిగేలా అధికార యంత్రాంగం సమన్వయంతో చర్యలు తీసుకుంటోందన్నారు. రంజాన్ మాసంలో ఇఫ్తార్ సమయాల్లో విద్యుత్, తాగునీరు, పారిశుధ్య సదుపాయాల్లో అంతరాయం లేకుండా సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని మసీదులు, ప్రార్థనా స్థలాల పరిసరాల్లో శుభ్రంగా ఉండేలా చూడాలని మున్సిపల్ అధికారులను ఆదేశించారు. జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ మాట్లాడుతూ, రంజాన్ సందర్భంగా ప్రార్థనా స్థలాలు, రద్దీ ప్రాంతాలు, ప్రధాన మార్కెట్ల వద్ద ప్రత్యేక భద్రతా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఏ చిన్న అనుమానాస్పద ఘటన జరిగినా వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ప్రజలను కోరారు.సామాజిక మాధ్యమాల్లో అసత్య వార్తలు, విద్వేషపూరిత వ్యాఖ్యలు ప్రచారం కాకుండా ప్రతి ఒక్కరూ సంయమనంతో వ్యవహరించాలని సూచించారు. చట్ట విరుద్ధమైన పోస్టులు లేదా సందేశాలు షేర్ చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.గత అనుభవాలను దృష్టిలో ఉంచుకుని అందరూ సహకరించి రంజాన్ మాసాన్ని శాంతియుతంగా పూర్తి చేయాలని ఆయన కోరారు.ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ జె. శ్రీనివాస్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ అమిత్, స్థానిక సంస్థల ఇంచార్జ్ అదనపు కలెక్టర్ వై. అశోక్ రెడ్డి, చండూర్ ఆర్డీవో శ్రీదేవి, జిల్లా గ్రంథాల సంస్థ చైర్మన్ ఆఫీజ్ ఖాన్, శాంతి కమిటీ సభ్యులు, వివిధ మతాల పెద్దలు, పోలీస్ అధికారులు, రెవెన్యూ, మున్సిపల్, విద్యుత్, వైద్య శాఖల అధికారులు పాల్గొన్నారు.




# నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్‌గా బి. శరత్ చంద్ర బాధ్యతలు స్వీకరణ



**నల్గొండ టౌన్ జనవరి 23, ప్రభాతవార్త:** నల్గొండ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమిషనర్ గా బి.శరత్ చంద్ర శుక్రవారం ఉద్యోగ బాధ్యతలు స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ .. నగరాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రకటించారు. ముఖ్యంగా పట్టణంలో పారిశుధ్య నిర్వహణ, తాగునీటి సరఫరా మెరుగు పరచడమే తన ప్రాధాన్యత అని పేర్కొన్నారు. పెండింగ్ లో ఉన్న అభివృద్ధి పనులు సత్వరమే పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మార్గదర్శకాల్లో పట్టణ అభివృద్ధి కార్యక్రమాల అమలుకు శ్రీకారం చుట్టనున్నామని, తాగునీటి సమస్యలపై ప్రత్యేక ఫోకస్ పూర్తిస్థాయి పరిష్కారానికి చర్యలు చేపట్టనున్నామని తెలిపారు. ప్రతి వార్డులో పారిశుధ్య మెరుగుదల స్వచ్ఛతపై కఠిన పర్యవేక్షణ, పెండింగ్ అభివృద్ధి పనులకు వేగం అధికారులు-సిబ్బంది సమన్వయంతో అమలు చేయనున్నారు.సుస్థిర అభివృద్ధే లక్ష్యం ప్రజలకు మెరుగైన మౌలిక సదుపాయాలు రూపకల్ప నమున్సిపల్ నూతన కమిషనర్ శరత్ చంద్ర కార్యచరణ చేపట్టనున్నట్లు తెలిపారు.

# ఎన్ఎస్ఎస్ శీతాకాల శిబిరాలలో కొనసాగుతున్న సేవా కార్యక్రమాలు

### శీతాకాల ప్రత్యేక సమావేశ శిబిరాలను సందర్శించిన ఎంపీడీవో వేద రక్షిత





**కనగల్ జనవరి 23, ప్రభాతవార్త:** కనగల్ మండలంలోని దోరేపల్లి, పగిడిమర్రి గ్రామాల్లో ఎన్ఎస్ఎస్ ప్రత్యేక శిబిరాలలో "మేరా యువ భారత్" మరియు ఎన్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వాతంత్ర్య సమరయోధుడు "నేతాజీ సుభాష్ చంద్రబోస్" జయంతిని నిర్వహించడంతో పాటు "జాతీయ ఓటర్ల దినోత్సవం" ప్రతిజ్ఞ చేశారు. మూడవరోజు ప్రత్యేక శీతాకాలపు సమావేశ శిబిరాలలో నాగార్జున ప్రభుత్వ కళాశాల (స్వయం ప్రతిపత్తి) ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఆధ్వర్యంలో దోరేపల్లి ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ఆధ్వర్యంలో పగిడిమర్రిలో జరుగుతున్న ప్రత్యేక శీతాకాల సమావేశ శిబిరాలను ఎంపీడీవో వేద రక్షిత, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు, కంట్రోల్ ఆఫ్ ఎగ్జామినేషన్ డాక్టర్ మునిస్వామి, టి ఎస్ కె సి కోఆర్డినేటర్ డాక్టర్ అనిల్ అబ్రహం, ఫిజికల్ డైరెక్టర్ డాక్టర్ డా.అదె మల్లేశం, డా. అంకూస్, మేరా యువ భారత్, నల్గొండ స్టాఫ్ కొండా నాయక్ మరియు కళాశాల ఉపన్యాస బృందం సందర్శించారు. ఈ సందర్భంగా మండల పరిషత్ అభివృద్ధి అధికారి వేద రక్షిత మాట్లాడుతూ.. గత మూడు రోజులుగా ప్రత్యేక శీతాకాల సమావేశ శిబిరాలలో విద్యార్థులు చదువుతోపాటు సేవా కార్యక్రమాల్లో ముందుంటున్నారని, ఈ సేవాభావం వలన సామాజిక అవగాహన పెరగటంతో పాటు ప్రజలతో మమేకం కావడం, ప్రజల సమస్యల పట్ల స్పందించడం నేర్చుకుంటారని అన్నారు. వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అంతటి శ్రీనివాసులు మాట్లాడుతూ.. ఎన్ఎస్ఎస్ శీతాకాల సమావేశం గ్రామాలలో ఉన్నటువంటి సమస్యలను తొలగించడమే కాకుండా ఆరోగ్యం, అక్షరాస్యత పెంపొందిస్తూ, సాంఘిక దురాచారాలు, మూఢనమ్మకాలకు వ్యతిరేకంగా ప్రజలలో చైతన్యం తీసుకురావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ఎన్ఎస్ఎస్ యూనిట్ వన్ ప్రోగ్రాం ఆఫీసర్ నర్సింగ్ కోటయ్య, ఎన్ఎస్ఎస్ యూనిట్ సిక్స్ ప్రోగ్రాం ఆఫీసర్ కంబాలపల్లి శివరాణి, డాక్టర్ అంకుష్, రాజశేఖర్, పగిడిమర్రి గ్రామ సర్పంచ్ నాగమణి సైదులు, పగిడిమర్రి స్కూల్ ప్రధానోపాధ్యాయులు రామ కృష్ణమ్మ, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షులు జగాల్ రెడ్డి, గ్రామపంచాయతీ సెక్రటరీ అంజయ్య, ఎస్ఎంసి చైర్మన్ రేణుక, మాజీ సర్పంచ్లు నర్సిరెడ్డి, రవీందర్, గ్రామ ప్రజలు ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ తదితరులు పాల్గొన్నారు.

# నల్గొండ మీదుగా అమృత్ భారత్ ఎక్స్‌ప్రెస్ రైలు

### నల్గొండ పట్టణానికి మరో గొప్ప శుభవార్త



బీజేపీ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి నల్గొండ టౌన్ జనవరి 23, ప్రభాతవార్త:అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు నల్గొండ మీదుగా శనివారం రానుందని, రైలు స్వాగత కార్యక్రమానికి అవసరమైన ఏర్పాట్లను స్టేషన్ మేనేజర్ అభినవ్ తో కలిసి నల్గొండ జిల్లా బీజేపీ అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి పరిశీలించారు.ఆయన మాట్లాడుతూ.. అమృత్ భారత్ ఎక్స్ ప్రెస్ రైలు త్రివేణి నుండి - హైదరాబాద్, చర్లపల్లి మీదుగా - నల్గొండకు రానున్నదని ఆయన తెలిపారు. శనివారం మధ్యాహ్నం 12:30 గంటలకు ప్రారంభోత్సవ కార్యక్రమంలో జిల్లా ప్రజలందరూ పాల్గొని రైలుకు ఘన స్వాగతం పలికి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా కోరుకుంటున్నామని అన్నారు. జిల్లా రైల్వే స్టేషన్‌కు ఎన్నో రైళ్లు, అత్యవసర రైల్వే సదుపాయాలు కల్పించినందుకు దేశ ప్రధాని నరేంద్ర మోదీ నల్గొండ జిల్లా ప్రజలు, భారతీయ జనతా పార్టీ తరపు నప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్టేషన్ మేనేజర్ అభినవ్, భారతీయ జనతా పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, బీజేపీ రాష్ట్ర నాయకులు వీరెల్లి చంద్రశేఖర్, టూ టౌన్ ప్రెసిడెంట్ మిర్యాల వెంకటేశం, ఉపాధ్యక్షులు పకీర్ మోహన్ రెడ్డి, ఇతర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ ఓటు ప్రాముఖ్యత తెలుసుకోవాలి: తాసిల్దార్ లాల్ బహదూర్

**రామన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త** వజ్రాయుధమైన ఓటు ప్రాముఖ్యతను తెలుసుకోవాలని రామన్నపేట తాసిల్దార్ లాల్ బహదూర్ విద్యార్థులకి సూచించారు. సిస్టమేటిక్ ఓటర్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ ప్రోగ్రామ్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం పట్టణ కేంద్రంలోని తాసిల్దార్ ఆఫీస్, ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులకి ఓటు హక్కు పై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 18 ఏళ్ళ నిండిన వారు ఓటును నమోదు చేసుకోవాలన్నారు. నీతి నిజాయితీగా ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా ప్రతి ఒక్కరూ తమ ఓటును వినియోగించు కోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ రాహత్ ఖానం, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ పి.వెంకటేశ్వరరావు, అకాడమిక్ కోఆర్డినేటర్ డాక్టర్ జె. చిన్నబాబు, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ లక్ష్మీ నీలిమ, అధ్యాపకులు డాక్టర్ జి. సునీత, డాక్టర్ తండు కృష్ణ కౌండిన్య, ఎం. అనిత, తాసిల్దార్ కార్యాలయంలో డిటి శైలజ ఆర్ ఐ శోభా, రెవిన్యూ సిబ్బంది గాలయ్య, వినీత భాయ్, వంశీ, రిజ్వాన్, నరసింహ, నాయకులు వనం చంద్రశేఖర్, బషీర్, సుదర్శన్ తదితరులు పాల్గొన్నారు.



# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జన్మదిన వేడుకలు



**భూదాన్ పోచంపల్లి,జనవరి23, ప్రభాతవార్త:** మున్సిపల్ కేంద్రంలోని నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు, నేతాజీ విగ్రహానికి పూలమాలవేసి కేక్ కట్ చేసి నివాళులర్పించడం జరిగింది.తదనంతరం ప్రభుత్వ ,ప్రైవేటు పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థి విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో స్థానిక ఎమ్మెల్సీ కంచర్ల భాస్కర్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ అంజన్ రెడ్డి, నేతాజీ వినాసంగం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్, ఉపాధ్యక్షులు డబ్బింగ్ సాయిష్, వేముల పాండు, కుడికాల రామ్ నర్సింహ, శెట్టి శ్రీనివాస్, వంగూరి రాజు, మక్తల వెంకటేష్ గౌడ్, ఎలే హరిశంకర్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్, గంజి రాందాస్, చెరుకు ఆనంద్ గౌడ్, వంగూరి పాండు, గునిగంటి వెంకటేష్ గౌడ్, పండుగ సోను, శీను, శంకర్, శేఖర్, భాస్కర్, సంజీవ, ప్రసాద్, గంగాధరి విజయకుమార్ చింటూ, మనీ, చరణ్, శివ, సిద్ధు, అభి తదితరులు పాల్గొన్నారు.

# చిన్నారులకు దుస్తుల పంపిణీ

**బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త:** మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రంలో వసంత పంచమి సందర్భంగా ఏర్పాటుచేసిన అక్షరాభ్యాస కార్యక్రమం లో స్థానిక సర్పంచ్ వంజాల శ్రీనివాస్ గౌడ్ పాల్గొని చిన్నారులచే అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చిన్నారులకు దుస్తులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు పిట్టల శ్యామల శ్రీనివాస్, అంగన్వాడీ టీచర్లు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో వసంత పంచమి, సరస్వతి పూజ

**బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త:**

మండల వ్యాప్తంగా వసంత పంచమి సరస్వతి పూజా కార్యక్రమాలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. మండలంలోని వెంకిర్యాల గ్రామంలో గల మహర్షి మోడల్ హై స్కూల్‌లో వసంత పంచమి,సరస్వతి పూజ కార్యక్రమాన్ని భక్తిశ్రద్ధలతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ప్రిన్సిపాల్ కారస్పాండెంట్ పి. మల్లేష్ గౌడ్, వైస్ ప్రిన్సిపాల్ శ్రీమతి పి. జ్యోతి వారి ఆధ్వర్యంలో జరిగింది. ఈ పవిత్ర సందర్భంగా పాఠశాల సిబ్బంది, తల్లిదండ్రులు మరియు వారి పిల్లలు పాల్గొని అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా దేవత సరస్వతి అమ్మవారి ఆశీస్సులు పొందేలా ఈ కార్యక్రమాన్ని శ్రీ రాజశేఖర్ శేఖర్ పంతులు సంప్రదాయ బద్ధంగా నిర్వహించారు. విద్య, సంస్కృతి మరియు విలువల ప్రాధాన్యతను విద్యార్థులకు తెలియజేస్తూ ఈ కార్యక్రమం ఆధ్యాత్మిక వాతావరణంలో సాగింది. పాఠశాల యాజమాన్యం, ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు మరియు విద్యార్థుల సమిష్టి సహకారంతో ఈ కార్యక్రమం విజయవంతంగా ముగిసింది. మండలంలోని కొండమడుగు గ్రామంలో వసంత పంచమి పురస్కరించుకొని పెద్దమ్మ తల్లి ఆలయంలో చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం



చేయించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంఈఓ గార్లపాటి సురేష్ రెడ్డి, ప్రధానోపాధ్యాయురాలు గుమ్మడి ఉమాదేవి, పద్మ మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ సింగిల్ విండో చైర్మన్ వాకిటి సంజీవరెడ్డి, రంగా కృష్ణవేణి గోపాల్ గౌడ్, భువనగిరి బాల నరసింహా, గాండ్ల బాలరాజు, కనకబోయిన రాజ మల్లేష్, కడెం ఉమాదేవి తదితరులు పాల్గొన్నారు. అంగన్వాడి కేంద్రం 3 లో జరిగిన కార్యక్రమంలో ఉప సర్పంచ్ అరిగే శ్రీధర్ ముదిరాజ్, మంద భాస్కర్, బొడ్డు రజిత, కడెం సంపూర్ణ కిరణ్, అంగన్వాడి టీచర్ ఉప్పల అమల తదితరులు పాల్గొన్నారు. జైనపల్లి కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయంలో జరిగిన వసంత పంచమి సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దూడల మధు గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## భువనగిరి వార్త

# ఘనంగా సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు

**రామన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త**



భారత స్వాతంత్ర పోరాటంలో అత్యంత ధైర్యశాలి, అఖిల భారత జాతీయ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలను కాంగ్రెస్ పార్టీ నాయకులు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. పట్టణంలోని సుభాష్ సెంటర్లో ఉన్న నేతాజీ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పార్టీ పట్టణ అధ్యక్షులు మహమ్మద్ జమీరుద్దీన్ మాట్లాడుతూ బ్రిటిష్ పాలనలో వహించటం కాకుండా సాయుధ పోరాటంతో ఎదుర్కోవాలని నమ్మిన విప్లవ నాయకులు సుభాష్ చంద్రబోస్ అని, జై జానకి త్యాగానికి దేశభక్తికి నిదర్శనం నేతాజీ సుభాష్ చంద్రబోస్ అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో రామన్నపేట సర్పంచ్ గరిక సత్యనారాయణ నాయకులు వనం చంద్రశేఖర్ ,సాల్వేర్ అశోక్, బొడ్డు సాలయ్య, బొడ్డు శంకరయ్య, కోట సుధాకర్, ఆముద లక్ష్మణ్ , నాసర్, గొలుసుల ప్రసాద్, పల్లపు రవి, కేశవదాసు ఉదయ్, మేడి శంకరయ్య, ఇనాయతుల్లా బేగ్ ,మహమ్మద్ రిజ్వాన్, వార్డు సభ్యులు మోటి మహేష్, కొమ్ము రామస్వామి, గొరిగె శేఖర్ తదితరులు పాల్గొన్నారు

# ఘనంగా సామూహిక శ్రీమంతాలు

**బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త:**



మండలంలోని గూడూరు గ్రామంలో అంగన్వాడి కేంద్రాలలో ప్రతినెల నిర్వహించే గర్భిణీలకు శ్రీమంతం కార్యక్రమాన్ని గ్రామపంచాయతీ పాలకవర్గం తమ సొంత నిధులతో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బింగి అలివేలు మంగ శ్రీనివాస్, ఉపసర్పంచ్ జాన సత్య నారాయణ, వార్డు సభ్యులు భాషా బోయిన బాల ప్రసాద్, రామిడి కుమార్ రెడ్డి, తోర్పు నూరి అశ్విని బాలరాజ్ గౌడ్, దంతూరి రాణి శ్రీనివాస్ గౌడ్, కసగొని అరుణ సత్యం గౌడ్, బింగి సంజయ్ కుమార్,అంకర్ల శ్రీనివాస్, బింగి లావణ్య రమేష్, దొనకొండ శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేనెల 11 నుండి 13 వరకు లింగ బసవేశ్వర స్వామి బ్రహ్మోత్సవాలు

### ఘనంగా వృక్ష పూజలు



**బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త:** మండల పరిధిలోని పడమటి సోమారం గ్రామం లో శ్రీ లింగబస్వస్వరస్వామి ఆలయంలో ఫిబ్రవరి 11 నుండి 13వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు నిర్వహించనున్నారు. బ్రహ్మోత్స వాల సందర్భంగా శుక్రవారం స్వామి వారి అగ్నిగుండాల కోసం గ్రామంలో వృక్ష పూజలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సందిగారి బస్వయ్య, ఇఓ. నరెందర్ రెడ్డి, పాలక వర్గం సభ్యులు అలెటి బలరాం, ఆల్వ గొపాల్ రెడ్డి, నడికుడి వెంకటెశ్, గ్రామ శాఖ అధ్యక్షులు ఆల్వ రామకృష్ణ రెడ్డి, దెవాలయం మాజి చైర్మన్ యర్రబొతు శ్రీనివాసరావు, ఆల్వ వీరారెడ్డి, అల్వ యాదిరెడ్డి, కంభం సుభాష్ గౌడ్, ఆలెటి రాంకొండల్, ఎలిమినెటికిషొర్ రెడ్డి, గండు అంజయ్య, తలబొయిన క్రిష్ణ యాదవ్, గండు రాజుయాదవ్, ఎర్పుల రవిందర్, జమ్మిగారి మదు, సందిగారి రవి శేఖర్, కుంభం భాస్కర్ గౌడ్, గండు లింగం యాదవ్, జమ్మిగారి శ్రీకాంత్, సందిగారి చందు, పూజారులు జర్పులరాంసింగ్, జర్పుల పుణ్యసింగ్, శేఖర్ శర్మ గ్రామనాయకులు భక్తులు పాల్గొన్నారు. అనంతరం స్వామివారి ఆలయంలో హుండీ లెక్కింపును చేశారు.

# మృతి చెందిన కుటుంబానికి ఆర్థిక సహాయం

**భూదాన్ పోచంపల్లి,జనవరి 23,ప్రభాత వార్త:**



మున్సిపల్ కేంద్రంలోని గీత కార్మికుడు తండ కిషన్ అనారోగ్యంతో గత వారం క్రితం మృతి చెందడం జరిగింది, వారి కుటుంబానికి మక్తల వెంకటేష్ గౌడ్, కొయ్యడ శ్రీనివాస్ గౌడ్ ఆధ్వర్యంలో పరామర్శించి ఆర్థిక సహాయం చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సంఘం అధ్యక్షులు గునిగంటి రమేష్ గౌడ్,తండ నాగేష్ గౌడ్, శెట్టి శ్రీనివాస్, వంగూరి పాండు, ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, చెరుకు ఆనంద్ గౌడ్, సబ్బుగాని శంకర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# బీబీనగర్ లో డాక్టర్. లక్ష్మణ్‌కు ఘన స్వాగతం

**బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త:**



మండలంలోని గూడూరు గ్రామంలో ప్రధాని మంత్రి నరేంద్ర మోదీ ఆశయాల మేరకు నిర్వహిస్తున్న "సంసద్ క్రీడా మహోత్సవ్ – క్రికెట్ టోర్నమెంట్" సందర్శనకు వచ్చిన రాజ్యసభ సభ్యులు డా. కె. లక్ష్మణ్ కు రాష్ట్ర బీజేవైఎమ్ ఉపాధ్యక్షులు అంబటి తరుణ్ రెడ్డి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎం.పి.టి.సి దాసమోని వెంకటేష్ , బీజేపీ వార్డ్ సభ్యులు అర్సు నూరి శ్రీకాంత్, షారాజీ కొండల్, ఏ. నర్సింహ యాదవ్, మిరాల తేజా, దొడ్డి మహేష్, శ్రీను బర్మావత్, శ్రీను బనోతు, బిచ్చన్న, బాలూ, బూత్ అధ్యక్షులు నారే విజయ్, విశ్వనాథ్ గౌడ్, వెంకటేష్ రసాల, మేకల జంగయ్య, నరేందర్ నాయక్ బీజేపీ,బీజేఎమ్‌వై నాయకులు పాల్గొన్నారు.

# క్రిష్ణవేణి పాఠశాలలో ఘనంగా వసంత పంచమి వేడుకలు

**రామన్నపేట, జనవరి 23 ప్రభాతవార్త** మండల కేంద్రంలోని క్రిష్ణవేణి టాలెంట్ స్కూల్లో వసంత పంచమి వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. సరస్వతి దేవి పుట్టిన రోజును పురస్కరించుకొని భక్తి శ్రద్ధలతో పురోహితుల సమక్షంలో సరస్వతి మాతకు ప్రత్యేక పూజలు నిర్వ హించారు. గణపతి ,గౌరీ పూజలు నిర్వహించిన అనంతరం పాఠశాలలో నూతనంగా చేరిన విద్యార్థులతో సామూహిక అక్షరా భ్యాసం కార్యక్రమం నిర్వ హించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరెస్పాండెంట్ గంగుల నరేందర్ రెడ్డి, ప్రిన్సిపాల్ బి. యాదగిరి, అకాడమిక్ డైరెక్టర్ జె.వి. ఎన్ ఎస్ మణి, ఉపాధ్యాయులు రషీద్, మురళి, మల్లేష్, శ్రీనివాస్, అలీం, ఉమా రాణి, పూనం, వినోద, లావణ్య, మహాలక్ష్మి, ఫారియా, లక్ష్మీదేవి, శ్రావణి, మాధవి, విజయలక్ష్మి, కరుణ , మమత, శైలజ పాల్గొన్నారు



# ఘనంగా నారా లోకేష్ జన్మదిన వేడుకలు

**భూదాన్ పోచంపల్లి, జనవరి23, ప్రభాత వార్త:** ఆంధ్రప్రదేశ్ ఐటి మినిస్టర్ నారా లోకేష్ జన్మదిన వేడుకలు టిడిపి పట్టణ శాఖ ఆధ్వర్యంలో మున్సిపల్ కేంద్రంలోని ముక్తాపూర్ గ్రామంలో వీరాంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించి అనంతరం అంగన్ వాడి కేంద్రాలలో చిన్న పిల్లలకు బిస్కెట్లు,చాక్లెట్లు పంపిణీ చేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు ఈపూరి బాలయ్య, పట్టణ ఉపాధ్యక్షులు బైరు లక్ష్మయ్య, మాజీ అధ్యక్షులు ఈటమోని లక్ష్మయ్య, తీగల కిషన్, కొండమడుగు నరసింహా,సన్న శంకరయ్య,సన్న కవిత, ఉపేందర్ చారి తదితరులు పాల్గొన్నారు.



# గురుకులలో దరఖాస్తు గడువు పొడిగింపు

**భూదాన్ పోచంపల్లి, జనవరి23, ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మంగా నిర్వహిస్తున్న, సాంఘిక,గిరిజన, వెనుకబడిన తరగతుల బీసీ జనరల్ గురుకుల విద్యాలయాల్లో 20262027 విద్యా సంవత్సరానికి ప్రవేశాల ప్రక్రియ ఈనెల 25న చివరి దశకు చేరుకుంటుందని మలక్ పేట్, కార్వాన్ పాఠశాల ప్రిన్సిపల్ టి, శ్వేత తెలియజేయడం జరిగింది, ఈ సందర్భంగా హైదరాబాద్ జిల్లా ప్రాంతీయ సమన్వయ అధికారి ఎం గౌతమ్ కుమార్ రెడ్డి ఆదేశాల మేరకు గ్రామీణ పట్టణ పరిసరాల ప్రాంతాలలో విద్యార్థులకు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని 5వ తరగతిలో ప్రవేశం తో పాటు ఆరవ నుండి 9వ తరగతి లో మిగిలిన అన్ని ఖాళీలకు భార్తీకి ప్రభుత్వం నోటిఫికేషన్ విడుదల చేస్తుందని తెలియజేశారు.

# కాంగ్రెస్ అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా పనిచేయాలి

### జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్

**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త** రానున్న మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం గ్రూపు రాజకీయాలను విడనాడి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని కార్యకర్తలకు జిల్లా ఇన్చార్జి మంత్రి అడ్లూరి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ఎంపీ కుందూరు రఘువీర్ రెడ్డి, ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ తో కలిసి పాల్గొని మాట్లాడారు. ఇప్పటికే రాష్ట్రంలో బీఆరెస్ పార్టీ మరింత బలహీనపడిందని, ఆస్తి తగాదాల్లో కుటుంబం చిన్నాభిన్నం అయిందని, కవిత సైతం పార్టీని వీడిందని, అవినీతి ఆరోపణలో పూర్తిగా మునిగిపోయిందని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు నమ్మే పరిస్థితి లేదన్నారు. కాంగ్రెస్ పార్టీకి ప్రజల్లో ఆదరణ మరింత పెరిగిందని దీన్ని కాంగ్రెస్ కార్యకర్తలు సమిష్టిగా ఉండి గెలుపే లక్ష్యంగా పనిచేయాలని అన్నారు. అదేవిధంగా ఎంపీ, ఎమ్మెల్యేలు మాట్లాడుతూ అభ్యర్థుల గెలుపు కోసం త్రిమెన్ కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని, గెలుపు గుర్రాలు, పార్టీలో అంకితభావంతో పనిచేసే వారికి ప్రాధాన్యత ఉంటుందని, గ్రూపు రాజకీయాలకు పాల్పడి పార్టీని బలహీనపరిస్తే సహించేది లేదని అన్నారు.



పార్టీ గెలుపు కోసం ప్రతి కార్యకర్త సైనికుడిలా పనిచేయాలన్నారు. కార్యక్రమంలో టీపీసీసీ డెలిగేట్ సభ్యుడు చిరుమర్రి కృష్ణయ్య, పగిడి రామలింగయ్య యాదవ్,తిరునగరు భార్గవ్, యువజన కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకటేష్, రాష్ట్ర నాయకులు మహబూబ్అలీ, స్కైలాబ్ నాయక్, గాయం ఉపేందర్ రెడ్డి, తలకొప్పుల సైదులు, పొదిలి శ్రీనివాస్, గుడిపాటి నవీన్, ముదిరెడ్డి నర్సి రెడ్డి, దేశిరెడ్డి శేఖర్ రెడ్డి, గోదాల జానకిరామ్ రెడ్డి, పందిరి అనిత,మాడుగుల లలిత శ్రీనివాస్, చల్ల వెంకన్న యాదవ్, దైద సోంసుందర్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి రథోత్సవము

### హాజరైన ఎమ్మెల్యే, ప్రముఖులు

**మిర్యాలగూడ,జనవరి 23 ప్రభాతవార్త** పట్టణంలోని బంగారుగడ్డలో గల



శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయంలో నిర్వహిస్తు న్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆత్మార్పణ దివ్యహిత మహా కుంభాభిషేకమహోత్స వం, అమ్మవారి రథోత్స వము శుక్రవారం అత్యంత వైభవంగానిర్వహించారు. శుక్రవారం ఉదయం 5 గంటలకు ఉత్స వ మూర్తులకు పంచామృతా భిషేకములు, పవిత్ర నది జలాలతో నింపిన 1080 ప్రధాన కలశాలను, భక్తుల శిరస్సు న ధరించి గరగ నృత్యములు, వివిధ మంగళ వాయిద్య ములతో ఊరేగింపునిర్వహించారు. శ్రీ వాసవి మాత మహా ప్రసాదము, అన్న ప్రసాద వితరణ కార్యక్రమాలు. శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి అమ్మవారి రథోత్స వ కార్యక్రమం వైభవంగా నిర్వహించారు.పవిత్రమైన కుంభాభిషేక మునకు పెనుగొండ క్షేత్ర వాసవి పీఠాధిపతి శ్రీశ్రీశ్రీ ప్రజ్ఞానందా సరస్వతి బాలస్వామి, శ్రీశ్రీశ్రీ వామన శ్రమ స్వామీజీ వైశ్య గురుమఠం పీఠాధిపతులు పూజలు నిర్వహించారు. మిర్యాలగూడ వాసవి మాత ఆలయ ఆస్థాన సిద్ధాంతి ఆగమ శిరోమణి బ్రహ్మశ్రీ పీసపాటి లక్ష్మీ గణపతి శాస్త్రి చే మహోత్స వం నిర్వహించారని తెలిపారు. రథోత్స వ కార్యక్రమంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, రాష్ట్ర ఉపాధ్యక్షులు కర్నాటి రమేష్, గుడిపాటి నవీన్, డాక్టర్ బండారు కుశలయ్య, కర్నాటి లక్ష్మీనారాయణ, రైస్ మిల్లర్స్ అసోసియేషన్ అధ్యక్షులు గౌరు శ్రీనివాస్, రామ్ శేఖర్, కోశాధికారి గందె రాము, రంగా శ్రీనివాస్,శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయ కమిటీ ఇడుకుళ్ళ జగదీష్ శ్రావణి, కర్నాటి రమేష్, చిల్లంచర్ల చంద్రశేఖర్, కొండూరు రంగయ్య, గౌరు విజయకుమార్, కమిటీ సభ్యులు, పట్టణ పరిసర గ్రామానికి చెందిన ఆర్యవైశ్యులు పెద్ద సంఖ్యలో రథోత్స వ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# కంప్యూటర్ సైన్స్‌లో మిర్యాలగూడ వాసికి డాక్టరేట్

మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త



కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ విద్యలో మిర్యాలగూడ వాసి తూముల శ్రీలత పీ హెచ్ డీ చేసి డాక్టరే ట్ అందుకున్నారు. పట్టణంలోని రెడ్డి కాలనీ నివాసి విద్యుత్ శాఖ రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ తూముల నారాయణ, సుగుణల ఏకైక పుత్రిక శ్రీలత. ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ప్రొఫెసర్ డాక్టర్ పివి సుధ పర్యవేక్షణలో స్మార్ట్ సీడ్స్ సెలక్షన్ క్రాప్ ఈల్డ్ ప్రిడిక్షన్ అనే అంశం మీద కార్న్ షీడ్, మైజ్ షీడ్, ఇండియన్ ఈల్డ్ డేటా సెట్స్ ఆధారంగా మెషిన్ లెర్నింగ్ అండ్ డీప్ లెర్నింగ్ మోడల్స్ లో పరిశోధన సాగించి నట్లు పేర్కొన్నారు. పరిశోధన ద్వారా మన్నికైన సీడ్స్ ద్వారా రైతులు పంట దిగుబడిని పెంచుకోవడానికి రైతులకు, వ్యవసాయ నిపుణులకు ఉపయోగకరమైన పరిశోధన చేసింది. జేఎన్టీయూ కూకట్పల్లి నుండి ఎం.టెక్ పట్టా సాధించి, రెడ్డి ఉమెన్స్ కాలేజీలో అసిస్టెంట్ ప్రొఫెసర్గా విధులు నిర్వహించి ప్రస్తుతం తెలంగాణ ట్రైబల్ రెసిడెన్షియల్ డిగ్రీ అండ్ పీజీ ఉమెన్స్ కాలేజీ, షాద్నగర్ లో లెక్చరర్ గా కొనసాగుతున్నారు. శ్రీలత పీహెచ్ డీ పట్టా సాదించడం పట్ల రాష్ట్ర విద్యుత్ బిసి ఉద్యోగుల సంక్షేమ సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి మారం శ్రీనివాస్, నేతినూరి దామోదర్, 327 యూనియన్ రాష్ట్ర మాజీ నాయకులు గొడిశాల ముత్తయ్య, నేతి నూరి రిషీర, డివిజనల్ ఇంజనీర్ శ్రీనివాసచారి, అసిస్టెంట్ డివిజనల్ ఇంజనీర్ కోడి రెక్క రవికుమార్, సబ్ ఇంజనీర్ సీతారామారావు, రిటైర్డ్ అకౌంట్ ఆఫీసర్ నామిరెడ్డి దయాకర్ రెడ్డి, ఆకుల శ్రీనివాస్, బంధువులు తదితరులు అభినందనలు తెలిపారు.

# విద్యాశాఖ బలోపేతానికి కృషి ఎంఈవో ధర్మానాయక్

మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త



విద్యాశాఖ బలోపేతానికి కృషి చేస్తామని ఎంఈఓ ధీరావత్ ధర్మానాయక్ తెలిపారు. శుక్రవారం ఈ మేరకు బాధ్యతలను స్వీకరించిన అనంతరం ఆయన మాట్లాడారు. విద్య రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరిస్తామని చెప్పారు. మిర్యాలగూడ నూతన మండల విద్యాధికారిగా ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు దీరావత్ ధర్మానాయక్ శుక్రవారం పదవీ బాధ్యతలు స్వీకరించడం జరిగింది. ఉపాధ్యాయులు, సంఘాలు, అధికారులు, ప్రజా ప్రతినిధుల అందరి సహకారంతో మండల విద్యాశాఖను బలోపేతం చేయడానికి కృషి చేస్తానని తెలిపారు. ఎంఈఓ ధర్మానాయక్ కు పీఆర్టీయు టీయస్ మిర్యాలగూడ అర్బన్ శాఖ అధ్యక్ష ప్రధానకార్యదర్శులు మునగాల రాంరెడ్డి, అనుముల సైదిరెడ్డి, రాష్ట్ర క్రమశిక్షణ సంఘం మెంబర్ పాదూరి యాదగిరి రెడ్డి, రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు గుత్తికొండ సుదర్శన్ రెడ్డి, కురువ, రాష్ట్ర,జిల్లా, మండల బాధ్యులు వెంకటరమణాచారి, కళమ్మ ,హబీబా, జయంతి, మచ్చ రఘు ,ఫిరోజ్ , సైదిరెడ్డి స్వాగతం పలికి సన్మానం చేశారు




# వసంత పంచమినాడు అక్షరాభ్యాసం

మాడుగులపల్లి, జనవరి 23 ప్రభాత వార్త



వసంత పంచమిని పురస్కరించుకొని, మండలంలోని చిరుమర్తి అంగన్వాడీ కేంద్రంలో, చిన్నారులకు అక్షరాభ్యాసం నిర్వహించగా, ఈ కార్యక్రమానికి సర్పంచ్ కూరెళ్ల నాగమణి వెంకటా చారి ముఖ్య అతిధిగా హాజరై కార్యమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గర్భిణీ లు, భాలింతలు, సరైన పోషకహారాన్ని తీసుకోవాలని, ఆరోగ్య సమస్యలపై ఆశ కార్య కర్తలను, వైద్యులను సంప్రదించాలని సూచించారు. కార్యక్రమం లో ఉప సర్పంచ్ కరుణాకర్ రెడ్డి, అంగన్వాడీ టీచర్ జ్యోతి,రుద్రమ్మ తదితరులున్నారు.

# సంక్షేమ హాస్టళ్ళ మెస్ బిల్లుల బకాయిలు చెల్లించాలి

### జీడయ్య యాదవ్



**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా పెండింగ్లో ఉన్నటువంటి బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ సంక్షేమ వసతి గృహాల మెస్ బిల్లులను తక్షణమే విడుదల చేయాలని బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ పగిడి జీడయ్య యాదవ్, మాల మహానాడు విద్యార్థి సంఘం జాతీయ ప్రధాన కార్యదర్శి తాళ్లపల్లి సురేష్ లు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానికంగా ఏర్పాటు చేసిన సమావేశం లో వారు మాట్లాడుతూ గత ప్రభుత్వ హయాంలో జరిగిన పనులకు కాంట్రాక్టర్లకు లక్షల కోట్లు చెల్లిస్తున్న ప్రభుత్వం, వసతి గృహాల మెస్సు బిల్లులు చెల్లించకపోవడం సిగ్గుచేటు అన్నారు. పది నెలలు గా బిల్లులు రాక వార్డెన్లు కుటుంబ సభ్యుల బంగారాన్ని తాకట్టుపెట్టి మరీ వసతి గృహాలు నడుపుతున్నట్లు పేర్కొన్నారు. తక్షణమే సీఎం రేవంత్ రెడ్డి స్పందించి వసతి గృహాల పెండింగ్ డైట్ బిల్లులు విడుదల చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాజేష్,శ్రీకాంత్,నాగరాజు,రామకృష్ణ, రంగా, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ నిధులతో పనులు చేపట్టి గ్రామాలలో అభివృద్ధి సాధించాలి

### డీఆర్డీఏ పీడీ శేఖర్రెడ్డి

**మిర్యాలగూడ, జనవరి 23 ప్రభాతవార్త** ఉపాధి హామీ నిధులతో గ్రామాల్లో పనులు చేపట్టి అభివృద్ధి సాధించాలని డీఆర్డీఏ పీడీ శేఖర్రెడ్డి అన్నారు. శుక్రవారం దామరచర్ల మండలంలోని బెట్టెతండా, బొల్లిగుట్ట తండా, వాచ్యాతండా, తాళ్లవీరప్పగూడెం గ్రామాల్లో నిర్వహించిన మొదటి గ్రామ సభ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ఉపాది హామి, ఇందిరా మహిళా శక్తి, స్వచ్ఛభారత్ మిషన్, పింఛన్లపై మండలంలో నూతనంగా ఎన్నికైన సర్పంచ్లు, వార్డు మెంబర్లు ప్రజలకు అవగాహన కల్పించాలని, అర్హులైన వారిని గుర్తించి వారి అభివృద్ధికి తోడ్పడాలని అన్నారు.కార్యక్రమంలో సర్పంచ్లు సైదానాయక్, మంగ్లానాయక్, సుజాత, పోకల వెంకటేశ్వర్లు, ఎంపీడీవో అలివేలు, ఏపీవో నాగేశ్వర్రావు, ఏపీఎం కృ ష్ణ మూర్తి, సీ సీ లు హైమావతి, వినీల, శ్రీనయ్య, విజయ కుమారి,ఎఫ్ఎలు,మహిళా సంఘాల సభ్యులు,ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

# ఓటర్ చైతన్య కోసం ప్రతిజ్ఞ

నేరేడుచర్ల జనవరి 23 ప్రభాతవార్త



నేషనల్ ఓటర్స్ డే సందర్భంగా ఓటర్లలో చైతన్యం పెంపొందించడం కోసం నేరేడుచర్లపురపాలక సంఘం కార్యాలయంఉఊ కమిషనర్ చెన్నబోయిన నాగరాజుఅధ్యక్షతన ప్రతిజ్ఞ చేశారు ఈ కార్యక్రమంలో కార్యాలయ సిబ్బంది, మెప్మా సిబ్బంది పాల్గొన్నారు

# దర్గా ఉర్సు ఉత్సవాల గంధం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పిల్లుట్ల రఘు

పాలకవీడు జనవరి 23, ప్రభాతవార్త



రాబోయే కొద్ది రోజుల్లో బలమైన పార్టీ నుండి మీకు సేవ చేయడానికి వస్తున్న రఘునాకు ఒక్క అవకాశం ఇవ్వండి దర్గా ఉర్సు ఉత్సవాలను తెలంగాణ మొత్తం ఘనంగా నిర్వహించుకోనెల చేస్తాజాన్ పహాడ్ లో పీర్ల చావిడి కట్టించమని తెలియజేసిన రఘు అమ్మత సామరస్యానికి ప్రతీకగా నిలిచే సూర్యాపేట జిల్లా పాలకవీడు మండలం జాన్‌పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాల గంధం ఊరేగింపు కార్యక్రమంలో పాల్గొన్న పిల్లుట్ల రఘు అన్న. ముందుగా దర్గాకు వెళ్ళి దర్శనం చేసుకున్న అనంతరం భక్తుల తో మమేక్యమై ప్రతి ఒక్కరికీ వందనం చేస్తూ ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు కదిలారు. రఘు అన్న మాట్లాడుతూ నాకు ఏ అధికారం లేకుండా నే ఎన్నో సేవ కార్యక్రమాలు చేశానని జాన్ పహాడ్ లో పీర్ల చావిడి కట్టించమని ఎంతో మంది పేదలకు అండగా ఉన్నామని తెలియజేశారు. నియోజక వర్గంలో ప్రతి గ్రామంలో నేను ఏదో ఒక రూపంలో సహాయం అందించాను అని గత నాలుగు సంవత్సరాలుగా ఏ పదవి లేకుండానే అనేక గ్రామాలకు తండాలకు అండగా నిలిచానని ఈ సారి ఒక బలమైన పార్టీ నుండి రాబోతున్ననని, ఒక్క అవకాశం వస్తే నియోజకవర్గం రూపు రేఖలు మారుస్తానని తెలియజేశారు. అదేవిధంగా దర్గా ఉర్సు ఉత్సవాలకు వస్తున భక్తులకు ప్రత్యేక శుభాకాంక్షలు తెలియజేశారు.

# రాజ్యాంగ బద్దంగా చట్టం అందరికి సమానమే

మండల అధ్యక్షుడు రాకేష్ కుమార్ మాదిగ

**చింతలపాలెం (ప్రభాత వార్త) జనవరి 23:** రాజ్యాంగ బద్దంగా చట్టం అందరికి సమనమే అని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు గొల్లపూడి రాకేష్ కుమార్ మాదిగ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని ఎస్సి కాలనీలో అఖిల పక్ష నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భముగా వారు మాట్లాడుతూ కర్ల రాజేష్ లాకప్ డెత్ కేసు విషయంలో నిందితులు పోలీసులేనని ఆరోపించారు. ఈ కేసు సిబిఐ తో విచారణ చేయించాలని, రాజేష్ లాకప్ డెత్ కు కారణమైన ఎస్సై సురేష్ రెడ్డి ని, సస్పెండ్ చేసి దీళిశి, ళీశి లపై కేసు నమోదు చేసి చర్యలు తీసుకువాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. లేని ఎడల పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ నాయకత్వంలో పోరాటం ఉధృతం చేస్తామని హెచ్చరిక చేశారు. అదే విధంగా ఈ నెల 30 న చింతలపాలెం మండల కేంద్రంలో అఖిల పక్ష నాయకుల సమావేశానికి ముఖ్య అతిధిగా విచేస్తున్న మంద కృష్ణ మాదిగ కార్యక్రమన్ని అన్ని గ్రామాల నుండి ఎమ్మార్పీఎస్, ఎంఎస్పి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అఖిలపక్షాలు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బాల చంద్రుడు, చిలక ఏసు, గోపి, కొండలు, గోపి, రామారావు, బీజేపీ నాయకులు లింగరాజు యాదవ్, వెంకటేశ్వర్లు, కిషోర్ సిపిఐ మండల కార్యదర్శి రవి, తదితరులు పాల్గొన్నారు.



# శ్రీ విజయ దుర్గ ఆలయంలో వసంత పంచమి పూజలు

నేరేడుచర్ల జనవరి 23 ప్రభాతవార్త



నేరేడుచర్ల లోని శ్రీ విజయ దుర్గ ఆలయంలో శుక్రవారం అత్యంత భక్తి శ్రద్ధలతో వసంత పంచమి పూజలు నిర్వహించారు, ఆలయ పూజారి మొలుగు శ్రీనివాసచార్యులు ఆధ్వర్యం లో అమ్మవారిని సరస్వతి దేవి గా పూలతో పూలమాలలతో అలంకరించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వ హించారు, శుక్రవారం వసంత పంచమి సందర్భంగా ప్రత్యేకంగా అలంకరించిన అమ్మవారిని అత్యధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు, అనంతరం భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు

# పెరల్ ఇన్ఫినిటీ పాఠశాలలో వసంత పంచమి వేడుకలు

పలువురు చిన్నారుల కు విద్యాభ్యాసం



**హుజూర్ నగర్ టౌన్, జనవరి 23, ప్రభాత వార్త:** చదువుల తల్లి సరస్వతి దేవి పుట్టినరోజు సందర్భం గా నిర్వహించే వసంత పంచమి వేడుకలు హుజూర్ నగర్ పట్టణంలోని ఫెరల్ ఇన్ఫినిటీ పాఠశాల లో శుక్రవారం ఘనం గా నిర్వహించారు. ఈ సందర్భం గా మూడు సంవత్స రములు నిండిన చిన్నారులకు సరస్వతి దేవి అనుగ్రహంతో ఉపాధ్యా యులు, తల్లిదండ్రుల ఆధ్వర్యం లో అక్షరాభ్యాసం కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు మురుగన్ పిళ్లై మాట్లాడుతూ విద్య, జ్ఞానం, కళలకు అధిపతి ఐన సరస్వతీ దేవీని ప్రత్యేకంగా పూజిస్తారని, విద్యార్థులు భక్తి శ్రద్ధలతో సరస్వతీదేవి అను గ్రహంతో చదివి ఉన్నత శిఖ రాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. విద్యార్థులు సరస్వతి దేవి అవతారంలో పసుపు తెలుపు రంగు దుస్తు లతో ఆకర్షణీయంగా ముస్తాబై కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపా ధ్యాయులు, తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# తై బజార్ బహిరంగ వేలం

హుజూర్ నగర్ టౌన్, జనవరి 23, ప్రభాత వార్త :



హుజూర్ నగర్ పట్టణ పరిధి లోని శ్రీ ఫణిగిరి సీతారామ చంద్ర స్వామి బ్రహ్మోత్సవాల సందర్భం గా గట్టు వద్ద కొబ్బరి కాయ లు అమ్ముకునే హక్కు, తై బజార్ నిర్వహణ కొరకు పట్ట ణంలోని దేవస్థానంలో బహిరం గ వేలం పాట శుక్రవారం నిర్వ హించారు. ఈ సందర్భంగా దేవాలయానికి రూ 50వేల రూ పాయలు ఆదాయం సమకూరి నట్లు ఆలయ కార్యనిర్వాహణ అధికారి గుజ్జుల కొండారెడ్డి తెలి పారు. వేలంలో భాగంగా టెంకా యలు అమ్ముకునే హక్కును వేలంలో మిర్యాలగూడ కు చెంది న తాటి రాజేష్ రూ 21 వేలకు, అలాగే తై బజార్ నిర్వహణ కోసం వేలంలో పట్టణానికి చెందిన ధూపాటి శ్రీను రూ 29 వేలకు పాడి సొంతం చేసుకో వడం జరిగిందని ఆయన తెలి పారు. ఈ కార్యక్రమంలో స్థానా చార్యులు శ్రీనివాసచార్యులు, జగన్నా థచార్యులు, అర్చకులు రంగబట్టరాచార్యులు, భాస్కరా చార్యులు వేలంపాటలో పాల్గొ న్న వ్యాపారులు పాల్గొన్నారు




# టిడిపి ఆధ్వర్యంలో నారా లోకేష్ జన్మదిన వేడుకలు

హుజూర్ నగర్ టౌన్, జనవరి 23, ప్రభాత వార్త:



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధా న కార్యదర్శి ఏపీ ఐటీ అండ్ కమ్యూనికేషన్ మంత్రి నారా లోకేష్ పుట్టిన రోజు సందర్భంగా శుక్రవారం పట్టణంలోని పలు దేవాలయాల్లో టిడిపి నాయకు లు ప్రత్యేక పూజలు నిర్వహించా రు. అనంతరం హుజూర్ నగర్ ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు , బ్రెడ్డు లు పంపిణీ చేశా రు. క లియుగ ఆరాధ్య దైవం వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యా లతో నారా లోకేష్ జీవించాలని, ఆంధ్రప్రదేశ్ తో పాటు తెలంగాణ లో వారి సేవలను విస్తరించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో తెలుగుదేశం పార్టీ నాయకు లు మండవ వెంకటేశ్వర్లు గౌడ్, పట్టణ పార్టీ అధ్యక్షులు కోమ్మ గాని వెంకటేశ్వర్లు గౌడ్, వల్లపు దాసు కోటయ్య గౌడ్, చింతల పాలెం మండల పార్టీ అధ్యక్షులు మేకల రామారావు యాదవ్, గుండెబోయిన వెంకన్న యాదవ్ ఉదారి వెంకట య్య వెంకటేశ్వర రావు, పిల్లుట్ల లింగయ్య తదిత రులు పాల్గొన్నారు

# లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో జాతీయ పరాక్రమ దివస్

నేరేడుచర్ల జనవరి 23 ప్రభాతవార్త



నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా జాతీయ పరాక్రమ దివస్ ను లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు, సుభాష్ చంద్రబోస్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళు లర్పించారు, ఈ సందర్భంగా డిస్ట్రిక్ట్ చైర్ పర్సన్ లుభట్టు మధు, చల్లా ప్రభాకర్ రెడ్డి, సత్యనారాయణ రెడ్డి లు మాట్లాడుతూ నేతాజీ సుభాష్ చంద్రబోస్ భారత స్వాతంత్ర్య పోరాటంలో అజేయ పరాక్రమానికి ప్రతీకగా నిలిచారని తెలిపారు. మీరు నాకు రక్తం ఇవ్వండి.. మీకు స్వాతంత్రం ఇస్తాను అనే నినాదంతో దేశ యువతలో జాతీయ చైతన్యాన్ని రగిలించిన మహానాయకుడు నేతాజీ అని కొనియాడారు. ఆయన చూపిన దేశభక్తి, త్యాగం, ధైర్య స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ తమ జీవితాల్లో అనుసరించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ప్రధాన కార్యదర్శి షేక్ యూసుఫ్, సభ్యులు సరికొప్పుల నాగేశ్వరరావు, మాజీ అధ్యక్షులు జిలకర రామస్వామి, కె సూరిబాబు, గుండా సత్యనారాయణ, చిలకరాజు శ్రీనివాస్, శావయ్య, నూకల కోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు

# ఉర్సు ఉత్సవాలకు వచ్చిన భక్తులకు ఆర్యవైశ్య సంఘం పులిహోర పంపిణీ

**పాలకవీడు జనవరి 23, ప్రభాతవార్త** పాలకవీడు మండలంలో జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సవాలు గత మూడు రోజులుగా జరుగుతున్న శుక్రవారం భక్తజనం పోటెత్తారు. పాలకీడు మండల ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో ఈ జన జాతరలో ఉడతా భక్తిగా, తాము వెయ్యి మందికి పైగా భక్తులకు పులిహోర వితరణ చేసినట్లు ఆ సంఘం మండల అధ్యక్షుడు యాద ఈశ్వరయ్య తెలిపారు. సందర్భానుసారం మండలంలో ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో తమవంతుగా వివిధ సామాజిక కార్యక్రమాలు నిర్వహిస్తుంటామన్నారు. ఇట్టి కార్యక్రమంలో కందగట్ల అనంత ప్రకాష్, దేవరశెట్టి హనుమంతరావు, ఊటుకూరు శ్రీను, మనోజ్, శేఖర్, వరగాని సత్యనారాయణ, వేచ్చ సందీప్ తోరికొండ వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# 12న జరుగు దేశవ్యాప్త సమ్మెను జయప్రదం చేయండి..

**రాజాపేట జనవరి 23 ప్రభాతవా**

కేంద్ర బిజెపి ప్రభుత్వం తెచ్చిన లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి ఉపాధి చట్టం, జాతీయ విత్తన బిల్లు, విద్యుత్ సవరణ బిల్లులను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ వచ్చే నెల 12న జరుగు దేశవ్యాప్త సమ్మెలో భాగంగా రాజపేట మండల కేంద్రంలో జరుగు సమ్మె ప్రదర్శన, సభల్లో పెద్ద ఎత్తున పాల్గొనాలని సిఐటియు జిల్లా అధ్యక్షులు కోమటిరెడ్డి చంద్రారెడ్డి పిలుపునిచ్చారు. శుక్రవారం రోజున మండలంలోని నెమిల, బూరుగుపల్లి, కుర్రారం, జాల, రాజపేట గ్రామాలలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీలు వేసిన సందర్భంగా చంద్రారెడ్డి పాల్గొని మాట్లాడుతూ కేంద్ర బిజెపి ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, రైతు, వ్యవసాయ కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను వ్యతిరేకిస్తూ సిఐటియు తో పాటు జాతీయ కార్మిక సంఘాలు సంయుక్త కిసాన్ మోర్చా ఉద్యోగ ఫెడరేషన్లు రాష్ట్ర కార్మిక సంఘాలు ఫిబ్రవరి 12న దేశవ్యాప్తం సమ్మె నిర్వహించాలని ఇచ్చిన పిలుపులో భాగంగా మండల కేంద్రమైన రాజపేట లో సమ్మె ప్రదర్శన, సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. మండలంలోని గ్రామపంచాయతీ, అంగన్వాడీ, ఆశ, మధ్యాహ్నం భోజనం, వివోఏ, ఫీల్డ్ అసిస్టెంట్లు, స్కావెంజర్స్, మిషన్ భగీరథ, భవన నిర్మాణం,



ట్రాన్స్పోర్ట్ డ్రైవర్స్, హమాలీలు పెద్ద ఎత్తున పాల్గొనాలని తెలిపారు.

ఇప్పటికే మండలంలో ఉన్న 23 గ్రామ పంచాయతీలలో సిఐటియు గ్రామ సమన్వయ కమిటీలు వేశామని, అన్ని గ్రామాల సమన్వయ కమిటీలు గ్రామంలోని కార్మికులందరూ పాల్గొనేటట్లు బాధ్యత తీసుకొని ఫిబ్రవరి 12న రాజపేటకు చేరుకోవాలని అన్నారు. లేబర్ కోడ్స్, విబి జి రామ్ జి చట్టం, జాతీయ విత్తన విద్యుత్ సవరణ బిల్లులు అమలులోకి వస్తే మండలంలో పనిచేస్తున్న పరిశ్రమల కార్మికులకు రానున్న కాలంలో ఇప్పటి వరకు పొందుతున్న హక్కులు, సౌకర్యాలు లేకుండా పోతాయని అన్నారు. యాజమాన్యాలు తన ఇష్టానుసారంగా కార్మికుల చేత పనిచేయుచుకుంటారని, కార్మికులపై మరింత నిర్బంధం పెరుగుతుందని, ప్రశ్నించిన వారికి నోటీసులు ఇచ్చి ఉద్యోగం నుంచి తీసేస్తారని అందుకే కార్మికులు యూనియన్ల కతీతంగా, ప్రాంతాలకతీతంగా ఐక్యంగా పోరాటాలు నిర్వహించాల్సి ఉంటుందని అన్నారు. ఈ ప్రభావం స్కీం వర్కర్స్, గ్రామపంచాయతీ కార్మికుల పైన పడనున్నదని అన్నారు. భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సంక్షేమ బోర్డును నిర్వీర్యం చేస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యురాలు, అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్షురాలు బూరుగు స్వప్న, గ్రామ పంచాయతీ యూనియన్ మండల అధ్యక్షులు మొర్రి యాకయ్య, బీడీ సంఘం నాయకురాలు బీమనపల్లి విజయలక్ష్మి, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సగ్గు ఆంజనేయులు, వివోఏ ల సంఘం నాయకురాలు ఎర్రగోగుల అంజలి, ఆశ యూనియన్ నాయకురాలు బండి బాలమణి, గ్రామపంచాయతీ యూనియన్ నాయకులు కుడుదుల నాగరాజు, మధ్యాహ్న భోజనం యూనియన్ నాయకులు బచ్చల లక్ష్మి, ఫీల్డ్ అసిస్టెంట్స్ యూనియన్ నాయకురాలు జెన్నె రజిత, స్కావెంజర్స్ నాయకులు గడ్డం దయాకర్, నెమిల, బూరుగుపల్లి, కుర్రారం, జాల, రాజపేట గ్రామాల గ్రామ సమన్వయ కమిటీ కన్వీనర్లు మోత్కుపల్లి శోభారాణి, సుంకోజు మహేశ్వరి, ఊటుకూరు రవీందర్, బొడ్డు స్వప్న, రాపాక భాగ్యలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి అమ్మవారికి పూజలు చిన్నారులకు అక్షరాభ్యాసం

**రాజాపేట, జనవరి 23 ప్రభాతవార్త**

రాజపేట మండల కేంద్రంలోని శ్రీ రామకృష్ణ సాయి మందిరంలో శుక్రవారం పలు విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. ఆలయ వార్షికోత్సవం సందర్భంగా శ్రీ సీతారామచంద్రస్వామి వార్ల శాంతి కళ్యాణ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద శర్మ కళ్యాణ తంతును నిర్వహించగా లోక పాండురంగం దేవిక, బెజుగం నాగభూషణం రితిక, బెజుగం శ్రీనివాసులు రాజేశ్వరి, ఇమ్మడి శ్రీనివాసులు శ్రీదేవి, బిర్రు శ్రీనివాసులు భాగ్యలక్ష్మి పుణ్య దంపతులు కళ్యాణ మహోత్సవంలో పాల్గొన్నారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనగా అతి ముఖ్య ఘట్టాలైన జన్యోపవేతం, కన్యాదానం, మంగళ సూత్రధారణ, తలంబ్రాలు, మంగళ హారతి వడి బియ్యం సమర్పణ సందర్భంలో భక్తులు జయ జయ ద్వానాలు చేశారు. శ్రీ సీతారామచంద్రస్వామివారిలా కళ్యాణం లో పాల్గొన్న చూసిన విన్న కలిగే పుణ్యఫలాలను ఆలయ అర్చకులు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ వివరించారు అనంతరం తీర్థ ప్రసాద వితరణ వేద ఆశీర్వచనం కార్యక్రమాలు జరిగాయి. అంతకుముందు మహా పూర్ణాహుతి, కలషోద్వాసన కార్యక్రమాలు నిర్వహించారు. ఆలయ శాశ్వత గౌరవ అధ్యక్షులు నంగునూరు చంద్రశేఖర్ ఆధ్వర్యంలో ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కార్యక్రమాన్ని నిర్వహించారు. అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని రఘునాథపురం గ్రామానికి చెందిన లోక పాండురంగం దేవిక పుణ్య దంపతులు నిర్వహించగా వారిని ఆలయ పక్షాన ప్రత్యేకంగా సన్మానించి కృతజ్ఞతలు చెప్పారు. వసంత పంచమి పురస్కరించుకొని శ్రీ సరస్వతి అమ్మవారికి బెజగం నాగభూషణం రితికా దంపతులు ప్రత్యేక పూజలు చేశారు. రాజపేట పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు మాజీ ఉపసర్పంచి బెజగం రాజేశ్వర్ పిల్లలకి నోటు పుస్తకాలు, పలకలు, పెన్సిల్, పెన్నులను అందజేశారు. ఆలయ అర్చక స్వాములు చలివేదుల వెంకట రామకృష్ణ ప్రసాద్ శర్మ చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమాన్ని చేపట్టి ప్రత్యేకంగా ఆశీర్వదించారు సరస్వతి కటాక్షం మెండుగా ఉండాలని చిన్నారులను దీవించారు. ఆలయానికి శాశ్వత బియ్యం దాత శ్రీ పుల్లూరు అనంతలక్ష్మి ఫౌండేషన్ చైర్మన్ ఎస్ వి బిల్డర్స్ డెవలపర్స్ ఎండి పుల్లూరు ఉపేందర్ సూర్య కళ దంపతులు సహాయ సహకారాలు అందించగా వారికి ఆలయ ట్రస్ట్ అభివృద్ధి సేవా కమిటీ సభ్యులు కృతజ్ఞతలు చెప్పారు. శ్రీమన్నారాయణ భక్త బృందం విష్ణు సహస్ర పారాయణం చేశారు.

## చేనేత కార్మికులకు పెద్దపీట

**ఆలేరు, జనవరి 23, ప్రభాతవార్త:**

రేవంత్ రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వం నేతన్న చేనేత కార్మికులకు పెద్దపీట వేస్తోందని రాష్ట్ర ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. శుక్రవారం పట్టణంలో చేనేత జౌళి శాఖ ఆధ్వర్యం లో నిర్వహించిన రుణమాఫీ పథకం చెక్కుల పంపిణీ చేసి మాట్లాడారు. రాష్ట్రవ్యాప్తంగా చేనేత కళాకారులకు రూ.33 కోట్ల మేర రుణమాఫీ జరిగిందని తెలిపారు. ఆలేరు పట్టణానికి సంబంధించి రూ.2 కోట్లకు పైగా, 164 మంది చేనేత కార్మికులకు రుణమాఫీ



అమలైందన్నారు. గత ప్రభుత్వ హయాంలో 2021 నుంచి 2024 వరకు చేనేత రుణమాఫీ జరగలేదని పేర్కొన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత చేనేత కళాకారుల రుణమాఫీకి చేసిన ఘనత ఈ ప్రభుత్వానిదేనని అన్నారు. అలాగే ఆలేరు మండలంలో చేనేత కార్మికులకు గతంలో 50 ఇందిరమ్మ ఇళ్లు అందించామని, రానున్న రోజుల్లో ఇల్లు లేని చేనేత కళాకారులకు మరింత ప్రాధాన్యం ఇస్తానని హామీ ఇచ్చారు. ఆలేరు మున్సిపాలిటీ పరిధిలోని 12 వార్డుల్లో కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థులను అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ప్రజలను కోరారు..ఈ కార్యక్రమం లో రాష్ట్ర మహిళా కార్పొరేషన్ చైర్మన్ బండ్రు శోభరాణి, టీపీసీసీ ప్రధానకార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, జిల్లా మహిళా అధ్యక్షులు నీలం పద్మ, చింతకింది మురళి, రామానుజం, చిక్క శ్రవణ్, గుప్త శమంతకా రెడ్డి, పట్టణ అధ్యక్షులు ఎం ఏ ఏజాజ్, బీదని భాస్కర్, చింతకింది సిద్దులు, తదితరులు పాల్గొన్నారు.

## నేటి బాలబాలికలే రేపటి పౌరులు.

**. ఆలేరు, జనవరి 23, ప్రభాతవార్త :**

నేటి బాలబాలికలను రేపటి ఉత్తమ పౌరులుగా తీర్చిదిద్దాల్సిన బాధ్యత సమాజంపై ఉందని ఆలేరు మున్సిపాలిటీ 6వ వార్డు బహదూర్పేట బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి రాయపురం శ్రీనివాస్ అన్నారు. చదువుల తల్లి సరస్వతి దేవి పూజా దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఆలేరు మున్సిపాలిటీ ఆరో వార్డు బహదూర్పేటలోని అంగన్వాడీ కేంద్రంలో చిన్నారులకు పలకలు, బలపాలు, పుస్తకాలు మరియు అరటి పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, బాలబాలికలే దేశ భవిష్యత్తు అని, విద్యతోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. చిన్న వయస్సు నుంచే మంచి విలువలు, విద్య అలవడితే మంచి పౌరులుగా ఎదుగుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్లె మహేష్, అంకిరెడ్డి కృష్ణ, దొంతుల రాము, రాయపురం అంజయ్య, దొంతుల ఎల్లేష్, రాయపురం శేఖర్, రాయపురం సుధాకర్, ఖమ్మంపల్లి జహంగీర్, రాయపురం భాస్కర్ తదితరులు పాల్గొన్నా




## సుభాష్ చంద్రబోస్ జయంతి వేడుకలు



**రాజాపేట జనవరి 23 ప్రభాతవార్త**

సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రాజాపేటలో శుక్రవారం మాజీ ఎంపిటిసి దాచేపల్లి రాజు ఘనంగా నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా స్థానిక సర్పంచ్ కోయ మధు పాల్గొని మాట్లాడుతు బోస్ అహింస మార్గంలో కాకుండా పోరాటం ద్వారా స్వాతంత్రం సాధించవచ్చు అని విశ్వాసంతో ఆజాద్ హిందు పౌస్ ప్రారంభించి యువతి యువకులకు శిక్షణ ఇచ్చి,నాకు రక్తాన్ని ఇవ్వండి దేశానికి స్వాతంత్రం ఇస్తాను అని నినాదం ఇవ్వడం జరిగిందని, జననం తప్ప మరణించిన రోజు తెలియని ఏకైక వ్యక్తి బోస్ అని గుర్తు చేస్తూ ఆశయాలను సాధిద్దామని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సరస్వతి కళాశాల ప్రిన్సిపాల్ సోమసాని సురేందర్, దాచేపల్లి శ్రీనివాస్,బెడిద కృష్ణ, సట్టు రవిందర్, పంచాయితి కార్యదర్శి సాయిలు,సాధన బోయిన శెంకర్,బూర్గు శేకర్ రెడ్డి, గుర్రం శ్రవణ్, మెందు భగవాన్ రెడ్డి, సకినాల చిరంజీవి, ఐరేణి శ్రీధర్, ఐరేణి పరుశరామ్, దిడ్డి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

## గీత కార్మికునికి గాయాలు

**రాజాపేట జనవరి 23 ప్రభాతవార్త**



రాజాపేట మండలం బేగంపేట గ్రామానికి చెందిన తులసి అశోక్ గౌడ్ ప్రమాదవశాత్తు తాటిచెట్టు పైనుండి జారిపడి గాయాలపాలయ్యాడు. ఎప్పటిలాగే కల్లు గీసేందుకు చెట్టు ఎక్కుతున్న క్రమంలో కాలుజారి కింద పడిపోవడంతో తీవ్ర గాయాల పాలైన అశోక్ గౌడ్ ను చికిత్స నిమిత్తం హైదరాబాద్ సుప్రజా హాస్పిటల్ కు తరలించారు.

## అంగన్వాడీ కేంద్రాలను ఆకస్మికంగా తనిఖీ

**రాజాపేట జనవరి 23 ప్రభాతవార్త**

రాజాపేట మండల కేంద్రంలోని అంగన్వాడి కేంద్రం 1, 3 కేంద్రాలను యాదాద్రి జిల్లా ఐసిడిఎస్ పిడి నరసింహ రావు శుక్రవారం ఆకస్మికంగాతనిఖీ చేసారు. అంగన్వాడీ కేంద్రంకు . వచ్చే పిల్లల హాజరు తనిఖీ చేశారు . అంగన్వాడీ కేంద్రంలో ఉన్న పిల్లలయొక్కబరువు చూసి వారి కొలతలను తనిఖీ చేసి అంగన్వాడి కేంద్రం ద్వారా అందించే సేవలని గర్భిణీలకు, బాలింతలకు, జీరో నుండి ఆరు సంవత్సరాల పిల్లలకి అందుతున్న సేవలను అడిగి తెలుసుకుని సంతోషం వ్యక్తం చేశారు. అంగన్వాడీ టీచర్లను ప్రత్యేకంగా అభినందించారు. ప్రతి నెలకు అంగన్వాడి కేంద్రానికి వచ్చే సరుకుల నాణ్యతను కూడ అడిగి తెలుసుకున్నారు. గర్భిణీ బాలింతలకు పిల్లలకు మెరుగైన సేవలను అందించాలని అంగన్వాడీ టీచర్ భాగ్యలక్ష్మి భారతికి సూచనలు ఇచ్చి సంతృప్తి వ్యక్తం చేసారు. అభినందించారు. కేంద్రాల నిర్వహణ పట్ల సంతోష పడ్డారు. ఐ సి డి ఎస్ జిల్లా అధికారి వెంట ఐసిడిఎస్ సిడిపిఒ రేకుల స్వరాజ్యం, సూపర్వైజర్ జంగమ్మ అంగన్వాడీ టీచర్లు భాగ్యలక్ష్మి భారతి ఉన్నారు. రఘునాథపురం అంగన్వాడీ కేంద్రాలను కూడా పిడి తనిఖీ చేసి సంతృప్తి వ్యక్తం చేశారు.

## వృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది?

**రాజాపేట జనవరి 23 ప్రభాతవార్త**

విద్యార్థులకు టాస్కా ఆధ్వర్యంలో రాజపేట ఉన్నత పాఠశాలలో శుక్రవారం వ్యాసరచన పోటీలు నిర్వహించారు. వృద్ధుల పోషణ బాధ్యత ఎవరిది అనే అంశంపై నిర్వహించిన పోటీలకు స్కూల్ అసిస్టెంట్ తెలుగు ఉపాధ్యాయురాలు రాజేశ్వరి పరిశీలన చేశారు.

## సీతారాంపురంలో గర్భిణీలకు ఆరోగ్య అవగాహన, టిబి నిర్ధారణ శిబిరం

*జాజిరెడ్డిగూడెం, జనవరి 23 (ప్రభాత వార్త):*
అర్వపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని సీతారాంపురం గ్రామంలో గర్భిణీ స్త్రీలకు సహజ కాన్పు ద్వారా కలిగే ప్రయోజనాలు, ఆపరేషన్ ద్వారా కలిగే అనర్థాలపై అవగాహన కల్పించే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సామాజిక ఆరోగ్య అధికారి మాలోతు బిచ్చు నాయక్



గర్భిణీలకు అవసరమైన సూచనలు అందించారు. అనంతరం ఆక్టివ్ కేస్ ఫైండింగ్ (ఎసిఎఫ్ )కార్యక్రమంలో భాగంగా క్షయ (టిబి) నిర్ధారణ శిబిరాన్ని ఏర్పాటు చేసి 10 మందికి పరీక్షలు నిర్వహించారు. టిబి లక్షణాలు ఉన్నవారు సకాలంలో పరీక్షలు చేయించుకుంటే వ్యాధి పూర్తిగా నయం అవుతుందని ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డా. బి. నాగేష్ తెలిపారు. 2027 నాటికి క్షయ రహిత భారతదేశం లక్ష్యంగా ప్రతి ఒక్కరూ సహకరించాలని కోరారు. మధుమేహ వ్యాధిగ్రస్తులు ప్రభుత్వ ఆసుపత్రుల్లో అందించే మందులను వినియోగించి వ్యాధిని నియంత్రణలో ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ బిచ్చు నాయక్, హెల్త్ సూపర్వైజర్ లలిత, టిబి నోడల్ పర్సన్ కుంభం వీరయ్య, హెల్త్ అసిస్టెంట్ గిరిజ, ఆశ కార్యకర్తలు రామతారా, గ్రామస్తులు పాల్గొన్నారు.

## జెడ్‌పీహెచ్ఎస్ కొమ్మాలలో ఘనంగా నేతాజీ జయంతి వేడుకలు

**నాకు రక్తం ఇవ్వండి, మీకు స్వాతంత్రం ఇస్తాను" - బోస్**

*జాజిరెడ్డిగూడెం, జనవరి 23 (ప్రభాత వార్త):*
ఆజాద్ హింద్ ఫౌజ్ వ్యవస్థాపకులు, మహోన్నత స్వాతంత్ర్య




సమరయోధుడు నేతాజీ సుభాష్ చంద్ర బోస్ జయంతిని పురస్కరించుకుని జెడ్‌పీహెచ్ఎస్ కొమ్మాల పాఠశాలలో గురువారం ఘనంగా జయంతి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు బండారు శేఖర్ నేతాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, నేతాజీ చేసిన త్యాగాలు, దేశ స్వాతంత్రం కోసం చూపిన పోరాట స్ఫూర్తి నేటి విద్యార్థులకు ఆదర్శమని పేర్కొన్నారు. చిన్నతనం నుంచే విద్యార్థుల్లో దేశభక్తి, క్రమశిక్షణ, నైతిక విలువలు పెంపొందించుకోవడం ఎంతో అవసరమని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సంధ్యారాణి, హరీష్, మాధవి, లింగయ్య తదితరులు పాల్గొనగా, అనంతరం అన్ని తరగతుల విద్యార్థులు నేతాజీ చిత్రపటానికి పూలు సమర్పించి ఘన నివాళులు అర్పించారు.

## వసంత పంచమి సందర్భంగా అంగన్వాడీలో అక్షరాభ్యాసం

*జాజిరెడ్డిగూడెం, జనవరి 23 (ప్రభాత వార్త):*
జాజిరెడ్డిగూడెం మండలం రామన్నగూడెం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా గ్రామ సర్పంచ్ కర్నాటి వెంకన్న బాలబాలికలకు అక్షరాభ్యాసం చేయించారు. ఈ సందర్భంగా చిన్నారుల్లో విద్యపై ఆసక్తి పెంపొందించాలనే ఉద్దేశంతో పలకలను పంపిణీ చేశారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు నీరజ, అంగన్వాడీ టీచర్ పుష్పలత, వార్డు సభ్యులు తవిటి సైదులు, ముడావత్ తనేష్, స్రవంతి తదితరులు పాల్గొని పిల్లలను ప్రోత్సహించారు.



## తహసీల్దార్ కార్యాలయంలో జాతీయ ఓటర్ల దినోత్సవ ప్రతిజ్ఞ

*జ్జాజిరెడ్డిగూడెం, జనవరి 23 (ప్రభాత వార్త):*
జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని జాజిరెడ్డిగూడెం మండల తహసీల్దార్ కార్యాలయంలో గురువారం ఓటర్ల ప్రతిజ్ఞ కార్యక్రమం



నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రజాస్వామ్య విలువలను కాపాడుతూ, స్వేచ్ఛాయుతంగా మరియు నిష్పక్షపాతంగా ఓటు హక్కును వినియోగించుకోవాలని ప్రతిజ్ఞ చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థ బలోపేతానికి ప్రతి ఓటరు తన బాధ్యతను గుర్తించి ఓటు హక్కును వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీకాంత్, ఆర్ఐ వెంకటరెడ్డి, ప్రసన్న, శ్రీనివాస్‌తో పాటు ప్రజలు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## రాష్ట్ర ప్రభుత్వంయాసంగి పంటకురైతు భరోస ఇవ్వరా

*తుంగతుర్తి. జనవరి 23. ప్రభాత వా*
రైతులకు యాసంగి పంటకు రైతు భరోసా ఇవ్వరా అని టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు తాటికొండ సీతయ్య అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో విలేకరులతో మాట్లాడుతూఅధికారం కోసం రైతులకు ఎకరాకు 15వేల రూపాయలు రైతుభరోసా ఇస్తామని కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందని అన్నారు. ప్రభుత్వం ఇప్పటికే రెండు పంట సీజన్ లో ఎగొట్టి న ప్రభుత్వం ఈ యాసంగి పంటకైనా ఇస్తదేమో అని ఎదురుచూసిన రైతాంగానికి నిరాశే మిగిలిందనీ అన్నారు. యాసంగి నాట్లన్ని పూర్తి అయినాయని అన్నారు.ప్రకటన లకు మాత్రమే పరిమిత మైన ప్రభుత్వం ఆచరణలో విఫలం చెందడం వలన రైతాంగానికి వ్యవసాయం భారంగా మారిందనీ అన్నారు. వడ్డీ వ్యాపారుల వద్ద అప్పుల చేయాల్సి న పరిస్థితి దాపురించిందనీ,సకాలంలో పంటకు కావాల్సి న యూరియా సరఫరా చేయలేదనీ అన్నారు. కాలువల్లో నీరు సరిగా ఇవ్వకపోవడం, విద్యుత్ సరఫరా లో అంతరాయం వల్ల ట్రాన్స్ఫర్మ ర్ కాలి పోవడం.లాంటి సమస్యలతో రైతులు సతమోతున్నా పరిస్థితి లో గత ముఖ్య మంత్రి కెసిఆర్ ను తల్చుకుంటున్న పరిస్థితి కనపడుతుందనీ అన్నారు.రైతుబీమా పూర్తిగా రద్దాయినట్లుగా అనధికారికంగా తెలుస్తుందనీ అలాగే నిరుద్యోగులకు ఉద్యోగాల్లో మోసం, నిరుద్యోగ భృతి, రాజీవ్ యువ వికాసం,వ్యవసాయ కూలీలకు, ఇందిరమ్మ ఆత్మీయ భరోసా, మహిళలకు 2500, తులం బంగారం, వృద్ధాప్య పెన్షన్ 4000,వికలాంగుల పెన్షన్ 6000 మొదలగు హామీలన్నీ నీటి మూటలైనాయని అన్నారు. ఇలాంటి ప్రభుత్వానికి సరియైన బుద్ధి చెప్పడానికి ప్రజలు సంసిద్ధంగా ఉన్న పరిస్థితిని గమనించిన కాంగ్రెస్ ప్రభుత్వపెద్దలు ప్రతి పక్ష నాయకులు హరీష్ రావు, కేటీఆర్, జగదీష్ రెడ్డి మొదలగు వారి పై అక్రమ కేసులు పెడుతూ సిట్ విచారణ పేరుతో కాలం గడుపుతుందని అన్నారు.ఈ సమావేశం లో మాజీ సర్పంచ్ యాకునాయక్. నల్లబెల్లి వెంకన్న లతిబ్. వెంకన్న పాల్గొన్నారు.






## క్రీడలతోనే విద్యార్థుల్లోని ప్రతిభ వెలుగులోకి వస్తుంది.

*తుంగతుర్తి. జనవరి 23. ప్రభాత వా*
క్రీడలు విద్యార్థుల్లో దాగి ఉన్న నైపుణ్యాలను వెలికితీస్తాయని ఏఐసీసీ సభ్యులు రామ్ రెడ్డి సర్వోత్తమ్ రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని మేరీ




మదర్ ఆఫ్ హోప్ ఇంగ్లీష్ మీడియం స్కూల్లో శుక్రవారం నిర్వహించిన స్పోర్ట్స్ మీట్ కు ముఖ్య అతిథులుగా హాజరై విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ క్రీడల ద్వారా శారీరక దృఢత్వంతో పాటు మానసిక ఉత్సాహం, క్రమశిక్షణ, నాయకత్వ లక్షణాలు పెంపొందుతాయని తెలిపారు.చదువుతో పాటు క్రీడలకు సమాన ప్రాధాన్యం ఇవ్వాలని సూచించారు. గెలుపు–ఓటములను సమానంగా స్వీకరించే మనస్తత్వం క్రీడల వల్లనే అలవడుతుందని అన్నారు. ప్రతిభావంతులైన క్రీడాకారులను గుర్తించి ప్రోత్సహించేందుకు ఎల్లప్పుడూ ముందుంటాననీ భరోసా ఇచ్చారు. అనంతరం ఇటీవల జరిగిన మండల స్థాయి మరియు జిల్లాస్థాయిలో నిర్వహించిన క్రీడా పోటీల్లో ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు సీల్డ్ మరియు మెమోరడం ఇచ్చి శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు ఉపాధ్యాయులు, కాంగ్రెస్ పార్టీ యువజన సంఘాల నాయకులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాన్ని హరిత వనంగా తీర్చిదిద్దడమే లక్ష్యం

*తుంగతుర్తి . జనవరి 23. ప్రభాతవా*
గ్రామాన్ని పచ్చని హరిత వనంగా తీర్చిదిద్దడమే లక్ష్యంగా ముందుకెళ్తామని సర్పంచ్ కుంచాల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండల పరిధిలోని అన్నారం గ్రామంలో ఉపాధి హామీ పథకం కింద చేపట్టిన వివిధ అభివృద్ధి పనులతో పాటు, నర్సరీ పనులను ప్రారంభించి మాట్లాడుతూ గ్రామీణ ఉపాధి అవకాశాలు పెంపొందించడం, పర్యావరణ పరిరక్షణతో పాటు గ్రామాభివృద్ధి లక్ష్యంగా పనులు చేపట్టినట్లు తెలిపారు.ఉపాధి హామీ పథకం ద్వారా గ్రామంలో అర్హులైన వారికి పని కల్పించడంతో పాటు గ్రామానికి అవసరమైన అభివృద్ధి పనులను దశలవారీగా చేపడుతామని పేర్కొన్నారు. అలాగే గ్రామంలో అవసరమైన మొక్కలను స్థానికంగానే పెంచే ఉద్దేశంతో నర్సరీ ఏర్పాటు చేయడం వల్ల హరితాభివృద్ధికి బలమైన పునాది పడుతుందని అన్నారు.ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి దుండి రమేష్, ఉపసర్పంచ్ వెలిశాల సరిత వార్డు సభ్యులు కదారి సుకన్య, మరికంటి జానకమ్మ,ఫీల్డ్ అసిస్టెంట్ మోతే చంద్రకళ, గ్రామపంచాయతీ సిబ్బంది ఉపాధి కూలీలు పాల్గొన్నారు.



# ఎస్ ఐ సురేష్ రెడ్డిని సస్పెండ్ చేసేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదు

**చిలుకూరు, ,ప్రభాతవార్త**

:కర్ల రాజేష్ మృతికి బాధ్యులైన ఎస్సై సురేష్ రెడ్డి, డి. ఎస్. పి శ్రీధర్ రెడ్డి, ఎస్పీ నరసింహులు పై చట్టపర్యమైన చర్యలు తీసుకునేంతవరకు ఎమ్మార్పీఎస్ ఉద్యమం ఆగదని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో జరిగిన సంతాప ర్యాలీ సభలో ఆయన మాట్లాడారు. దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కారకులైన పోలీసులపై మరియు ఇతర శాఖల అధికారులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కోదాడలో రాజేష్కు జరిగిన సంఘటన



తెలుగు రాష్ట్రాలలో మరెక్కడ జరగకూడదు అన్నారు. ఎస్సై సురేష్ రెడ్డిని మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి దంపతులు కాపాడే ప్రయత్నం చేస్తున్నారని విమర్శించారు. పోలీసులకు డాక్టర్లు సపోర్టు చేస్తున్నారన్నారు. వివిధ పార్టీలకు చెందిన రెడ్డి నాయకులు కర్ల రాజేష్ కుటుంబాన్ని పరామర్శించలేదన్నారు. మీడియాపై మొదటి నుండి మాకు గౌరవం ఉందని కర్ల రాజేష్ కుటుంబానికి న్యాయం జరిగేంత వరకు మా పోరాటం ఆగదన్నారు, ఈ ఉద్యమంలో మాదిగలంతా భాగస్వాములు కావాలని కోరారు. ఎం ఎస్ పి రాష్ట్ర నాయకులు వడ్డేపల్లి కోటేష్ అధ్యక్షతన జరిగిన ఈ సంతాప సభలో ఎమ్మార్పీఎస్ నాయకులు ఏపూరి రాజు, సిద్దిల శ్రీను, మల్లె పంగు, సూరిబాబు, కాంపాటి రంజిత్ కుమార్, అమరారపు శ్రీనివాస్, మేరిగా ఉపేందర్, మండల,జిల్లా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేను చేసిన అభివృద్ధి పనులు తప్ప రాజగోపాల్ రెడ్డి చేసింది శూన్యం

**చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త**

మునుగోడు నియోజకవర్గంలో తాను ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో చేసిన అభివృద్ధి పనులు తప్ప కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి ఎమ్మెల్యే అయ్యాక చేసిన అభివృద్ధి పనులు శూన్యమని మునుగోడు మాజీ ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి తెలిపారు. చౌటుప్పల్ మున్సిపాలిటీ అభివృద్ధికి రూ. 200 కోట్ల నిధులు తెచ్చానని ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి చెప్పడం అవాస్తవమన్నారు. తన పాలనా కాలంలోనే ఈ ప్రాంతానికి అధిక నిధులు తెచ్చినట్లు ఆయన తెలిపారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిధులు తేకపోయినా తెచ్చినట్లుగా తానే తెచ్చినట్లు గొప్పలు చెప్పుకుంటున్నారన్నారు. ఒకవేళ ఆయన నిధులు తీసుకొచ్చినది వాస్తవమే అయితే నిధుల జీఓ కాపీలను చూపించాలన్నారు. ఈ నిధులపై బహిరంగ చర్చకు తాను సిద్ధమని కూసుకుంట్ల సవాల్ విసిరారు. గురువారం చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో అసంపూర్తిగా నిలిచిన వంద పడకల దావఖాన, ఇంటిగ్రేటెడ్ మార్కెట్ పనులను కూసుకుంట్ల ప్రభాకర్రెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చాక ప్రజలకు వివిధ పథకాల కింద ఇస్తామని చెప్పి ఇవ్వకుండా మోసం చేసిన బాకీలకు సంబంధించిన బాకీ కార్డుల వాల్ పోస్టర్లను కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభాకర్ రెడ్డి మాట్లాడారు. వంద పడకల ఆస్పత్రి, ఇంటిగ్రేటెడ్ మార్కెట్



నిర్మాణాలు తాను ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు జరిగిన పనులే ఉన్నాయని తెలిపారు. ప్రస్తుత ఎమ్మెల్యే ఇంతవరకు వాటి వైపు కూడా చూడడం లేదన్నారు. తన హయాంలోనే సీసీ రోడ్లు, డ్రైనేజీలు, వాటర్ ట్యాంకులు, స్మశాన వాటికలకు నిధులు తీసుకొచ్చినట్లు తెలిపారు. అయినా వాటి పనులు కొన్ని ఇంకా పూర్తి కాలేదని అగ్రహం వ్యక్తం చేశారు. అంతేకాకుండా లక్కారం లోడ్డికుంటకు మూసి జలాలను తరలిస్తానని గెలవగానే మాట ఇచ్చి తప్పాదన్నారు. రైతులు డబ్బులు వేసుకుని, దివిస్ పరిశ్రమ పైసలిస్తేనే ఎమ్మెల్యే పనులు ప్రారంభించడానికి ముందుకొచ్చారని ఆయన స్పష్టం చేశారు. ఇన్ని రోజులు ఆ పనులు ఎందుకు చేయలేదని ఆయన ప్రశ్నించారు. ఫ్లై ఓవర్ పనులు ఆలస్యం అవ్వడంతో చిరు వ్యాపారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. దుమ్ము, దూలికి వ్యాపారాలు నడుపుకునే పరిస్థితి లేదన్నారు. ఈ మున్సిపాలిటీ మంచినీటి కోసం అమృత్ పథకంలో భాగంగా రూ.25 కోట్ల నిధులు తన హయాంలో తెచ్చిన ట్యాంకుల నిర్మాణం పూర్తి కాలేదు అన్నారు. అంతేగాకుండా బెల్ట్ దుకాణాల బంద్ మాటలకే పరిమితమైందన్నారు. రాష్ట్రంలో



ఒకలా ఎక్సైజ్ పాలసీ ఉంటే మునుగోడులో ఇంకోలా ఉంటుందా అని కూసుకుంట్ల ప్రశ్నించారు. రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో ప్రజలను నమ్మించి మోసం చేసిన కాంగ్రెస్ కు గుణపాఠం చెప్పాలని, బీఆర్ఎస్ అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని మాజీ ఎమ్మెల్యే ప్రభాకర్ రెడ్డి కోరారు. బీఆర్ఎస్ మున్సిపల్ కన్వీనర్ బొమ్మిరెడ్డి వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమాలలో సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి, బీఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు గిర్కటి నిరంజన్ గౌడ్, మాజీ జెడ్పిటిసి పెద్దిటి బుచ్చిరెడ్డి, మాజీ మార్కెట్ చైర్మన్ బొడ్డు శ్రీనివాస్ రెడ్డి, మాజీ గ్రంథాలయ చైర్మన్ ఊడుగు మల్లేశం గౌడ్, రైతుబంధు మండల మాజీ అధ్యక్షుడు కొత్త పర్వతాలు యాదవ్, రైతుబంధు జిల్లా మాజీ డైరెక్టర్ ముప్పిడి శ్రీనివాస్ గౌడ్, మాజీ సర్పంచ్ ఎం దయాకరాచారి, తాడూరి పరమేష్, సుర్కంటి రాంరెడ్డి, దేవరపల్లి గోవర్ధన్ రెడ్డి, తొర్పునూరి నరసింహ గౌడ్, అతార్ పాషా, కొయ్యడ శేఖర్, సుర్కంటి శంకర్ రెడ్డి, రమణగోని రఘు తదితరులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే రూల్స్ పై రాష్ట్ర ఆబ్కారి శాఖ సీరియస్...?

**చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త**

సంస్థాన్ నారాయణపురం మండలంలో వైన్ షాపుల బందుతో దిగివచ్చిన ఆప్కారి అధికారులు దగ్గరుండి ఓపెన్ చేయించిన యాదాద్రి భువనగిరి జిల్లా ఆప్కారి శాఖ టాస్కోఫ్ర్స్ అధికారులు టెండర్ నిబంధన ప్రకారమే నడిపించాలని వైన్స్ యజమానులకు అధికారుల సూచ నయాదాద్రి జిల్లా కలెక్టర్ కు వైన్స్ యజమానుల ఫిర్యాదు..!? సంస్థాన్ నారాయణపురం, జనవరి 23ప్రభాతవా ర్తమునుగోడు నియోజకవర్గం లో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి వైన్ షాపులకు పెడుతున్న నిబంధనలను రాష్ట్ర ఆప్కారి శాఖ అధికారులు సీరియస్ గా తీసుకున్నట్లుగా తెలుస్తుంది. గత రెండు రోజులుగా సంస్థాన్ నారాయణపురం మండలంలోని మూడు వైన్ షాపుల యజమానులు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి పెడుతున్న నిబంధనలకు నిరసనగా షాపులను బందు చేసిన విషయం తెలిసింది. వైన్ షాపులు బంద్ చేసిన తీరును ఆప్కారి శాఖ అధికారులు జిల్లా, రాష్ట్ర ఆప్కారి శాఖ దృష్టికి తీసుకు వెళ్లినట్లుగా తెలుస్తుంది. దీనికి స్పందించిన రాష్ట్ర అధికారులు షాపులను వెంటనే తెరిపించాలని, ప్రభుత్వా నిబంధనల ప్రకారమే నడిపించాలని యాదాద్రి భువనగిరి జిల్లా ఆప్కారి టాస్క్ ఫోర్స్ అధికారులకు సూచించినట్లు తెలుస్తుంది. దీనితో సోమవారంఉదయం టాస్క్ ఫోర్స్ జిల్లా అధికారు లు షాపులను ఉదయం 10 గంటలకు దగ్గరుండి ఓపెన్ చేయించారు. ప్రభుత్వ వైన్స్ టెండర్ నిబంధనల ప్రకారమే వైన్స్ షాపులను, సిట్టింగ్ రూములనునడిపించాలనియజమానులకు సూచించారు. ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచిస్తున్న నిబంధనల తో తమకు సంబంధం లేదని, ఆ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడాలని అధికారులు షాపు యజమానులకు వివరించినట్లుగా తెలుస్తుంది. షాపులను మాత్రం నిబంధనల ప్రకారమే వైన్ షాపులను సిట్టింగ్ రూములను నడిపించాలని యజమానులకు సూచించారు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి సూచిస్తున్న నిబంధనలతో తమకు సంబంధం లేదని ఆ విషయంలో ప్రభుత్వంతో మాట్లాడి అధికారులు షాపు యజమానులకు వివరించినట్లు తెలుస్తోంది షాపులను మాత్రం నిబంధన ప్రకారమే నడిపించాలని సూచించి వెళ్లారు .తాము షాపులను ఎమ్మెల్యే నిబంధనల ప్రకారం నిర్వహించలేమని వైన్స్



యజమానులు ఆప్కారి శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్కు వినతి పత్రాలు ద్వారా విన్నవించి నట్లుగా ప్రచారం జరుగుతుంది. అని ఎమ్మెల్యే సూచించే నిబంధనల ప్రకారం తమ షాపులను నడిపిస్తే తీవ్రంగా నష్టపోతామని, వైన్స్ యజమానులు ఆప్కారి శాఖ అధికారులకు జిల్లా కలెక్టర్కు వివరించినట్లు పలువురు వైన్స్ నిర్వాహకులు తెలిపారు. సంస్థాన్ నారాయణ పురం, చౌటుప్పల్ మండలాలు యాదాద్రి భువనగిరి పరిధిలో ఉండగా, నియోజకవర్గం లోని గట్టుప్పల్, మునుగోడు, చండూరు, మర్రిగూడెం, నాంపల్లి మండలాలు నల్గొండ జిల్లా ఆప్కారి శాఖ పరిధిలో ఉన్నాయి. ఎమ్మెల్యే సూచనలను నల్గొండ జిల్లా పరిధిలోని ఐదు మండలాల యజమానులు పాటిస్తున్నారు. అటు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి నిబంధనలు పాటిస్తే తాము నష్టపోతామని నిబంధన ప్రకారం టెండర్ వేసినందుకు తమకు పూర్తి రక్షణ ఆకర్షణ అధికారులు కల్పించాలని పలువురు యజమానులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు.




# నేతాజీ యువజన సమాఖ్య కృషి అభినందనీయం.



**సంస్థాన్ నారాయణపురం, జనవరి 23 ప్రభాతవా ర్త**

గ్రామంలో యువతను మేల్కొల్పాలని ఉద్దేశంతో నేతాజీ యువజన సమాఖ్య చేస్తున్న పనులు అభినందనీయమని తహసిల్దార్ పి.శ్రీనివాస్ రెడ్డి అభిప్రాయపడ్డారు. యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో నేతాజీ యువజన సమాఖ్య ఆధ్వర్యంలో కబడ్డీ పోటీలను రెండు రోజులు నిర్వహించారు. అందులో భాగంగా రెండవ రోజు నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా శుక్రవారం ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కబడ్డీ పోటీలలో విజయం సాధించిన వారికి బహుమతులు అందచేశారు. తహసిల్దార్ శ్రీనివాస్ రెడ్డి,ఎస్సై జగన్ లు హాజరయ్యారు. కబడ్డీ పోటీల్లో మొదటి విజేతగా ఫ్రెండ్స్ యూత్ రెండో విజేతగా శాలివాహన సంఘం జట్లు నిలిచాయి. ఏడు పదుల వయసు దాటిన ఒక యువజన సంఘాన్ని ఏర్పాటు చేసి నిరంతరం సామాజిక సేవా కార్యక్రమాల్లో పాల్గొనడం గొప్ప విషయమని అభిప్రాయపడ్డారు. యువత మద్యం గంజాయి మత్తులో పడకుండా క్రీడలు నిర్వహించి వాటినుండి దూరంగా ఉంచేలా ప్రయత్నం చేస్తున్నారని అన్నారు. యువత కూడా నేతాజీ యువజన సమాఖ్యను స్ఫూర్తిగా తీసుకొని భవిష్యత్తులో ఎన్నో సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించాలని వారు కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో నేతాజీ యువజన సమాఖ్య ప్రధాన సలహాదారు మాజీ సర్పంచ్ దేశిడి నరేందర్ రెడ్డి, అధ్యక్షుడు రుద్ర రాములు,ప్రధాన కార్యదర్శి పబ్బు మాధవులు, కట్ల పద్మాచారి, స్థానిక సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి, మాజీ ఎంపీపీ గుత్తా ఉమాదేవి,బచ్చనగోని గాలయ్య, ఉప సర్పంచ్ పల్లె మల్లారెడ్డి, రావర్తి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులను గెలిపించండి

**చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త**



రానున్న మున్సిపాలిటీ ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కురిమిద్దె శ్రీనివాస్ అన్నారు. ముఖ్య కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతూ కమ్యూనిస్ట్ లు ఎల్లప్పుడు ప్రజా సంక్షేమం కోసమే పాటుపడతారని,సమస్యల్ని గుర్తించి వాటి పరిష్కారం కోసం రాజీలేకుండ పోరాటం చేసేవాళ్ళు కమ్యూనిస్టులని అన్నారు.జిల్లాలోని అన్ని మున్సిపాలిటీల్లో సిపిఐకి బలమైన క్యాడర్ ఉందని,తద్వారా అన్నింట్లో పోటీ చేయడానికి నాయకత్వం సిద్ధమవుతుందని తెలిపారు.ఎన్నికల వేల అనేక ప్రలోభాలకు గురి చేసి ఓట్లు వేయించుకొని తర్వాత ప్రజాసమస్యల్ని విస్మరించే వాళ్ళకి తగిన గుణపాఠం చెప్పాలని, అనునిత్యం ప్రజల కోసం, ప్రజల గొంతుగా పనిచేసే కమ్యూనిస్టులను గెలిపించాలని కోరారు. ఈ సమావేశంలో పల్లె శేఖర్ రెడ్డి, పగిల్ల మోహన్ రెడ్డి, ఉడుత రామలింగం, కొండూరి వెంకటేష్, టంగుటూరు రాములు, రొండి నర్సింహా, బద్దుల సుధాకర్, దాసరి మనోహర్ పాల్గొన్నారు.

# చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల్లో సిపిఎం పోటీ

**చౌటుప్పల్, జనవరి 23 ప్రభాతవార్త**

చౌటుప్పల్ మున్సిపల్ ఎన్నికల బరిలో సిపిఎం అభ్యర్థులు ఉంటారని, నిరంతరం ప్రజా సమస్యలపై పోరాడుతున్న అభ్యర్థులని గెలిపించాలని, పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు. గురువారం పార్టీ కార్యాలయంలో బండారు నరసింహ అధ్యక్షతన జరిగినసమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల్లో కలిసి వచ్చే శక్తులతో కలుపుకుని ఎన్నికల బరిలో పోటీ చేస్తున్నట్లు తెలిపారు. మున్సిపాలిటీగా ఏర్పడిన నాటినుండి పట్టణ సమగ్ర అభివృద్ధి కోసం, నిరంతరం ఉద్యమాలు, పోరాటాలు, నిర్వహిస్తున్న సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని కోరారు. ఎన్నికల్లో స్వార్థ రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా ప్రజల సమస్యల మీద పోరాడే సిపిఎం అభ్యర్థులను గెలిపించాలని, ప్రజా సమస్యలు మీద ఎలాంటి అవగాహన లేని వారు డబ్బు, మద్యంతో, ప్రజలను మోసం చేయడా నికి వస్తున్న వారికి తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో గోశిక కరుణాకర్, ఎండి పాషా, అవ్వారి రామేశ్వరి, కార్యవర్గ సభ్యులు దండా అరుణ్ కుమార్, బత్తుల దాసు, ఉస్కా గు లా శ్రీనివాస్, ఆకుల ధర్మయ్య, గోపగోని లక్ష్మణ్, పాల్గొన్నారు,

## కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో వసంత పంచమి వేడుకలు

భూదాన్ పోచంపల్లి,జనవరి23,ప్రభాత వార్త:




పట్టణ కేంద్రంలోని కృష్ణవేణి టాలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో వసంత పంచమి సందర్భంగా నూతన విద్యార్థి విద్యార్థులకు ఉచిత సామూహిక అక్షరాభ్యాసం మరియు తల్లిదండ్రుల పాదపూజ కార్యక్రమం పదవ తరగతి విద్యార్థిని విద్యార్థుల చేత ఘనంగా నిర్వహించడం జరిగింది, ఈ కార్యక్రమానికి స్థానిక ఎస్సై భాస్కర్ రెడ్డి విచ్చేసి పదవ తరగతి విద్యార్థి విద్యార్థులకు ఎగ్జామ్ ప్యాడ్స్ ఇవ్వడం జరిగింది, ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వంగూరి పాండు, ప్రధానోపాధ్యాయులు విశ్వనాథం, డైరెక్టర్ స్వాతి, ఉపాధ్యాయులు పాపా,నవీన్, సంధ్యారాణి తదితరులు పాల్గొన్నారు.

## మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద అన్నదాన కార్యక్రమం

బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త:



మండలంలోని కొండమడుగు మెట్టు వద్ద గల శ్రీ మంగళ్ళ మైసమ్మ ఆలయం వద్ద వసంత పంచమి, సుర్వి కోటేశ్వరమ్మ జన్మదిన సందర్భంగా మాజీ సర్పంచ్ సుర్వి వేణు గౌడ్ అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక సభ్యులు ఏకాకుల భాస్కర్, మాజీ జెడ్పిటిసి భాష బోయిన పెంటయ్య, మాజీ వైస్ ఎంపీపీ వాకిటి గణేష్ రెడ్డి , దేవస్థాన కమిటీ చైర్మన్ గాండ్ల బాలరాజు, ఉప సర్పంచ్ అరిగె శ్రీధర్ ముదిరాజ్, వార్డు సభ్యులు మంద భాస్కర్, కడెం వెంకటేష్, పెంట బోయిన వేణు, బొడ్డు భాస్కర్, కడెం కిరణ్ ఎరుకల శ్రీనివాస్ గౌడ్, బత్తుల శ్రీనివాస్ గౌడ్, పంజాల ఆంజనేయులు గౌడ్, చెరుకు భాస్కర్ గౌడ్, మీసాల నరసింహ్మ, కడెం జంగయ్య, బొబ్బిలి ఆంజనేయులు, ఎండి అఫ్రోజ్, అరిగెపోచయ్య, తోట మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ ఫలితాలను సాధించాలి

: ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక అధికారి ఎల్. బీమ్ సింగ్

భూదాన్ పోచంపల్లి, జనవరి23, ప్రభాతవార్త:




ప్రభుత్వ పాఠశాలలో చదివే ప్రతి ఒక్క విద్యార్థిని విద్యార్థులు ఉత్తమ ఫలితాలను సాధించాలని ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక అధికారి ఎల్. బీమ్ సింగ్ అన్నారు, శుక్రవారం జూనియర్ కళాశాలలో నిర్వహించిన పేరెంట్స్ టీచర్స్ సమావేశం నిర్వహించడం జరిగింది, ఇట్టి కార్యక్రమంలో ఇంటర్మీడియట్ విద్యా మండలి ప్రత్యేక అధికారి ఎల్. బీమ్ సింగ్ మాట్లాడుతూ.... పరీక్షల ప్రాముఖ్యత, విద్యార్థుల సమర్థవంతంగా పరీక్షలకు సిద్ధమవ్వాల్సిన అంశాలపై తల్లిదండ్రులకు మరియు అధ్యాపకులకు విలువైన సూచనలను అందించారు, విద్యార్థుల భవిష్యత్తుకు పరీక్షలు ఎంత ముఖ్యమో ఆయన వివరించారు. తెలంగాణ ప్రభుత్వం కళాశాలలో విద్యాల అభివృద్ధికి అందిస్తున్న సౌకర్యం అయిన క్రీడా సామాగ్రి ప్రయోగశాల పరికరాల కోసం 50,000 విలువైన ల్యాబ్ మెటీరియల్ సల్ప మరమ్మకుల కోసం విడుదల చేసిన నిధులు ఆధునికత బోధన కోసం ఏర్పాటు చేసిన డిజిటల్ బోర్డుల అంశాలను విద్యార్థులకు తెలియజేశారు, ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ సురేష్ రెడ్డి, అధ్యాపకురాలు తులసి, సంతోష్ కుమార్,జ్యోతి ,సాయి వర్ధన్, రాజేశ్వరమ్మ ,శివ శంకర్ గౌడ్ ,వెంకట్ రెడ్డి, వెంకటేశం, రేణుకా దేవి ,స్వాతి ,శ్రీదేవి, జెవి రావు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ లింగ బసవేశ్వర స్వామి హుండీ లెక్కింపు

హుండీ ఆదాయం 9,68,661

బీబీనగర్, జనవరి 23 ప్రభాతవార్త: మండలంలోని



పడమటిసోమారం గ్రామంలో గల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ లింగ బసవేశ్వర స్వామి ఆలయ హుండీ లెక్కింపు దేవాదాయశాఖ అధికారుల ఆధ్వర్యంలో నిర్వహించారు. హుండీ ఆదాయం 9,68,661రూపాయల ఆదాయం వచ్చినట్లు ఆలయ ఈవో నరేందర్ రెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సందిగారి బస్వయ్య, మాజీ చైర్మన్ యర్రబోతు శ్రీనివాస్ రావు, ధర్మకర్తలు ఆలేటి బలరాం, నడికుడి వెంకటేష్, ఆలయ పూజారులు జేర్పుల రాంసింగ్, పుణ్య సింగ్, శేఖర్ పంతులు, సిబ్బంది వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## ఓటు మన జన్మ హక్కు ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలి

తహసీల్దార్ అంజిరెడ్డి



భువనగిరి రూరల్ జనవరి 23 ప్రభాతవార్త : 16వ జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో రాజ్యాంగ వ్యవస్థపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భువనగిరి తహసిల్దార్ అంజిరెడ్డి హాజరై మాట్లాడుతూ ప్రపంచంలో అత్యధికంగా140 కోట్ల జనాభా కలిగి మొదటి స్థానంలో ఉన్న భారతదేశం ఏ దేశంలో లేని విధంగా రాజ్యాంగం ద్వారా నిర్మితమై ఓటు హక్కు ద్వారా ప్రజలతో ఎన్నుకోబడిన గొప్ప వ్యవస్థ మనదే అని అన్నారు. ఓటు మన జన్మ హక్కు అని ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా విద్యార్థులు, ఓటర్లతో ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మిడి కరుణాకర్ రెడ్డి, రెవెన్యూ సిబ్బంది, కళాశాల సిబ్బంది, అధ్యాపకులు,విద్యార్థుల పాల్గొన్నారు.

## మాజీ మంత్రి జగదీష్ రెడ్డిని పరామర్శించిన బిఆర్ఎస్ నేతలు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :



స్వల్ప అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మాజీ మంత్రి, ఎమ్మెల్యే గుంటకండ్ల జగదీష్ రెడ్డి ని మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకొని, త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ పరామర్శ కార్యక్రమంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా మాజీ ఎమ్మెల్యేలు పైళ్ల శేఖర్ రెడ్డి, గాదరి కిషోర్, నల్లమోతు భాస్కర్ రావు, నోముల భగత్, రమావత్ రవీంద్ర కుమార్,నరసింహ రెడ్డి తో పాటు పలువురు బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## అక్రమ బాణాసంచా పట్టివేత

భూదాన్ పోచంపల్లి, జనవరి23, ప్రభాత వార్త: మున్సిపల్ కేంద్రంలోని స్థానిక ఎస్సై కంచర్ల భాస్కర్ రెడ్డి ఆధ్వర్యంలో జనరల్ స్టోర్ లో అక్రమంగా నిర్వహించిన లక్ష 50 వేల రూపాయల బాణాసంచాను పట్టుకోవడం జరిగింది, అక్రమంగా నిల్వ ఉంచిన వెంకటలక్ష్మి కిరాణం, రజిని స్టేషనరీ,శివరాం స్టేషనరీ, పాండురంగ స్టేషనరీ దుకాణాలపై కేసు నమోదు చేసినట్లుగా ఎస్సై భాస్కర్ రెడ్డి తెలియజేయడం జరిగింది.

## ఘనంగా పరీక్షా పే చర్చ-2026 ప్రశ్నోత్తర కార్యక్రమం

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త :

పరీక్షల సమయంలో విద్యార్థుల్లో ఏర్పడే మానసిక ఒత్తిడిని తగ్గించి, వారిలో సానుకూల దృక్పథాన్ని పెంపొందించడమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న "పరీక్షా పే చర్చ-2026 కార్యక్రమంలో భాగంగా భువనగిరి పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయంలో ప్రశ్నోత్తర పోటీలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ప్రముఖ విద్యావేత్త, పరిపాలనా సేవల శిక్షకులు రవి కుమార్ ప్రజాపతి హాజరయ్యారు. చిన్న వయసులో ఐస్‌క్రీం విక్రేతగా జీవితం ప్రారంభించి, రాష్ట్ర స్థాయి న్యాయ ప్రవేశ పరీక్షలో రెండో ర్యాంకు సాధించడం, నాలుగు సార్లు పరిపాలనా సేవల మౌఖిక పరీక్ష దశ వరకు చేరుకోవడం వంటి ఆయన జీవన ప్రయాణం విద్యార్థులకు గొప్ప ప్రేరణగా నిలిచింది. ఆయన శాంతా లక్ష్మి పరిపాలనా సేవల అకాడమీ వ్యవస్థాపకులు కాగా, ప్రిజమ్ 360 స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్‌గా సేవలందిస్తున్నారు. ఈ సందర్భంగా రవి కుమార్ ప్రజాపతి మాట్లాడుతూ, పరీక్షలు జీవితాన్ని నిర్ణయించవు, క్రమశిక్షణ, నిరంతర కృషి, ఆత్మవిశ్వాసమే జీవిత దిశను నిర్దేశిస్తాయని తెలిపారు. విద్యార్థులు భయాన్ని విడిచిపెట్టి లక్ష్యంపై ఏకాగ్రతతో ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సీబీఎస్‌ఈ అనుబంధ పాఠశాలలు, పీఎం శ్రీ పాఠశాలలు, కస్తూర్బా గాంధీ బాలికా విద్యాలయాలు, తెలంగాణ గురుకుల విద్యాలయాల నుంచి వంద మందికి పైగా విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. మధ్యస్థాయి, ఉన్నత పాఠశాల స్థాయిలకు అనుగుణంగా నిర్వహించిన ప్రశ్నోత్తర పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎన్. చంద్ర మౌళి మాట్లాడుతూ, "పరీక్షా పే చర్చ కార్యక్రమం విద్యార్థుల్లో మానసిక ధైర్యాన్ని పెంపొందించి, పరీక్షలను ఆత్మవిశ్వాసంతో ఎదుర్కొనే శక్తిని ఇస్తుంది అని పేర్కొన్నారు. ప్రశ్నోత్తర పోటీల్లో విజయం సాధించిన విద్యార్థులకు ప్రశంసాపత్రాలు, బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో వివిధ పాఠశాలల విద్యార్థులు, మార్గనిర్దేశక ఉపాధ్యాయులు, పీఎం శ్రీ కేంద్రీయ విద్యాలయ భువనగిరి ఉపాధ్యాయ బృందం, సిబ్బంది పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు

## దరఖాస్తుల స్వీకరణ గడువు రేపటి వరకు పొడిగింపు

యాదాద్రి భువనగిరి బ్యూరో ప్రభాతవార్త:

రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సంక్షేమ గురుకులాల్లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను సీట్ల భర్తీ కోసం నిర్వహించనున్న ఉమ్మడి ప్రవేశ పరీక్షకు దరఖాస్తుల గడువును తల్లిదండ్రుల విజ్ఞప్తి మేరకు ఈ నెల 25వ తేదీ వరకు పొడిగించినట్లు అధికారులు తెలిపారు. గత నెల 11వ తేదీ నుండి ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తుల స్వీకరణ ప్రారంభమైందని, ఇప్పటివరకు లక్షా రెండు వేలకు పైగా దరఖాస్తులు అందినట్లు వెల్లడించారు. పొడిగించిన గడువును అర్హులైన విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని యాదాద్రి భువనగిరి జిల్లా మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ నివాస విద్యా సంస్థల సొసైటీ జిల్లా సమన్వయాధికారి మాధవి కోరారు. అదేవిధంగా ఎస్సీ, ఎస్టీ, బీసీ గురుకులాల్లో 6వ తరగతి నుంచి 9వ తరగతులలో ఉన్న ఖాళీల భర్తీకి కూడా ప్రవేశ పరీక్షను నిర్వహించనున్నట్లు తెలిపారు. అన్ని దరఖాస్తులు తప్పనిసరిగా https://tgcet.cgg.gov.in వెబ్‌సైట్ ద్వారా ఆన్‌లైన్‌లో మాత్రమే సమర్పించాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. సాంఘిక, గిరిజన, బీసీ మరియు సాధారణ సంక్షేమ రెసిడెన్షియల్ విద్యా సంస్థల్లో ప్రవేశానికి నిర్వహించే ఉమ్మడి ప్రవేశ పరీక్షను ఈ ఏడాది ఫిబ్రవరి 22వ తేదీన నిర్వహించనున్నట్లు తెలిపారు. అర్హత కలిగిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అధికారులు విజ్ఞప్తి చేశారు.

## గ్రామీణ యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోవాలి

సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు

భువనగిరి రూరల్ జనవరి 23 ప్రభాతవార్త : భువనగిరి మండల పరిధిలోని అనంతారం ప్రీమియర్ లీగ్ 2 ను శుక్రవారం ఇలియాస్ మొహమ్మద్ ఆధ్వర్యంలో నిర్వహించి క్రీడాకారులకు టీషర్టుల పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా గ్రామ సర్పంచ్ పల్లెపాటి నాగరాణి రాజలింగం, భువనగిరి రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్ చంద్రబాబు, సబ్ ఇన్స్పెక్టర్ అనిల్ కుమార్ లు హాజరై ప్రీమియర్ లీగ్ ను ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్కిల్ ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉత్తేజంతోపాటు శారీరక దృఢత్వాన్ని కలిగిస్తాయని, గ్రామీణ యువత క్రీడా స్ఫూర్తిని పెంపొందించుకోని స్నేహభావంతో ఉన్నత స్థానాలకు చేరుకోవాలని అన్నారు. క్రీడాకారులను ప్రతి ఒక్కరు ప్రోత్సహించాలని తెలిపారు. ఈ సందర్భంగా ఇలియాస్ చేపడుతున్న సామాజిక సేవలను అభినందించారు.ఈ కార్యక్రమంలో గ్రామ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు పకీరు కొండల్ రెడ్డి, మాజీ సర్పంచ్ మల్లికార్జున్, యువకులు,గ్రామస్తులు పాల్గొన్నారు.

# ఓ చేత్తో మంజూరు పత్రాలు..

## మరో చేత్తో బిల్లుల బ్రేకులు..!

### అడ్డొచ్చిన నిబంధనల కొర్రీలు

### ఆగమాగం అవుతున్న హౌసింగ్ లబ్ధిదారులు

### యాదాద్రి జిల్లాలో 340 మంది లబ్ధిదారులకు బిల్లుల నిలిపివేత

### ప్రత్యక్ష ఆందోళనకు సిద్ధమవుతున్న అఖిల పక్షాల నేతలు

*యాదాద్రి భువనగిరి బ్యూరో (ప్రభాతవార్త):*

ప్రభుత్వం ఇందిరమ్మ గృహ నిర్మాణ పథకం కింద లబ్ధిదారులకు ఒక వైపు ఇళ్ల మంజూరు పత్రాలు అందజేస్తూ, ఇండ్ల నిర్మాణాలను వెంటనే పూర్తి చేసుకోండి" అంటూ సూచనలు ఇస్తున్నా.. మరోవైపు నిబంధనల కొర్రీలతో బిల్లులను నిలిపివేయడంతో యాదాద్రి భువనగిరి జిల్లాలో హౌసింగ్ లబ్ధిదారులు తీవ్ర గందరగోళంలో చిక్కుకున్నారు. మొదటి, రెండో దశ బిల్లులు పొందిన లబ్ధిదారులు కూడా ఇప్పుడు మూడో దశ బిల్లుల కోసం కార్యాలయాల చుట్టూ తిరుగుతున్నారు. జిల్లాలో వందల సంఖ్యలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలకు సంబంధించిన బిల్లులు ఆగిపోవడంతో అర్ధాంతరంగా ఇళ్లు నిలిచిపోయిన పరిస్థితి నెలకొంది.

**మంజూరు ఇచ్చి.. నిర్మాణం పూర్తి చేయమన్నారు..**

గ్రామ సభలు, అధికారిక కార్యక్రమాల ద్వారా లబ్ధిదారులకుమంజూరు పత్రాలు అందజేశారుఇల్లు పూర్తిచేస్తే దశలవారీగా బిల్లులు వస్తాయని భరోసా ఇచ్చారు, కొందరికి మొదటి, రెండో బిల్లులు కూడా ఖాతాల్లో జమయ్యాయి. దీంతో లబ్ధిదారులు అప్పులు చేసి, కూలీలను పెట్టి, నిర్మాణ సామగ్రి కొనుగోలు చేసి ఇళ్ల నిర్మాణాన్ని ముందుకు తీసుకెళ్లారు.

**మధ్యలోనే నిబంధనల షాక్..!...**

ఇంతలోనే అకస్మాత్తుగాఆధార్ ,బ్యాంక్ లింక్ లోపాలుజియో ట్యాగింగ్ సాంకేతిక సమస్యలు, భూ పత్రాల్లో స్వల్ప తేడాలు ,కొత్త మార్గదర్శకాల పేరుతో రీవెరిఫికేషన్‌వంటి కారణాలు చూపుతూ బిల్లుల ప్రాసెసింగ్ నిలిపివేశారు. ఫలితంగా పూర్తి అయిన ఇళ్లకూ బిల్లులు రాని దుస్థితి ఏర్పడింది. ఇల్లు ఉంది, డబ్బు లేదు"మొదటి బిల్లు వచ్చింది.. రెండో బిల్లు కూడా వచ్చింది. ఇప్పుడు ఇంటి పైకప్పు దశలో ఉన్నాం. కానీ మూడో బిల్లు ఆగిపోయింది. అప్పు ఇచ్చిన వాళ్లు ఒత్తిడి చేస్తున్నారని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో నిబంధనల కొర్రీలతో సుమారుగా 340 మంది లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులు జరగకుండా అధికారులు నిలిపివేశారు. ఇందులో నాలుగు చక్రాల వాహనాలు ఉన్నాయని 125 మంది లబ్ధిదారులకు, ప్రభుత్వ స్కీం కింద 151 మంది లబ్ధిదారులు ప్రయోజనం పొందారని, ఉమ్మడి కుటుంబంలో ఉండి ఇళ్ల మంజూరు పత్రాలు పొందారని 55 మంది, ప్రభుత్వ ఉద్యోగులుగా ఉండి ఇల్లు పొందారని ఎనిమిది మందికి, 5 ఎకరాలకు పైబడి భూములు ఉన్నాయన్న కారణాలతో ఒక లబ్ధిదారుని ఇల్లు చొప్పున అధికారులు ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాల్లో ఇల్లు పూర్తి చేసుకున్న లబ్ధిదారులకు బిల్లులు చెల్లించకుండా నిలిపివేశారు. జిల్లాలో 10056 ఇల్లు మంజురవుతే నేటికీ 1891 ఇండ్లు ప్రారంభించాల్సి ఉంది. మిగిలిన ఇళ్ళ నిర్మాణాలు వివిధ దశలో ఉన్నట్లు అధికారుల గణాంకాలు వెల్లడిస్తున్నాయి. మొదటి విడత మంజూరైన ఇళ్ల జాబితాలో 270 మంది లబ్ధిదారులను ఇండ్లనిర్మాణాలను పూర్తి చేసుకున్నారు.

**లబోదిబోమంటున్న లబ్ధిదారులు...**

బిల్లులు ఆగిపోవడంతోసిమెంట్, ఇసుక బకాయిలుకూలీలకు చెల్లింపులువడ్డీతో పెరుగుతున్న అప్పులులబ్ధిదారులపై భారంగా మారాయి. కొందరు ఇళ్ల ముందు పనులు అర్ధాంతరంగా నిలిచిపోయి, వర్షాలకు గోడలు దెబ్బతింటున్నాయని వాపోతున్నారు. అధికారుల హామీలు నీటి మెటలే..హౌసింగ్ శాఖ అధికారులుమాత్రం లోపాలు సరిచేసిన వెంటనే బిల్లులు విడుదల చేస్తాంఅని చెబుతున్నప్పటికీ,

ఎప్పుడు? ఎంతమందికి? అనే స్పష్టత ఇవ్వకపోవడంతో లబ్ధిదారుల్లో అసంతృప్తి పెరుగుతోంది. ప్రజాప్రతినిధుల జోక్యం చేసుకోవాలి...ఈ పరిస్థితి ఇలాగే కొనసాగితేమండల కార్యాలయాల వద్ద ఆందోళనలుకలెక్టరేట్ ముందు ధర్నాలుతప్పవని లబ్ధిదారులు హెచ్చరిస్తున్నారు. ప్రజాప్రతినిధులు వెంటనే జోక్యం చేసుకుని బిల్లుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు. ఓ చేత్తో ఇళ్ల మంజూరు పత్రాలు ఇచ్చి..మరో చేత్తో బిల్లులు ఆపేయడమా..?అని లబ్ధిదారులు నిలదీస్తున్నారు. ఇందిరమ్మ పథకం నిజంగా పేదల ఆశ్రయంగా మారాలంటే, నిబంధనల పేరుతో అడ్డంకులు కాకుండా మానవీయ దృక్పథంతో తక్షణ పరిష్కారం చూపాల్సిన అవసరం ఉందని జిల్లాప్రజలుఅభిప్రాయపడుతున్నారు.

## గంధం మహోత్సవంలో పాల్గొన్న మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

*పాలకవీడు జనవరి 23, ప్రభాతవార్త*

పాలకవీడు మండలంలో జాన్ పహాడ్ దర్గా ఉర్సు ఉత్సహాల్లో రెండోరోజు ఉర్సె షరీఫ్ లో భాగంగా గంధం మహోత్సవ కావడంతో దాన్ని తిలకించేందుకు తెలుగు రాష్టలతో పాటు ఇతర ప్రాంతాలకు చెందిన భక్తులు రావడంతో దర్గా ప్రాంతమంతా జనసంద్రంతో హోరేతింది దర్గా వాక్ఫ్ బోర్డు దర్గా ముజవర్లు కాంట్రక్టర్లు తెచ్చిన గంధన్ని దర్గా సమీపంలోని సందల్ ఖానా లో పెట్టి వక్ఫ్ బోర్డు నుంచి తెచ్చిన గంధన్ని ముజావర్లు వక్ఫ్ బోర్డ్ అధికారులు మత పెద్దలతో భారీ నీటిపారుదల శాఖ పౌర సరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ నరసింహ, స్థానిక తహసీల్దార్, ఎంపీడీఓ, వివిధ శాఖలా అధికారులు ప్రజాప్రతినిధులు ప్రత్యేక పూజలు నిర్వహించరు గంధన్ని గుర్రంపై ఎక్కి పెట్టి జానపహాడ్ దర్గా చూటుపక్కల గ్రామలైన జానపహాడ్ కల్మెట్ తండా చెర్వుతండా ల్లో ఊరేగింపుగా తీసుకెళ్లారు చుట్టుపక్కల గ్రామాలకు వెళ్లిన గంధం బిందెలను తాకెందుకు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్రయత్తించారు ఈ గంధన్ని తాకితే అష్టశ్వర్యలు కలిసివాస్తాయని భూతప్రేత పిశాచాలు తొలిగిపోతాయాన్ని భక్తుల నమ్మకం గ్రామాల్లో తిప్పుకొని వచ్చిన గంధన్ని ముస్లిం మత పెద్దలు ప్రత్యేక ప్రార్ధనలు చేసి దర్గాలోని బాబా సమాధులపై ఎక్కించారుదర్గాలో ప్రత్యేక పూజలు నిర్వహించిన మంత్రి ఉత్తమ్..దర్గాలో ప్రత్యేక పూజలు చేసి గంధం మహోత్సవం లో పాలుగోన్నా భారీ నీటిపారుదల, పౌర సరఫరాశాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా ఎస్పీ నరసింహ పాలుగోన్నారు. లక్షకు పైగా హాజరైన భక్తులు. ఉర్సు ఉత్సవల్లో రెండో రోజు ఉర్సే షరీఫ్ లో భాగంగా గంధం ఊరేగింపు కావడం తెలుగు రాష్టల నుంచి భక్తులు గురువారం రాత్రి దర్గాకు చేరుకున్నారు శుక్రవారం ఉదయం నుంచి వివిధ ప్రాంతాల నుంచి వచ్చినా భక్తులతో దర్గా ప్రాంతంలోని విధులన్నీ జనసంద్రంతో నిండిపోయాయి గతంలోమొక్కుకున్న మొక్కులు చెల్లించుకునేదుకు భక్తులు మేకపోతులు పొట్టేళ్లతో కందూరు చేసి మొక్కులు సమర్పించుకున్నారు దర్గా పక్కనేనున్న నాగులాపూట్టకు పాలు గుడ్లు పూలు వేసి కొబ్బరికాయలు కొట్టి మహిళలు మొక్కులు తీర్చుకున్నారు. ప్రజలకు అందుబాటులో మెడికల్ క్యాంపు..పాలకీడు మండల వైద్య అధికారి ఆధ్వర్యంలో ఉర్సు కు వచ్చిన భక్తులకు ఏమైనా ప్రమాదం జరిగిన వెంటనే వైద్య సేవలు అదించడం జరుగుతుంది . కట్టుదిడంగా పోలీస్ బందోబస్తుర్గాకు వచ్చే భక్తులకు అవంచానియా సంఘటనలు జరగకుండా అదనపు ఎస్పీ, రవీందర్ రెడ్డి సిఐలు, ఎస్ఐ, లు 500 మంది పోలీస్ సిబ్బందితో భారీ బందోబస్తే నిర్వహించరు దర్గా ప్రాంతంలో మైకుల ద్వారా సమాచారాన్ని ప్రజలకందిస్తూ వారిని అప్రమత్తం చేశారు. హాజరైన ప్రముఖులు తహసీల్దార్ కమలాకర్, ఎంపీడీఓ లక్షి ్మ,మాజీ ఎంపీపీ గోపాల్, మాజీ జడ్పీటీసీ బుజ్జి మోతిలాల్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సుబ్బారావు, తదితరులు పాలుగోన్నారు



## చెరువుగట్టు బ్రహ్మోత్సవాలు షురూ...

**పోలీసుల ఆధీనంలో దేవాలయ ప్రాంగణం ఏర్పాట్లను**

**పరిశీలించిన జిల్లా కలెక్టర్, ఎస్ పి**

*నార్కెట్ పల్లి ప్రభాతవార్త జనవరి 23*

దక్షి ణ కాశీగా విరాజిల్లుతున్న, తెలంగాణ శ్రీశైలంగా ప్రఖ్యాతిగాంచిన నల్లగొండ జిల్లా, నార్కెట్పల్లి మండలం, చెరువుగట్టు శ్రీశ్రీ పార్వతీ జడల రామలింగేశ్వర స్వామి దేవస్థానం వార్షిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాలలో భాగంగా శుక్రవారం సాయంకాలం నగరోత్సవం నిర్వహించారు. ఇందులో భాగంగా నల్లగొండ జిల్లా కేంద్రంలోని శ్రీ రామాలయం నుండి చెరువుగట్టు వరకు స్వామి అమ్మ వార్ల విగ్రహాలను భక్తులతో, భాజ భజంత్రీలతో, మేళతాళాలతో అంగరంగ వైభవంగా ఊరేగిస్తూ చెరువుగట్టుకు పాదయాత్రగా తీసుకు వచ్చారు. చెరువుగట్టుగుట్టపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్, జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్ దేవాలయ ప్రాంగణం అంతా కలియతిరిగి బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను సంయుక్తంగా నిషితంగా పరిశీలించారు. ఎక్కడ భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా ఉండేలా అవసరమైన చోట సూచనలు అందజేశారు. జిల్లా ఎస్పీ శరత్చంద్ర... ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లు కట్టుదిట్టమైన భద్రతలతో చేపడుతున్నామని, భక్తులకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా సుమారు 1000 మంది పోలీసులతో భద్రత ఏర్పాట్లు చేశామని తెలిపారు. 24/7 సీసీటీవీ కెమెరాలు, కమాండ్ కంట్రోల్ రూమ్ ద్వారా నిరంతర నిఘా చేపడుతున్నామని, దొంగతనాల నివారణకు ఫేస్ రికగ్నిషన్ టెక్నాలజీని ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి వినియోగిస్తున్నామని తెలిపారు. ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక పార్కింగ్ ట్రాఫిక్ ప్లాన్, భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని శాఖల సమన్వయంతో బ్రహ్మోత్సవాలు ప్రశాంతంగా సురక్షి తంగా నిర్వహించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరము పని చేస్తున్నామని ఆయన ఈ సందర్భంగా తెలిపారు. మహిళలపై ఈవ్ టీజింగ్ అసభ్య ప్రవర్తన వంటి ఘటనలకు ఎలాంటి అవకాశం ఇవ్వకుండా ప్రత్యేక షీ టీమ్స్ సాదా దుస్తుల పోలీసులు గస్తీ బృందాలను ఏర్పాటు చేసి కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మాదకద్రవ్యాలు వంటివి వాటి వినియోగం ఎవరు చేయకూడదని అన్నారు. జిల్లా కలెక్టర్ బడుగు చంద్రశేఖర్... అన్ని శాఖలు సమన్వయంగతో పనిచేసే బ్రహ్మోత్సవాలను విజయవంతం చేయాలని కలెక్టర్ అన్నారు. దేవాదాయ శాఖ రెవెన్యూ ఆర్ అండ్ బి వైద్య విద్యుత్ పంచాయతీరాజ్ అగ్నిమాపక ట్రాఫిక్ తదితర సంబంధిత శాఖల అధికారులతో కలిసి చెరువుగట్టు బ్రహ్మోత్సవాల ఏర్పాట్లను పరిశీలించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని అధికారులకు సూచించారు. బ్రహ్మోత్సవాల సందర్భంగా చెరువుగట్టు గుట్ట ప్రాంతంలో పారిశుధ్యం పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని సిబ్బందికి సూచించారు ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసిన మొబైల్ మరుగుదొడ్లను పరిశీలించారు ఎప్పటికప్పుడు ఆ ప్రాంగణంలో పరిశుభ్రతను పాటించాలని అధికారులకు సూచించారు అదేవిధంగా భక్తులకు త్రాగునీరు పుష్కరిణిలో ఎప్పటికప్పుడు పరిశుభ్రమైన నీరు ఉండేలా చర్యలు చేపట్టాలని సూచించారు. వైద్య ఆరోగ్య శాఖ అప్రమత్తంగా ఉండాలని అవసరమైన వారికి వైద్య సహకారం వెంటనే అందించాలని అన్నారు. ఉత్సవాల సందర్భంగా లక్షలాదిమంది భక్తులు స్వామి అమ్మవార్లను దర్శించుకోవడానికి రానున్న నేపథ్యంలో జిల్లాలోని వివిధ మండలాలకు చెందిన ఎంపీడీవోలు, రెవెన్యూ సిబ్బంది, దాదాపు 2000 మంది సిబ్బందిని డిప్యూటేషన్ పై కేటాయించి, మూడు షిప్టులుగా వారు పని చేసే విధంగా చర్యలు చేపడుతున్నామని తెలిపారు. ఉత్సవాల సందర్భంగా ఏర్పాటు చేసే వ్యాపార సముదాయాలు విద్యుత్ సరఫరా కొరకు నాణ్యమైన కరెంటు వైర్లను మాత్రమే వాడాలని, అధికారుల అనుమతితోనే విద్యుత్ కనెక్షన్లు ఏర్పాటు చేయాలని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరు ఉన్నా ఉపేక్షి ంచేది లేదని హెచ్చరించారు. ఆలయ ప్రాంగణంలో గుట్టపైన, కింద ప్లాస్టిక్ వాడకాన్ని నిషేధిస్తున్నామని అన్నారు. ప్రభుత్వం అనుమతించిన నిబంధనల మేరకు ఉన్న ప్లాస్టిక్ కవర్లను మాత్రమే వాడాలని, నిబంధనలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. అడుగడుగునా ప్రసార కేంద్రాలు, ఎల్ఈడీలు.... భక్తులకు ఎటువంటి అసౌకర్యాలు కలగకుండా చేస్తున్న ఏర్పాట్లలో భాగంగా గుట్ట ప్రాంతంలో ఎల్ఈడీలు ప్రసార కేంద్రాలను కూడా ఏర్పాటు చేస్తున్నారు ఎవరికి ఎక్కడే ఎటువంటి అసౌకర్యం ఏర్పడిన తమ సమీపంలోని ప్రసార కేంద్రంలో సమాచారం ఇవ్వచ్చని వారు తెలిపారు. భక్తులు పోలీసు శాఖకు సహకరించి సూచనలను పాటిస్తూ శాంతియుత వాతావరణంలో జాతరను విజయవంతం చేయాలని జిల్లా ఎస్పీ, జిల్లా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే సమీపంలోని పోలీస్ సిబ్బందిని లేదా కంట్రోల్ రూమ్ను సంప్రదించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డిఎస్పి శివరాంరెడ్డి, ఎస్బిసి రాము, నార్కెట్పల్లి సిఐ నాగరాజు, మండల తహసిల్దార్ వెంకటేశ్వరరావు, రెవిన్యూ ఇన్స్పెక్టర్ తరుణ్, నార్కట్పల్లి ఎస్సై పందిరి విష్ణుమూర్తి, దేవాలయ కార్యనిర్వణ అధికారి మోహన్ బాబు, వివిధ శాఖల అధికారులు, ఉత్సవ కమిటీ చైర్మన్ వారాల రమేష్, గ్రామ సర్పంచ్ నేతకాని కృష్ణయ్య, వచ్చావ్ కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు నాయకులు, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.



# రాజేష్ కుటుంబానికి న్యాయం జరగాలి



### అఖిలపక్ష రౌండ్ టేబుల్ సమావేశం

**మునగాల, జనవరి 23, ప్రభాతవార్త :**

కోదాడ కు చెందిన దళిత యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ మృతికి కారణమైన అధికారులను కాపాడుతున్న రాష్ట్ర మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డి లు మోనం వీడి, రాజేష్ కుటుంబానికి న్యాయం చేయాలని మునగాల మండల అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేశారు .శుక్రవారం మండల కేంద్రంలోని స్థానిక శాఖ గ్రంధాలయం నందు నిర్వహించిన అఖిలపక్ష రాజకీయ పార్టీల రౌండ్ టేబుల్ సమావేశాన్ని ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధానకార్యదర్శి పాత కోట్ల నాగరాజు అధ్యక్షతన నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా వేల్పుల సురన్న మున్నూరు కాపు బొర్ర భిక్షపతిఎమ్మార్పీఎస్, జాతీయఅధికార ప్రతినిధులు మాట్లాడుతూ కోదాడ కర్ల రాజేష్ లాకప్ డెత్ ఘటనలో నాటి కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి,సూర్యాపేట ఎస్పీ నరసింహా పాత్ర ఉందని అన్నారు.నిజానికి కర్ల రాజేష్ ను అక్రమంగా ఏ పిర్యాదు లేకుండా చట్టవిరుద్ధంగా చిలుకూరు పోలీసులు అదుపులోకి తీసుకున్న విషయం డీఎస్పీ,ఎస్పీ లకు తెలుసు అని అన్నారు.ప్రతి రోజూ పోలీసు స్టేషన్ లాకప్ లకు సంబంధించిన సమాచారం ( డైలీ సిట్యువేషన్ రిపోర్ట్) ఎస్పీ, డీఎస్పీలకు ఉన్నప్పటికీ ఉద్దేశ పూర్వకంగానే నిర్లక్ష్యం చేసి రాజేష్ మరణానికి వారు కూడా కారకులయ్యారు అని అన్నారు. ఈ కేసును పక్కదారి పట్టించేందుకు మొదటి నుంచి అన్ని విధాలుగా ప్రయత్నాలు చేశారని తెలిపారు.అందులో బాగానే రాజేష్ పోస్టుమార్టం కు ముందు ఎస్పీ నరసింహ గాంధీ హాస్పిటల్ కు ఎస్ఐ సీఐ లను పంపించారని అన్నారు.పోలీసులే గాంధీ హాస్పిటల్ లో డాక్టర్లను , ముషీరాబాద్ మెజిస్ట్రేట్ ను మేనేజ్ చేసి పోస్టుమార్టం చేయించుకున్నారు . ఆ రోజు డ్యూటీలో లేని లక్ష్మీకాంత్ రెడ్డి అనే రెడ్డి డాక్టర్ ను పిలిపించి పోస్టుమార్టం చేయించారు. వీడియో గ్రాఫర్ ను కోదాడ నుంచి రెడ్డి సామాజిక వర్గానికి చెందిన రామకృష్ణ రెడ్డి ని పిలిపించారని అన్నారు. ఈ కేసును కప్పిపుచ్చడానికి తీవ్ర ప్రయత్నాలు చేయడంతో తమ విధుల్లో నిర్లక్ష్యం వహించిన డీఎస్పీ శ్రీధర్ రెడ్డిని ఏ3 గా, ఎస్పీ నరసింహను ఏ4 గా రాజేష్ లాకప్ డెత్ కేసులో చేర్చాలని డిమాండ్ చేశారు. పోలీసు శాఖకు నిజాయితీ ఉంటే ఈ ఘటన మీద ప్రధానంగా డీఎస్పీ ఎస్పీ పాత్రల మీద డిఐజి లేదా ఐజి లేదా అంతకన్నా ఉన్నతస్థాయి అధికారితో విచారణ జరిపించాలని డిమాండ్ చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, స్థానిక ఎమ్మెల్యే పద్మావతి రాజేష్ కుటుంబాన్ని నేటికీ పరామర్శించకపోవడం బాధాకరమన్నారు, మంత్రి నియోజకవర్గ ఎమ్మెల్యే దళితుల పక్షమా లేక రెడ్ల పక్షమో తేల్చుకోవాలని పిలుపునిచ్చారు, ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకుడు సుంకరి అజయ్ కుమార్, సిపిఎం పార్టీ మండల కార్యదర్శి బుర్రి శ్రీరాములు,బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు తోగరు రమేష్, సిపిఐ మండల నాయకులు సిహెచ్ సీతారాం,బిఆర్ఎస్ పార్టీ మండల అధికార ప్రతినిధి ఎల్పి రామయ్య, బిజెపి పార్టీమండలఉపాధ్యక్షులు గోవిందచారి,బిఆర్ఎస్ పార్టీ మునగాల పట్టణ అధ్యక్షులు ఉడుం కృష్ణ, ఎమ్ ఎస్ పి నాయకులు కొత్తపల్లి అంజయ్య, ఎమ్మార్పీఎస్ నాయకులు లంజపల్లి శీను, బిఆర్ఎస్ నాయకులు గడ్డం లింగయ్య, గడ్డం లక్ష్మీనారాయ ణతదితరులు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలుగా నిలువాలి.

**ఆలేరు, జనవరి 23,ప్రభాతవార్త:**

ప్రతి వ్యక్తి మూడు నెలలకు ఒకసారి రక్తదానం చేయాలని, రక్తదానంతో ఆరోగ్య సమస్యలు తలెత్తకుండా వ్యాధి నిరోధక శక్తి పెరుగుతుందని వెంకటరమణ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ నాలం అయ్యప్ప అన్నారు. శుక్రవారం ఆలేరు పట్టణంలో రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరం ను నిర్వహించరూ. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ.రక్తదానం ఒక గొప్ప సేవా కార్యక్రమమని, యువత అందరూ ముందుకు వచ్చి సమాజానికి ఆదర్శంగా నిలవాలని పిలుపునిచ్చారు. విద్యార్థులు చదువుతో పాటు సేవా కార్యక్రమాల్లోనూ భాగస్వాములై మానవతా



విలువలను పెంపొందించుకోవాలని సూచించారు. ఎం ఎస్ ఎన్ వాలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో ఈ రక్తదాన శిబిరం విజయవంతంగా నిర్వహించబడిందన్నారు. ఆరోగ్యంగా ఉండాలంటే సమయానికి భోజనం చేయడం, ఎక్కువగా నీరు తాగడం, ప్రోటీన్ పుష్కలంగా ఉన్న ఆహారం తీసుకోవడం అవసరమని సూచించారు. గత పది సంవత్సరాలుగా రాఘవ స్వచ్ఛంద సేవా సంస్థ ఆధ్వర్యంలో ఇలాంటి సేవా కార్యక్రమాలు కొనసాగుతుండగా, పెద్దలతో పాటు యువకులు కూడా రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు. నేతాజీ సుభాష్ చంద్రబోస్ జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం ప్రశంసనీయమని పలువురు పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో రాఘవ స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు పులిపలుపుల మహేష్, మంగ నర్సింహులు, పటేల్ వంశి రెడ్డి, నరసింహ రాజు, పంతం కృష్ణ, సీసా రాజేష్, సంగు భూపతి, మోర్తల రమణ రెడ్డి, అరవింద్, రవి, రాజశేఖర్, అనిల్, రామకృష్ణ, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# నార్మల్ మదర్ డెయిరీ చైర్మన్ రాజీనామా

### పక్షం రోజులు తిరగకుండానే రాజీనామాతో గందరగోళం,

**రాజాపేట, జనవరి 23 ప్రభాతవార్త:**

మెజారిటీ డైరెక్టర్లు పూర్వ మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి దిగిపోవాలని, మందడి ప్రభాకర్ రెడ్డి చైర్మన్ సీటుపై కూర్చుంటే సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని మెజారిటీ డైరెక్టర్లు తీసుకున్న నిర్ణయం ఒట్టి బుర్రకథేనని పక్షం రోజుల్లో నిరూపణ జరిగింది. నార్మల్ మదర్ డెయిరీ చైర్మన్ మందడి ప్రభాకర్ రెడ్డి శుక్రవారం చైర్మన్ పదవితో పాటు డైరెక్టర్ పదవికి రాజీనామా చేశారు. ఆయన జనవరి 8న చైర్మన్ గా బాధ్యతలు చేపట్టగా పక్షం రోజులు తిరగకుండానే రాజీనామా చేయడం గమనార్హం. శుక్రవారం పాలకవర్గ సమావేశం అనంతరం ఆయన తన రాజీనామా లేఖను మేనేజింగ్ డైరెక్టర్ కృష్ణకు అందించారు. దీనిపై ఎండీ మాట్లా డుతూ... చైర్మన్ రాజీనామా చేసిన వాస్త వమే నన్నారు. అనారోగ్య కారణాలతో రాజీనామా చేస్తున్నట్లు లేఖ ఇచ్చారన్నారు. పాలకవర్గ సభ్యులు సమావేశమై రాజీనామా విషయంపై నిర్ణయం తీసుకుంటారని ఏండీ పేర్కొన్నారు. బిల్లులు చెల్లించక పోవడం.. ఉద్యోగుల ఆందోళనే కారణమా రైతులకు 12 కోట్ల రూపాయల పాల బిల్లులను తాను చెల్లిస్తానన్న ఒప్పందంతో మాజీ చైర్మన్ మధు సూదన్ రెడ్డి జనవరి 8న చైర్మన్ పదవికి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. అదే రోజున చైర్మన్ గా బాధ్యతలు స్వీకరించిన ప్రభాకర్ రెడ్డి మొదటి విడతగా 3 కోట్ల రూపాయలను ఫర్మ్ ద్వారా జమచేయగా అధికారులు రైతులకు పాల బిల్లులను పంపిణీ చేశారు. ప్రభుత్వ సహకారం లేకపోవడం, సంస్థ అభివృద్ధిలో కీలకంగా వ్యవహరించిన పెద్దలు సైతం చైర్మన్ గా బాధ్యతలు చేపట్టడంపై అసంతృప్తి వ్యక్తం చేయడంతో ఆలోచనలో పడ్డాడు. వేతనాల్లో కోతలపై బోర్డు తీసుకున్న నిర్ణయాన్ని ఉద్యోగులు తీవ్రంగా వ్యతిరేకించారు. ముందు ఇచ్చిన హామీ మేరకు 9కోట్ల పాల బిల్లులను వెంటనే చెల్లించని పక్షంలో పాడి రైతులతో కలిసి ధర్నా చేస్తామంటూ మాజీ చైర్మన్లు శ్రీకర్ రెడ్డి, మధుసూదన్ రెడ్డి లు హెచ్చరించిన నేపథ్యంలో ఒత్తిడికి లోనైన ప్రభాకర్ రెడ్డి రాజీనామాకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది. లాభనష్టాలతో సంబంధం లేని ఉద్యోగుల వేతనాల్లో 30 కోత, సమస్య తెలిసినప్పటికీ డైరెక్టర్లు పరిష్కార దిశగా ఆలోచించకుండా స్వార్థంగా నిర్ణయాలు తీసుకోవడం లాంటి చర్యలతో మదర్ డైరీ మరింత ఊబిలోకి పూరుకుపోయింది. ఆస్తులు అమ్మి అప్పులు చెల్లించడం, ఎన్ డి డిపి ని బ్రతిమలాడి అప్పగించడం, లేనిపక్షంలో మర్డర్ డైరీ ని మూసివేయడం లాంటి మూడు నిర్ణయాలలో ఏదో ఒకటి తీసుకోవాల్సిందే తప్ప చైర్మన్ లను మార్చడం సబబు కాని చర్య అని పాడు రైతులు చెబుతున్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు



**మునగాల , జనవరి 23, ప్రభాతవార్త ;**

మునగాల మండల కేంద్రంలోని న్యూ ప్రజ్ఞా హైస్కూల్లో శుక్రవారం వసంత పంచమి సందర్భంగా సరస్వతి దేవికి పూజా కార్యక్రమాలు చేపట్టి పాఠశాల కరస్పాండెంట్ కాంచాని పుష్పలత కృష్ణమూర్తి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జ్ఞానానికి, విద్యకు అది దేవత అయిన సరస్వతీ మా తఆశీర్వాదాలను విద్యార్థిని విద్యార్థులకు కలగాలన్నారు. సరస్వతి మాత బుద్ధిని ప్రకాశింపజేసి, ఏకాగ్రతను పెంపొందించి, సత్యమైన విద్యా మార్గంలో మనల్ని నడిపిస్తుందని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో నూతనంగా ప్రవేశం పొందిన బాలబాలికలకు అక్షరాభ్యాసం చేశారు. ఈ కార్యక్రమం లో ఉపాధ్యాయులు ,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**చిలుకూరు, జనవరి 23, ప్రభాతవార్త:**

మండల కేంద్రంలోని నవభారత్ పబ్లిక్ స్కూల్ యందు శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా రిటైర్డ్ టీచర్ కస్తూరి సైదులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు సరస్వతీ మాత విద్యార్థినీ విద్యార్థులకు ఆశీర్వాదాలను కలగాలన్నారు. సత్యమైన విద్య మార్గంలో విద్యార్థులను నడిపిస్తుందని ఆయన ఆకాంక్షించారు. నవభారత్ పాఠశాల అధ్యాపక ఆధ్వర్యంలో సరస్వతి దేవికి పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నవభారత్ పబ్లిక్ స్కూల్ కరస్పాండెంట్ బెల్లంకొండ శ్రీనివాస్, రిటైర్డ్ టీచర్ పుట్టపాక అంజయ్య, టీచర్ పూల వాసు అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు భద్రతపై అవగాహన



**నడిగూడెం, జనవరి 23, ప్రభాతవార్త :**

స్థానిక కస్తూరిబా గాంధీ బాలికల విద్యాలయంలో శుక్రవారం రోడ్డు భద్రతపై అవగాహన కార్యక్రమాన్ని నడిగూడెం పోలీస్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఎస్సై అజయ్ కుమార్ ఈ సందర్భంగా రోడ్డు భద్రతా నియమాలు, నిబంధనలు తెలియజేశారు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచేందుకు రోడ్డు భద్రతపై అవగాహన కల్పించడంలో విద్యార్థులు కూడా ప్రముఖ పాత్ర వహించాలన్నారు. వేగంగా వాహనాలను నడిపి ప్రమాదాలను కొని తెచ్చుకోవద్దన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు

**తుర్కపల్లి ,జనవరి 23 ప్రభాతవార్త**



తుర్కపల్లి మండలం ములకలపల్లి గ్రామ పరిధిలోని విశ్వభారత్ గ్లోబల్ స్కూల్లో శుక్రవారం వసంత పంచమి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతి మాత చిత్రపటానికి పూలమాలవేసి పూజించారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ విద్యార్థులందరూ సరస్వతీ మాత కృపకు పాత్రులు కావాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులు కూడా ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు. విద్యార్థులు ఉన్నత చదువులు చదివి లక్ష్యం నెరవేర్చుకునే దిశగా ప్రయత్నాలు కొనసాగించాలని అన్నారు .ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు లావణ్య, రామలీల రాజేశ్వరి, శైలజ ,కల్పన, శిరీష, స్వీటీ రెడ్డి ,కవిత, నవనీత, విద్యార్థులు పాల్గొన్నారు

## ఓటు వజ్రాయుధం లాంటిది...

చండూరు, జనవరి 23, ప్రభాతవార్త:



ఓటు వజ్రాయుధం లాంటిదని, భారత రాజ్యాంగం కల్పించిన ఈ హక్కుని ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సిఐ ఆదిరెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఎల్. మల్లేశం, ఎంఈఓ సుధాకర్ రెడ్డి అన్నారు. సీనియర్ పాత్రికేయుడు రాపోలు ప్రభాకర్, సీనియర్ జర్నలిస్ట్ కేశాని శ్రీధర్‌రెడ్డి సంయుక్తంగా రూపొందించిన ఓటర్ అవగాహన కరపత్రాలను శుక్రవారం నిర్వహించిన కార్యక్రమంలో వారు విడుదల చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తప్పనిసరిగా ప్రతి ఒక్కరూ విధిగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు. ఓటు ఆవశ్యకత వివరించారు. ఓటు ఏ విధంగా ప్రజలకు ఒక వజ్రాయుధంగా వచ్చింది తెలియజేశారు. ప్రతి సామాన్యునికి తెలియజేసేలా కరపత్రాన్ని రూపొందించిన జర్నలిస్టులను వారు అభినందించారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి సంఘం గౌరవాధ్యక్షుడు పులిపాటి ప్రసన్న, చేనేత పరిరక్షణ సేవాసమితి అధ్యక్షుడు చెరిపల్లి కృష్ణ, చేనేత కార్మిక సంఘం అధ్యక్షుడు రాపోలు వెంకన్న, ఏలే శీను, రాపోలు జగదీష్, కటకం రమేష్ పాల్గొన్నారు.

## తహశీల్దార్‌ను సన్మానించిన నూతన సర్పంచ్‌లు



తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త

తల్లాడ తహశీల్దార్ టి.కరుణాకర్‌రెడ్డిను ఇటీవల గెలిచిన సర్పంచ్‌లు పలువురు సన్మానించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయానికి వచ్చిన సర్పంచ్‌లు ఎనికా కృష్ణవేణి, పోట్రు స్వప్న, దీవెల వెంకటేశ్వరరావు, తోట రామారావు, ఉప సర్పంచ్‌లు, మండల కాంగ్రెస్ నాయకులు జక్కంపూడి కిషోర్ ఆధ్వర్యంలో గ్రామంలో ఉన్న సమస్యలను తహశీల్దార్‌కు వివరించారు. గ్రామాల్లో రెవెన్యూ సమస్యలు తన పరిధిలో ఉంటే పరిష్కారానికి కృషిచేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పోట్రు శరత్‌బాబు, సర్పంచ్‌లు అమర్లపూడి శ్రీను, నునావత్ వెంకటేశ్వర్లు, రుద్రాక్ష రామకృష్ణాచారి తదితరులు పాల్గొన్నారు.

## డ్రైవింగ్ చేసే ముందు కుటుంబ సభ్యులను మర్చిపోకండి

### ప్రతి ఒక్కరూ రోడ్డు భద్రతా నియమాలు పాటించండి

### వైరా ఏసిపి వసుంధరా యాదవ్

తల్లాడ, జనవరి 23, ప్రభాతవార్త

డ్రైవింగ్ చేసే ముందు ప్రతి ఒక్కరు తమ కుటుంబ సభ్యులు ఉన్నారనే విషయాన్ని గ్రహించాలని వైరా ఏసిపి వసుంధరా యాదవ్ పిలుపునిచ్చారు. శుక్రవారం రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల చేత ర్యాలీ నిర్వహించిన అనంతరం రింగ్ రోడ్డు సెంటర్లో వైరా సీఐ వై. వెంకటప్రసాద్ ఆధ్వర్యంలో పిల్లల చేత ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ ద్విచక్ర వాహనం నడిపే సమయంలో హెల్మెట్ ధరించాలని, కారులో డ్రైవింగ్ చేసేటప్పుడు సీట్ బెల్ట్ ధరించాలని సూచించారు. ప్రతి ఒక్కరు ట్రాఫిక్ రూల్స్ పాటించి ప్రమాదాలకు దూరంగా ఉండాలని కోరారు. ప్రధానంగా యువతీ యువకులు డ్రైవింగ్ చేసే మందు ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించాలని కోరారు. డ్రైవింగ్ చేసే సమయంలో ఏ మాత్రం నిర్లక్ష్యం చేసినా మీతో పాటు ఎదుటి వారు కూడా కుటుంబాలకు దూరమవుతారనే విషయాన్ని కూడా గ్రహించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎస్సైలు ఎన్. వెంకటకృష్ణ, వెంకటేష్, పాఠశాలల యాజమాన్యాలు, పోలీస్ సిబ్బంది, హోటల్ వ్యాపారి సరికొండ రమణమ్మ, జక్కంపూడి కిషోర్ పాల్గొన్నారు.

రింగ్ రోడ్డు సెంటర్లో ఆకర్షణగా ర్యాలీ...

రోడ్డు భద్రతా వారోత్సవాల్లో భాగంగా దాదాపు కిలోమీటర్ మేరకు విద్యార్థినీ విద్యార్థులు నినాదాలు చేసుకుంటూ రింగ్ రోడ్డుకు చేరుకున్నారు. రింగ్ రోడ్డు సెంటర్లో ర్యాలీ ఆకర్షణగా నిలిచింది. కార్యక్రమం విజయవంతంలో ఎస్సై ఎన్. వెంకట కృష్ణ, కళాశాలల యాజమాన్యాలతో మాట్లాడి కార్యక్రమం విజయవంతంలో కీలక పాత్ర పోషించారు.

## ఘనంగా వసంత పంచమి వేడుకలు.



త్రిపురారం, జనవరి 23. ప్రభాతవార్త:

మాఘ శుక్ల పంచమిని శుక్రవారం వసంత (శ్రీ) పంచమిగా ప్రభుత్వ పాఠశాలలతో పాటు అంగన్వాడీ కేంద్రాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారులకు అక్షరాభ్యాస కార్యక్రమం నిర్వహించి వసంత పంచమి ప్రాముఖ్యతను వివరించారు. మండలంలోని కంప సాగర్ అంగన్వాడీ కేంద్రంలో సర్పంచి కొండ రమాదేవి భాస్కర్ చిన్నారులకు అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ ఉపాధ్యాయులు, ఐసిడిఎస్ సూపర్వైజర్లు గోపిశెట్టి మల్లేశ్వరి, విజయలక్ష్మి, వెంకటమ్మ తదితరులున్నారు.

## ప్రజాస్వామ్య పరిరక్షణకు ఓటే ఆయుధం.



త్రిపురారం, జనవరి 23. ప్రభాతవార్త:

ప్రపంచంలో అతిపెద్ద ప్రజాస్వామిక దేశమైనా భారతదేశంలో ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించేందుకు ఓటు అనే ఆయుధంతో నే సాధ్యమని అందుకు ఓటర్లందరూ నిజాయితీతో తమ ఓటు హక్కును వినియోగించుకుని తమ ప్రతినిధిని ఎన్నుకోవాలని తహశీ ల్దార్ గాజుల ప్రమీల అన్నారు. శుక్రవారం జాతీయ ఓటర్ దినోత్సవ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో ఆమె ప్రతిజ్ఞ చేయించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ 1950 జనవరి 25న స్థాపించబడిన భారత ఎన్నికల కమిషన్ ఆవిర్భావాన్ని ఓటర్ దినోత్సవం లో 18 ఏళ్ల నిండిన వయోజనులందరూ విధిగా తమ ఓటుని నమోదు చేసుకోవడంతోపాటు ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు కుల శక్తి చాలా గొప్పద న్నారు. దేశ భవిష్యత్తు కొరకు ప్రజాస్వామ్య పరిరక్షణే ధ్యేయంగా యువత ఓటింగ్ లో పాల్గొని నిస్వార్థమైన, నిజాయితీ సేవా భావం కలిగిన నాయకుడిని తమ ప్రతినిధులుగా ఎన్నుకోవాలన్నారు. భారతదేశ పౌరులమైన మేము ప్రజాస్వామ్యంపై విశ్వాసంతో మన దేశ ప్రజాస్వామ్య సంప్రదాయాలు స్వేచ్ఛాయుత, నిష్పక్షపాత, ప్రశాంత ఎన్నికల నిర్వహణతో పాటు మతం, జాతి, కులం, వర్గం, భాష, బంధుప్రీతి తదితర ఎటువంటి ఒత్తిడి లకు ప్రభావితం కాకుండా ప్రతి ఎన్నికలు నిర్భయంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేస్తున్నాం అంటూ అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో జాతీయ ఓటర్ దినోత్సవం పై ఉపాధ్యాయులు అవగాహన కల్పించినట్లు ఎంఈఓ రామావత్ రవి నాయక్ తెలిపారు.

## రెవెన్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయండి.

త్రిపురారం, జనవరి 23. ప్రభాతవార్త:

ప్రభుత్వ ప్రాధామ్యా లకు అనుగుణంగా ప్రభుత్వం నిర్దేశించిన మార్గదర్శకాల మేరకు రెవె న్యూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణన్ అమిత్ మాలెం పాటి అన్నారు. సాధారణ తనిఖీల్లో భాగంగా శుక్రవారం స్థానిక తహశీ ల్దార్ కార్యాలయాన్ని ఆయన సందర్శించి తహశీ ల్దార్ గాజుల ప్రమీలతో రెవిన్యూ, భూ సమస్యల గురించి అడిగి తెలుసుకున్నారు. వివిధ పనుల నిమిత్తం కార్యాలయానికి వచ్చే ప్రజలతో పాటు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగ కుండా త్వరితగతిన సేవలందించాలన్నారు. సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని, ఉద్యోగులు సమయపాలన పాటించి విధి నిర్వహణలో ఎలాంటి అలసత్వానికి తావివ్వకుండా పారదర్శకంగా విధులు నిర్వహించాలన్నారు. అనంతరం కార్యాలయ ఉద్యోగులకు ప్రభుత్వం జారీ చేసిన గుర్తింపు కార్డులను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ లు గుండెబోయిన సైదులు యాదవ్, సంతోష, సీనియర్ అసిస్టెంట్స్ మతిన్ బాబా, వాసవి, ఏఎస్ఓ దీపా రెడ్డి, సిబ్బంది రమేష్, రేణుక, మహేష్, అనిత, శంక ర్, ముత్యమమ్మ, లక్ష్మి, అనిల్ గ్రామ పాలనాధికారులు తదితరులున్నారు.



## ఘనంగా వసంత పంచమి, నేతాజీ జయంతి వేడుకలు



తుర్కపల్లి ,జనవరి 23 ప్రభాతవార్త

తుర్కపల్లి మండలం వాసాలమర్రి గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం వసంత పంచమి ,నేతాజీ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సరస్వతీ మాత విగ్రహానికి పూలమాలవేసి ఉపాధ్యాయులు ,విద్యార్థులు పూజించారు .నేతాజీ 129వ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు బాలమని మాట్లాడుతూ 1897 లో జన్మించిన నేతాజీ సుభాష్ చంద్రబోస్ సాయుధ పోరాటం ద్వారా ఆంగ్లేయులను దేశం నుండి తరిమి వెయ్యవచ్చుని నమ్మి అది ఆచరణలో పెట్టినాడని అన్నారు. నాకు రక్తాన్ని ఇవ్వండి మీకు స్వతంత్రాన్ని ఇస్తాను అని భారత ప్రజల్లో స్వతంత్ర సమర కాంక్షను రగిలించారని అన్నారు. చంద్రబోస్ రెండుసార్లు భారత జాతీయ కాంగ్రెస్ అధ్యక్షునిగా ఎన్నికైన గాంధీతో సిద్ధాంతపరమైన అభిప్రాయ భేదాలు వలన ఆ పదవికి రాజీనామా చేశాడని అన్నారు. గాంధీ యొక్క హహింస వాదం మాత్రమే స్వతంత్ర సాధనకు సరిపోదని పోరుబాట కూడా ముఖ్యమని బోస్ భావనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు బోళ్ల శ్రీనివాసరెడ్డి ,భాశెట్టి విష్ణు హసీనా బేగం, మోతే వేణుగోపాల్, మందడి వీర జంగారెడ్డి, మహమ్మద్ అమీర్, ఏనుగు విజయ, పోరెడ్డి కవిత, మహమ్మద్ గౌస్, షబానా, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు

## అందరికీ అందుబాటులో మెరుగైన వైద్య సేవలు



పెద్దవూర, జనవరి 23 ప్రభాతవార్త

అనారోగ్య సమస్యలతో ఆసుపత్రికి వచ్చే వారికి మెరుగైన చికిత్స అందించే విధంగా చూస్తున్నామని డాక్టర్ హిమ వర్షిని తెలిపారు. శుక్రవారం పెద్దవూర మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అవసరమైన చోట వైద్య పరికరాలు సమకూర్చు కున్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా ఎక్స్ రే సౌకర్యం ఏర్పాటు చేశారు. దీంతో ప్రభుత్వ ఆసుపత్రులలో రోగుల సంఖ్య పెరిగింది. రోగులకు ఎలాంటి ఇబ్బంది కలగ కుండా మెరుగైన వైద్య సేవలు అందిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో మలేరియా, డెంగ్యూ వ్యాధుల నుండి ప్రజలను కాపాడేందుకు ఆసుపత్రులలో వైద్య సౌకర్యాలు సిద్ధంగా వున్నాయని తెలిపారు. ఈ కార్యమంలో సీహెచ్ఓ శ్రీనివాస్, సూపర్ వైజర్ జయలక్ష్మి, శ్రీనివాస్, ఆశా వర్కర్ జయమ్మ, మరియమ్మ, లేనిన్, వెంకన్న, అంజలి, నల్గొండ టిబీ మొబైల్ టీమ్ ఆఫీస్ సిబ్బంది వినాయక్, జీవన్, మురళీ తదితరులు ఉన్నారు.